7-6Pg1exHMNWJQE.qxd:7-6Pg1exHMNWJQE.qxd 1/1/02 7:02 AM Page 1

ఆదివారం
గత వారంరోజులపై విహంగవీక్షణం
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, , Rajahmundry, Guntur, Ongole, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
7-6-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 127 పేజీలు: 16 వెల: 8.00

సద్దుమణిగిన కర్ణాటక వివాదం
అన్నామలై ఉద్యమానికి భారీగా మద్దతు
5లో

# 50శాతం పచ్చదనం మన లక్ష్యం


శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో క్లస్టర్ ఇన్‌చార్జీలకు నిర్వహిస్తున్న వర్క్‌షాపులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

## ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో ప్రజలు భాగస్వాములు కావాలి

### ఎన్నికల ప్రచారంలో చెప్పినవన్నీ చేస్తున్నాం

### అన్ని ఎన్నికల్లో 'కూటమి'గానే ముందుకు

### ఈ పర్యాయం ప్రతిచోట గెలవాలి: సిఎం చంద్రబాబు

**విజయవాడ, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆరోగ్యవంతమైన సమాజనిర్మాణంలో ప్రజలు కీలక భాగస్వామ్యులు కావాలని సిఎం చంద్రబాబు అన్నారు. సైకిల్‌తో ఆరోగ్యం, పర్యావరణ హితంతో పాటు ఇంధన పొదుపుకూడా జరుగుతుందన్నారు. పర్యావరణ దినోత్సవం రోజున ప్రజల్లోకి మంచి సందేశం తీసుకెళ్లామని చెప్పారు. నాయకులుకూడా సైకిల్ తొక్కి, ప్రజలు ఆ స్ఫూర్తిని అందిపుచ్చుకునేలా చేశారని సిఎం ప్రశంసించారు. శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం క్లస్టర్ ఇన్‌చార్జీలకు నిర్వహిస్తున్న వర్క్‌షాపుకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్‌భవన్‌లో మీడియాతో కొద్దిసేపు ముఖ్యమంత్రి ముచ్చటించారు. రాష్ట్రంలో 50 శాతం పచ్చదనం సాధించడమే లక్ష్యమని చంద్రబాబు ప్రకటించారు. ఆ స్ఫూర్తితో పనిచేస్తే రాష్ట్రంలో వాతావరణ సమతుల్యత సాధించవచ్చని అన్నారు. శారీరక శ్రమ ఆరోగ్యానికి మంచిదన్నారు. తాము నిన్న విశాఖలో ఇదే విషయాన్ని పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా స్పష్టం చేసామన్నారు. సైకిల్ రాష్ట్రాన్ని ప్రగతి పథంలో ముందుకు నడిపిస్తుందన్నారు. ఇక వర్క్‌షాపులో రాష్ట్రంలోని ప్రతి కేంద్రంలోనూ గతానికి మించి ఓట్లు రావాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. కార్యకర్తలను ఆదుకునేందుకు పార్టీ పరంగా చేయాల్సిందంతా చేస్తామని స్పష్టం చేశారు. కార్యకర్తలకు అన్నిరకాలుగా అండగా ఉంటామని... ప్రభుత్వం చేసే అభివృద్ధిని అందిపుచ్చుకునేలా కార్యకర్తలు ఆలోచించాలని అన్నారు. భవిష్యత్తు రాజకీయాలకు కూటమితోనే వెళ్తున్నామని.. వెళ్తామని స్పష్టం చేశారు.

దీనికి అనుగుణంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వ్యవహరించాలని సూచించారు. ఎన్నికల ముందు బిజెపితో పొత్తులో ఉన్నా కూడా ఓట్లు చీలకూడదనే.. టిడిపితో కలుస్తానని పవన్ కల్యాణ్ చెప్పారని అన్నారు. ఎపి సార్వత్రిక ఎన్నికల్లో కూటమిగా వెళ్లడంతోనే 94 శాతం స్ట్రైక్‌రేట్‌తో గెలిచామని ప్రస్తావించారు. పార్టీ అగ్రనేతలు మొదలుకుని... కార్యకర్తల వరకు ప్రతి ఒక్కరూ బ్రాండ్‌మైండ్‌తో ఆలోచించాలని సిఎం చంద్రబాబు మార్గనిర్దేశం చేశారు. మద్యపానం నిషేధం చేస్తామని హామీ ఇచ్చి గొడ్డలి పార్టీ చేతులెత్తేసిందని విమర్శించారు. వైసీపీ హయాంలో సిపిఎస్ వారం రోజుల్లో రద్దు చేస్తామని చెప్పి ఎందుకు పక్కన పెట్టేసిందని ప్రశ్నించారు.. జాబ్ క్యాలెండర్ అమలు చేస్తామని గొడ్డలి పార్టీ మాట తప్పిందని ధ్వజమెత్తారు. ఇంతటితో ఆగకుండా వ్యవస్థలను విధ్వంసం చేసిందని మండిపడ్డారు. వైసీపీ హయాంలో చెప్పినవి చేయకపోగా తమ ప్రభుత్వం >>2


సిఎం చంద్రబాబుతో రాజ్యసభ అభ్యర్థులు చింతకాయల విజయ్, సానా సతీశ్, భాష్యం రామకృష్ణ

## టిడిపి రాజ్యసభ అభ్యర్థులు వీరే

### భాష్యం రామకృష్ణ, సానా సతీశ్, చింతకాయల విజయ్ ఖరారు, రేపు నామినేషన్లు దాఖలు చేసే అవకాశం

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ రాజ్యసభ అభ్యర్థుల కసరత్తు కొలిక్కి వచ్చింది. భాష్యం రామకృష్ణ, సానా సతీశ్, చింతకాయల విజయ్ పేర్లు ఖరారయ్యాయి. సిఎం రాజ్యసభ అభ్యర్దుల ఎంపిక విషయంలో ఆచితూచి ఎంపిక చేసారు. ఆయా అభ్యర్థులకు అధినేత చంద్రబాబు నుంచి పిలుపువచ్చింది. టిడిపి రాజ్యసభ అభ్యర్థులపై అధికారిక ప్రకటన రాత్రి పొద్దుపోయిన తరువాత వెల్లడించారు, టిడిపి అభ్యర్దులంతా సోమవారం నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉంది. ఇప్పటికే కూటమి భాగస్వామి పక్షం జనసేన అభ్యర్ది లింగమనేని రమేష్ నామినేషన్ దాఖలు చేసారు.

## 'నైరుతి' వచ్చేసింది

### అనంతపురం, చిత్తూరు జిల్లాలను తాకిన రుతుపవనాలు

### 10వ తేదీకల్లా మిగిలిన ప్రాంతాలకు విస్తరణ



**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. నైరుతి రుతుపవనాలు రాయలసీమ జిల్లాలను తాకాయి. ఎపిలోని అనంతపురం, సత్యసాయి, చిత్తూరు జిల్లాలను రుతుపవనాలు తాకినట్లు భారత వాతావరణ శాఖ వెల్లడించింది. ఐఎండి సమాచారం, ఆర్టీజిఎస్ అవేర్ పోర్టల్ విశ్లేషణ ప్రకారం శనివారం (జూన్ 6) >>2

## ఆర్టీసీ బస్సులో మంటలు

### జగ్గయ్యపేట నుండి విజయవాడ వెళ్తుండగా దుర్ఘటన

### కిటికీలనుంచి దూకేసిన ప్రయాణికులు




**విజయవాడ, జూన్6, ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్టీఆర్ జిల్లా గొల్లపూడి వద్ద ఈరోజు ఒక భారీ బస్సు ప్రమాదం తృటిలో తప్పింది. జగ్గయ్యపేట నుంచి విజయవాడ వైపు వెళుతున్న ఎపిఎస్ ఆర్టీసీ బస్సులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. అయితే డ్రైవర్ సమయస్ఫూర్తితో వ్యవహరించడంతో ఒక పెద్ద >>2



## బ్రహ్మానాయుడుకు రిమాండ్

### చంచల్‌గూడ జైలుకు తరలింపు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** నగర శివార్లలోని గండిపేట్ మండలంలో గల పదెకరాల ప్రభుత్వ భూమిని కబ్జాచేసేందుకు నకిలీ పత్రాలు, తప్పుడు జిఓలు సృష్టించిన కేసులో అరెస్టయిన వైసిపి మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మానాయుడుకు రాజేంద్రనగర్ కోర్టు శనివారం రెండు వారాల రిమాండు విధించింది. అనంతరం ఆయనను నార్సింగి పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు. గత నెల 23వ తేదీన వెలుగు చూసిన ఈ కేసులో మొదట ముగ్గురు నేరగాళ్లు అరెస్టవగా ఆ తరువాత మరో >>2

## వీఆర్వో ఆత్మహత్య

**కర్నూలు రూరల్, జూన్ 6, ప్రభాతవార్త:** కర్నూల్ మండల పరిధి వెంకయ్ పల్లె ముస్లిం వీధిలో నివాసం ఉంటున్న. మహమ్మద్ హుస్సేన్ (48) శనివారం తెల్లవారుజామున తన స్వగృహం ముందు చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతునికి భార్య కాజా మున్నిస, ఒక కూతురు, ఇద్దరు కుమారులు ఉన్నారు. వివరాల్లో కెళితే... గ్రామస్తులు తెలిపిన సమాచారం మేరకు ఆత్మహత్యకు పాల్పడినవీఆర్వో గత కొంతకాలంగా పలు అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు గ్రామస్తులు తెలిపారు. విపరీతమైన నడుము నొప్పి, మోకాళ్ల నొప్పులతో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించలేకనే ఆత్మహత్య చేసుకున్నట్టు గ్రామస్తులు అనుమానం వ్యక్తం చేశారు.

**కలకలం రేపిన సూసైడ్ నోట్**

మృతి చెందిన వీఆర్వో రాసిన సూసైడ్ లేఖ ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. తను అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నా. పైఅధికారులు అయినటువంటి కర్నూల్ రూరల్ అర్బన్ తహసిల్దార్ రవికుమార్, ఎలక్షన్ డ్యూటీ డిప్యూటీ తాసిల్దార్ ధనుంజయ. తనకు పనిఒత్తిడి తగ్గించాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేసినా.. పని ఒత్తిడితగ్గించలేదని అందువల్లనే తను చనిపోతున్నానని.. సూసైడ్‌నోట్‌లో పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న కర్నూల్ తాలూకా పోలీసులు కేసునమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

# మాస్కోలో టీచర్లులేని స్కూలు

స్కూలు-21ను సందర్శించి ప్రతినిధులతో చర్చలు జరిపిన మంత్రి లోకేష్

తోటి విద్యార్థులే అధ్యాపకులు, ప్రాజెక్టు ఆధారిత పాఠాలు


శనివారం మాస్కోలో స్కూల్ 21ని సందర్శించి అక్కడి ప్రతినిధులతో చర్చిస్తున్న మంత్రి లోకేష్

**విజయవాడ, జూన్ 6, ప్రభాతవార్త ప్రతినిధి:** మాస్కోలో స్బేర్ ఆధ్వర్యంలో నడుస్తున్న విభిన్నమైన పాఠశాల స్కూల్ 21ను ఎపి విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖలమంత్రి నారా లోకేష్ సందర్శించారు. సాంప్రదాయ విద్యావిధానానికి భిన్నంగా అక్కడ అనుసరిస్తున్న విధానాలను నిర్వాహకులు, విద్యార్థుల ద్వారా ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. స్కూల్ 21 అనేది రష్యాలో స్బేర్‌బ్యాంక్ ప్రారంభించిన ఉచిత ప్రోగ్రామింగ్, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ విద్యా కార్యక్రమం. ఇక్కడ విద్యార్థుల నుంచి ఎటువంటి ట్యూషన్ ఫీజు వసూలు చేయరు. ఇది ఇంటర్నేషనల్ 42 నెట్‌వర్క్‌లో సభ్యత్వం కలిగి, స్వతంత్రంగా పనిచేస్తుంది, ఫ్రెంచ్ కోడింగ్ స్కూల్ అయిన ఎకోల్ 42 రూపొందించిన వినూత్నమైన "భవిష్యత్ పాఠశాల" విద్యా పద్ధతులను అనుసరిస్తుంది.

**స్కూల్ 21 ప్రధాన ప్రత్యేకతలు..**

**సాంప్రదాయ విద్యావిధానం లేదు**

ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు, అధికారిక ఉపన్యాసాలు, సంప్రదాయ గ్రేడ్‌లు ఉండవు. సహచర విద్యార్థుల ద్వారా అభ్యసనం, విద్యార్థులు పూర్తిగా గేమిఫైడ్, ప్రాజెక్ట్‌ఆధారిత సహకార పనుల ద్వారా నేర్చుకుంటారు, ఒకరి కోడ్‌ను మరొకరు మూల్యాంకనం చేసుకుంటారు.

స్బేర్‌బ్యాంక్ ఈ ప్రోగ్రామ్‌కు పూర్తిగా నిధులు సమకూరుస్తుంది, దీనివల్ల ఎంపికైన అభ్యర్థులు ఎటువంటి ఖర్చులేకుండా ఐటీ, సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ చదవడానికి అవకాశం కలుగు >>2

## ఎపి పర్యాటకానికి మరో అరుదైన గౌరవం

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి పర్యాటక రంగానికి మరో జాతీయ స్థాయి అరుదైన గౌరవం లభించింది. ఇండియా టుడే నేషనల్ సర్వేలో దేశంలోనే నంబర్1 రూట్‌గా విశాఖ అరకు విస్టాడోమ్ రైలు ప్రయాణం నిలిచింది. ఇండియన్ రూట్స్ ఎడిటర్స్ ఛాయిస్ విభాగంలో విస్టాడోమ్ రైలు అగ్రస్థానంలో ఉంది రాష్ట్రంలో పర్యాటక రంగానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. ఉన్న అవకాశాలు అందిపుచ్చుకోవడంతో పాటు కొత్త అవకాశాలు సృష్టించుకోవడం, అభివృద్ధి వైపు అడుగులు వేయడమనే విధానాన్ని అనుసరిస్తోంది.

ఎపికి సహజంగా ఉన్న అనుకూల తల్ని ఆదాయ వనరులుగా మార్చుకోవటంపై ఫోకస్ పెట్టింది. ఈ క్రమంలోనే పెట్టుబడుల ఆకర్షణ, నూతన ప్రాంతాలకు ప్రాచుర్యం, మౌలిక వసతులపై దృష్టి సారించి అందుకనుగుణంగా చర్యలు తీసుకుంటోంది. దీంతో ఇవి మంచి సత్ఫలితాలనిస్తున్నాయి. ఈ మేరకు జూన్ 15న గోవాలో ప్రతిష్టాత్మక 'ఇండియా టుడే టూరిజం సమ్మిట్ అండ్ అవార్డ్స్ 2026' ప్రదానోత్సవం జరుగనుంది.


శనివారం కనిగిరిలో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్న కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్, ఎమ్మెల్యే ఉగ్ర నర్సింహారెడ్డి తదితరులు

## దేశ చిత్రపటంలో ఎపికి ప్రత్యేక గుర్తింపు

### ఐటి, టెక్నాలజీతో పాటు సీఫుడ్స్ ప్రాసెసింగ్‌లోను రాష్ట్రం టాప్

### కేంద్రీయ విద్యాలయం, రైల్వే సేవలకు మరింత సహకారం

### కనిగిరిలో అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన కేంద్రమంత్రి చిరాగ్ పాశ్వాన్

**కనిగిరి, జూన్ 6, ప్రభాతవార్త:** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలు దేశ ప్రజలందరికి ఆదర్శప్రాయంగా నిలవాలని కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్ అన్నారు. మార్కాపురం జిల్లా కనిగిరి పట్టణంలోని ఒంగోలు బస్టాండ్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని శనివారం ఆయన ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన >>2

## ఉపాధి అవకాశాల 'సీమ'

### పెట్టుబడులకు కేంద్రంగా రాయలసీమ అభివృద్ధి

### మౌలిక సదుపాయాలు పుష్కలం

### కాలుష్యరహిత వ్యవసాయంలో సీమ రైతుకు గుర్తింపు: మంత్రి టిజి భరత్


శనివారం కడపలో 'రైజింగ్ రాయలసీమ' సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న రాష్ట్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి సత్యకుమార్

ప్రాంతంగా కాకుండా పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు కేంద్రంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై సత్యకుమార్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్ స్పష్టం చేశారు. శనివారం కడపలోని జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో రాయలసీమ ప్రాంత అభ్యున్నతి, పారిశ్రామిక వికాసం, పెట్టుబడుల ప్రోత్సాహం, నవకల్పనలపై చర్చించేందుకు సమర్థ్ రీసెర్చ్ అండ్ రిసర్జెన్స్ ఆధ్వర్యంలో 'రైజింగ్ రాయలసీమ ఇండస్ట్రీ, ఇన్నోవేషన్ అండ్ ఇన్వెస్ట్‌మెంట్" సదస్సు ఘనంగా నిర్వహించారు. ఈ సదస్సుకు రాష్ట్ర వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై. సత్యకుమార్, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖమంత్రి టిజి భరత్, ప్రభుత్వవిప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆది >>2

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను తొలగించండి

### కాక్రోచ్ జనతాపార్టీ డిమాండ్,నిరసనలతో దద్దరిల్లిన జంతర్ మంతర్

2లో



శనివారం రాజ్యసభ ఎంపి అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేస్తున్న లింగమనేని రమేష్

# రాజ్యసభకు లింగమనేని నామినేషన్ దాఖలు

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:**రాజ్యసభ ఎంపి అభ్యర్థిగా జనసేన పార్టీ తరఫున లింగమనేని రమేష్ నామినేషన్ దాఖలు చేశారు. ఈమేరకు శనివారం అమరావతి అసెంబ్లీ భవనంలో లింగమనేని రమేష్ తన నామినేషన్ పత్రాలను ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఆర్. వనితా రాణికి అందచేశారు. ఈ నామినేషన్ దాఖలు ప్రక్రియలో కూటమి పార్టీ నేతలు పాల్గొని ప్రతిపాదకులుగా సంతకాలు చేశారు.

# ఆర్టీసీ బస్సులో మంటలు

>> ప్రాణనష్టం తప్పి, అందరూ సురక్షితంగా బయటపడ్డారు.బస్సు గొల్లపూడి ప్రాంతానికి చేరుకోగానే, ఇంజన్ నుంచి ఒక్కసారిగా మంటలు, దట్టమైన పొగలు రావడాన్ని డ్రైవర్ గమనించాడు. వెంటనే అలర్ట్ అయిన ఆయన బస్సును రోడ్డు పక్కన ఆపి ప్రయాణికులను కిందకు దిగిపోవాల్సిందిగా గట్టిగా కేకలు వేశాడు. బస్సు తలుపు వైపు మంటలు వ్యాపించే ప్రమాదం ఉండటంతో తీవ్ర ఆందోళనలో ఉన్న ప్రయాణికులు ఏమాత్రం ఆలస్యం చేయకుండా బస్సు కిటికీల గుండా బయటకు దూకేశారు. ఒకరికొకరు సాయం చేసుకుంటూ అందరూ క్షణాల వ్యవధిలో బస్సు నుంచి సురక్షితంగా బయటపడ్డారు. ఈ సమాచారం అందుకున్న వెంటనే ఫైర్ ఇంజన్లు ఘటనా స్థలానికి చేరుకుని బస్సులో చెలరేగిన మంటలను పూర్తిగా అదుపులోకి తెచ్చాయి. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అటు అధికారులు, ఇటు ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.ఈ ప్రమాద ఘటనపై ఆర్టీసీ, పోలీస్ అధికారులు స్పందిస్తూ... కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. బస్సులో మంటలు చెలరేగడానికి గల కచ్చితమైన కారణాలను తెలుసుకునేందుకు ప్రయత్నిస్తున్నామని, ఏదైనా మెకానికల్ ఫెయిల్యూర్ లేదా షార్ట్ సర్క్యూట్ లాంటి సాంకేతిక సమస్యల వల్ల ఈ ప్రమాదం జరిగిందా అనే కోణంలో వాహనాన్ని పరిశీలిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు.

# 'నైరుతి' వచ్చేసింది

నైరుతి రుతుపవనాలు ఆంధ్రప్రదేశ్ రాయలసీమ జిల్లాల్లోని కొన్నిప్రాంతాలు తాకినట్లు విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ వెల్లడించారు. రానున్న 23 రోజులు రాష్ట్రంలో మరింత విస్తరించడానికి వాతావరణ పరిస్థితులు అనుకూలంగా ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ ఏడాది రుతుపవనాల సీజన్‌లో కురిసే మొత్తం వర్షపాతం సాధారణ స్థాయి కంటే కొంత తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అయితే, స్థానిక వాతావరణ మార్పుల వల్ల కురిసే వర్షాలు ఈ లోటును కొంత మేరకు భర్తీ చేసే అవకాశం ఉందన్నారు. కాకపోతే, ఈసారి రుతుపవనాల గమనంలో తరచూ విరామాలు ఏర్పడే అవకాశం ఉందన్నారు. అంటే కొన్ని రోజుల పాటు వర్షాలు కురిసి,మరికొన్ని రోజుల పాటు వాతావరణం పొడిగా ఉండే సూచనలు కనిపిస్తున్నాయని తెలిపారు. రైతులు ఈ మార్పులను గమనించి, తదనుగుణంగా తమ పంట ప్రణాళికలను సిద్ధం చేసుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసారు.సాధారణం కంటే తక్కువ వర్షపాతం నైరుతి పవనాల తరుణం జూన్ నుంచి సెప్టెంబరు వరకు గమనిస్తే ఆంధ్రప్రదేశ్‌లోని చాలా జిల్లాల్లో ముఖ్యంగా పోలవరం, తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కర్నూలు, నంద్యాల, మార్కాపురం, అనంత పురము, వైఎస్ఆర్ కడప, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు.

**అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు**

శనివారం కృష్ణా జిల్లా పెదపారుపూడి, మార్కాపురం జిల్లా నందనమారెళ్లలో 44 డిగ్రీలు, ప్రకాశం జిల్లా కొప్పెరపాడులో 43.9, ఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడులో 43.4, అనకాపల్లి జిల్లా మాకవరపాలెం, నెల్లూరు జిల్లా గూడూరు, తిరుపతి జిల్లా ఓజిలిలో 43.2, మన్యం జిల్లా నవగాంలో 43.1, బాపట్ల జిల్లా కారంచేడు, విజయనగరం జిల్లా రేగిడి ఆమదాలవలసలో 43డిగ్రీల చొప్పున ఉష్ణోగ్రతలు రికార్డు అయిందని తెలిపారు.ఎండ తీవ్రత దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

## ఎఐతో నవజాత శిశువుల ఆరోగ్య ప్రమాణాలు గుర్తించేలా మొబైల్ యాప్

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఎఐతో నవజాత శిశువుల ఆరోగ్య ప్రమాణాలు గుర్తించేలా మొబైల్ యాప్ తయారు చేసినట్లు మంత్రి సత్యకుమార్ తెలిపారు. మొబైల్ ద్వారా శిశువు బరువు, ఎత్తు, తల, ఛాతీ చుట్టుకొలత నమోదు చేయవచ్చని ఆయన అన్నారు. ఆశా యాప్‌తో 'శిశు మాపన్' యాప్ అనుసంధానం చెయ్యాలని సూచించారు. మంగళగిరి నియోజకవర్గంలోని ఆశాలు, ఎఎన్ఎంలకు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ఫలితాలు చూసి రాష్ట్రవ్యాప్తంగా శిక్షణ కార్యక్రమాలు అమలు చెయ్యాలని సూచించారు.

## అహర్నిశల శ్రమకు గుర్తింపు

### రాజ్యసభకు చింతకాయల విజయ్

**విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన ముగ్గురు అభ్యర్థుల్లో చింతకాయల విజయ్‌కు చోటు దక్కడం పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలకు కారణమైంది. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా నిస్వార్థంగా, అంకితభావంతో పనిచేస్తూ వచ్చిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్‌కు రాజ్యసభ సభ్యత్వం రూపంలో సముచిత గుర్తింపు లభించనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.రాజకీయాల్లో పదవుల కోసంకాకుండా పార్టీ బలోపేతం కోసం పనిచేసేనాయకులు అరుదుగాకనిపించే ఈరోజుల్లో, చింతకాయల విజయ్ తన కృషి, విధేయత, క్రమశిక్షణతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ నుంచి సంస్థాగత వ్యవహారాల వరకు నాయకత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ విశ్వాసాన్ని సంపాదించారు.ముఖ్యంగా పార్టీ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న సమయంలోనూ వెనక్కి తగ్గకుండా, కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పార్టీ జెండాను భుజాన వేసుకుని పనిచేసిన నాయకుడిగా విజయ్ గుర్తింపు పొందారు. అందుకే రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో ఆయన పేరు చోటు చేసుకోవడం సహజ పరిణామంగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# 50శాతం పచ్చదనం మన లక్ష్యం

>> నిర్వహించిన డిఎస్సీ 2025పై బురద జల్లారని ఆగ్రహించారు. మాజీ మంత్రి వివేకానందరెడ్డి హత్యపై ఎలాదుష్ప్రచారం చేసి లబ్ధి పొందారో... డిఎస్సీ విషయంలోనూ దుష్ప్రచారంతో లబ్ధిపొందాలనుకున్నారని అసహనం వ్యక్తం చేసారు.

**డిఎస్సీపై ఆరోపణలకు ఆధారాలతో సహా కౌంటర్ ఇచ్చాం**

డిఎస్సీ నిర్వహణపై ఆధారాలతో సహా జగన్ అండ్ కోకు కౌంటర్ ఇచ్చామని సిఎం చంద్రబాబు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇచ్చిన కౌంటర్‌తో గొడ్డలి పార్టీ నేతలు డిఫెన్సులో పడ్డారని చెప్పుకొచ్చారు. దుష్ప్రచారం చేయడం, ఫేక్ రాజకీయాలు చేయడం గొడ్డలి పార్టీ విధానం, సిద్ధాంతమని విమర్శించారు. అధికారంలో ఉన్నామని... సహనం, ఓపిక అవసరమని.. కానీ గొడ్డలి పార్టీ ఆగడాలు శృతిమించితే వదిలిపెట్టమని హెచ్చరించారు. మంచి ఆలోచనలు చేసే వాళ్లకు మంచి వాళ్లే సహాయపడతారని అన్నారు. చెడు ఆలోచనలు చేసే వాళ్ల చుట్టూ గొడ్డలి బ్యాచ్ జమ అవుతుందని ఎద్దేవా చేశారు. ఇకపై టిడిపికి ఓటమి లేదని, రాదని తెలిపారు. ఆ స్థాయిలో జాగ్రత్తలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రజలతో మంచిగా ఉంటున్నామని, ప్రజాస్వామ్యాన్ని గౌరవిస్తున్నామని.. సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలకు స్వేచ్ఛను ఇచ్చామని చెప్పుకొచ్చారు. ముఖ్యంగా ఆత్మవిమర్శ చేసుకుంటున్నామని.. అందుకే టిడిపికి ఓటమి రాదని పేర్కొన్నారు. పార్టీ పదవులు మొదలుకుని టికెట్ల కేటాయింపుల వరకు నిరంతరం సర్వేలు చేయిస్తున్నామని తెలిపారు. ప్రజలు, కార్యకర్తల అభిప్రాయాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నామని సిఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. రాష్ట్రం, పార్టీ శ్రేయస్సు కోసం తప్పులు చేసిన వాళ్లని వదిలించుకుంటానని స్పష్టం చేశారు. ఎన్నికల్లో కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ఏం ప్రచారం చేశారో... అవన్నీ తమ ప్రభుత్వం చేస్తోందని అన్నారు. తమ ప్రభుత్వం చేస్తున్న మంచిని గడప గడపకు వెళ్లి చెప్పాలని దిశానిర్దేశం చేశారు. ఆనాడు చెప్పిన వాటిని ఈనాడు నెరవేరుస్తున్నామనే విషయాన్ని ప్రజలకు గుర్తు చేయాలని అన్నారు. మంగళగిరిలో టిడిపి గెలిచి చాలా కాలమైందని... 2019 ఎన్నికల్లో నారా లోకేష్ పోటీ చేసినా ఓడిపోయారని ప్రస్తావించారు. ఆ తర్వాత పట్టుపట్టి పనిచేశారని.. 2024లో అద్భుత విజయం సాధించారని ప్రశంసించారు. గెలిచిన తర్వాత కూడా మంగళగిరిలో లోకేష్ చక్కగా పని చేస్తున్నారని.. ఇప్పుడు మంగళగిరి టిడిపికి కంచుకోటగా మారిందని చెప్పుకొచ్చారు. యుద్ధాన్ని గెలిపించే బాధ్యత తనదని... తనతో పాటు అలుపెరగకుండా యుద్ధం చేసే బాధ్యత టిడిపి శ్రేణులదని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి కేంద్రంలోనూ గతానికి మించి ఓట్లు రావాలని సిఎం చంద్రబాబు ఆదేశించారు. కార్యకర్తలను ఆదుకునేందుకు పార్టీ పరంగా చేయాల్సిందంతా చేస్తామని స్పష్టం చేశారు. కార్యకర్తలకు అన్నిరకాలుగా అండగా ఉంటామని... ప్రభుత్వం చేసే అభివృద్ధిని అందిపుచ్చుకునేలా కార్యకర్తలు ఆలోచించాలని అన్నారు. భవిష్యత్తు రాజకీయాలకు కూటమితోనే వెళ్తున్నామని.. వెళ్తామని స్పష్టం చేశారు. దీనికి అనుగుణంగా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో వ్యవహరించాలని సూచించారు.

# మాస్కోలో టీచర్లులేని స్కూలు

>> తుంది. క్యాంపస్‌లు నిరంతరం పనిచేస్తాయి, దీనివల్ల విద్యార్థులు తమ సొంత అధ్యయన వేగాన్ని, షెడ్యూల్‌లను నిర్వహించుకోవచ్చు. స్కూల్ 21లో ప్రవేశం కోసం ఎంపిక ప్రక్రియ వినూత్నంగా, విభిన్నంగా ఉంటుంది. గత విద్యా ప్రతిభ, డిగ్రీలు లేదా ముందస్తు కోడింగ్ పరిజ్ఞానాన్ని ఇక్కడ పరిగణనలోకి తీసుకోరు. సాధారణ నమోదుకు ముందు దరఖాస్తుదారులు ఆన్‌లైన్ కాగ్నిటివ్ పరీక్షను పూర్తి చేయాలి. దాని తర్వాత, సమస్య పరిష్కార నైపుణ్యాలను, అనుకూలతలను అంచనా వేయడానికి 'పిసిన్' (స్విమ్మింగ్ పూల్) అని పిలువబడే, అనేక వారాల పాటు జరిగే ఒక ఇంటెన్సివ్ ఆన్‌సైట్ ఎంపిక శిబిరంలో పాల్గొనాలి. అక్కడ వారు ఇచ్చిన టాస్క్ లపై ప్రత్యక్షంగా ప్రదర్శించిన తెలివితేటలను బట్టి ఎంపిక ప్రక్రియ ఉంటుంది.

**స్బేర్ సిటీని సందర్శించిన మంత్రి నారా లోకేష్..**

మాస్కోలోని స్బేర్ సిటీని రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ సందర్శించారు. స్బేర్ బ్యాంక్ వైస్ ప్రెసిడెంట్, రీసెర్చ్ ఇన్నోవేషన్ డైరెక్టర్ ఆల్బర్ట్ ఎఫిమోవ్ స్బేర్ సిటీ చీఫ్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ ఎవ్జెనియ్ చులానోవ్, డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఇలియా పుల్నర్ మంత్రి లోకేష్ బృందానికి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా వ్యాధినిర్ధారణ, ఇతర ఆవిష్కరణలతో కూడిన స్బేర్ బ్యాంక్ ఎటిఎంను పరిశీలించి, పనితీరును అడిగి తెలుసుకున్నారు. తర్వాత స్బేర్ సిటీ ప్రతినిధులు అక్కడి ఆర్‌డి, క్వాంటం టెక్నాలజీ సెంటర్, ఎఐ ఆధారిత సేవలు, డిజిటల్ హెల్త్ కేర్, సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్, డిజిటల్ ఎడ్యుకేషన్ సొల్యూషన్స్ ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అత్యంత విశ్వసనీయమైన ఎంటర్‌ప్రైజ్ హార్డ్‌వేర్ అప్‌టైమ్‌ను నిర్ధారించడం, అంతర్గత సాఫ్ట్‌వేర్ ఎకోసిస్టమ్‌లను అమలు చేయడం, స్థానికీకరించిన కార్పొరేట్ టెక్ ఆధునీకరణను ముందుకు నడపడంపై తాము దృష్టిసారించినట్లు వారు తెలిపారు. ఆటోమేటెడ్ మౌలిక సదుపాయాలు, స్మార్ట్ పరికరాల నెట్‌వర్క్‌లు, విస్తృతమైన ఎలక్ట్రిక్ వాహనాల ఛార్జింగ్ గ్రిడ్‌ల అధికలోడ్ డిమాండ్‌లను నిర్వహించగల వినూత్న విద్యుత్ వ్యవస్థలను అమలు చేయడం తమ లక్ష్యమని చెప్పారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో ఆవిష్కృతమైన స్బేర్ సిటీ భవిష్యత్ టెక్నాలజీకి వారధిగా నిలుస్తుందని మంత్రి లోకేష్ కొనియాడారు.

# ఉపాధి అవకాశాల 'సీమ'

>> నారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ రామ్ గోపాల్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, సమర్థ కన్వీనర్ శ్రీధర్ హాజరయ్యారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖా మంత్రి సత్యకుమార్, రాష్ట్ర పరిశ్రమలు వాణిజ్య శాఖ మంత్రి టిజి భరత్‌లు మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతం దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందే ప్రాంతంగా అవతరించేందుకు అవసరమైన అన్ని వనరులు సమృద్ధిగా ఉన్నాయని పేర్కొన్నారు. నీటి భద్రత, ఇంధన భద్రత, ఆర్థిక వనరులు, పెట్టుబడులు, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు వంటి అంశాలపై ఆయన చర్చిస్తూ... ప్రతి వ్యక్తికి తన ప్రాంతం పట్ల అభిమానం ఉండాలని, రాయలసీమ అభివృద్ధిలో అధికారులు, ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, మేధావులు, ప్రజలు భాగస్వాములు కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆ దిశగా "రైజింగ్ రాయలసీమ వంటి వేదికలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ప్రపంచ స్థాయి సంస్థలకు నాయకత్వం వహించే మేధోసంపత్తి, యువశక్తి రాయలసీమకు ఉన్న గొప్ప సంపద అని మంత్రి అన్నారు. కాలుష్యరహిత వ్యవసాయం, నాణ్యమైన ఉద్యాన పంటల ఉత్పత్తిలో రాయలసీమ రైతులు ప్రపంచ స్థాయి గుర్తింపు పొందారని కొనియాడారు. అలాగే ఈ ప్రాంత చారిత్రక, సాంస్కృతిక వైభవం ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిందన్నారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ మాట్లాడుతూ చారిత్రక, ఆధ్యాత్మిక, సహజ వనరులతో సమృద్ధిగా ఉన్న కడప జిల్లా రాయలసీమ అభివృద్ధికి కేంద్రబిందువుగా మారే సామర్థ్యం కలిగి ఉందని అన్నారు. కడప జిల్లా చరిత్ర, ఆధ్యాత్మిక వారసత్వం, సహజ వనరులు, వ్యవసాయ సంపదను ప్రస్తావించిన మాధవ్.. దేవుని కడప, పుష్పగిరి పీఠం, గండి, అత్తిరాల, నందలూరు వంటి క్షేత్రాలు జిల్లాకు ప్రత్యేక గుర్తింపు తెచ్చిపెట్టాయని పేర్కొన్నారు. అలాగే గండికోట, సిద్ధవటం కోట వంటి చారిత్రక కట్టడాలు జిల్లాకు వైభవాన్ని చాటుతున్నాయని అన్నారు. జిల్లాలో యురేనియం, మంగంపేట బైరైటీస్, సున్నపురాయి, గ్రానైట్ వంటి ఖనిజ సంపద పుష్కలంగా ఉందని, ఇవి పారిశ్రామికాభివృద్ధికి బలమైన పునాదిగా నిలుస్తాయని చెప్పారు. అరటి, బత్తాయి, నిమ్మ, దానిమ్మ, పసుపు, మిర్చి, వేరుశనగ వంటి పంటల ఆధారంగా ఆహార శుద్ధి పరిశ్రమలు, ఫుడ్ పార్కులు, కోల్డ్ స్టోరేజ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తే రైతులకు లాభదాయకంగా ఉంటుందని పేర్కొన్నారు. పర్యాటక రంగంలో దేవుని కడప, గండికోట, సిద్ధవటం, పుష్పగిరి ప్రాంతాలను కలిపి ప్రత్యేక ఆధ్యాత్మిక, వారసత్వ పర్యాటక సర్క్యూట్‌గా అభివృద్ధి చేయాలని సూచిం చారు. దీంతో పర్యాటక రంగంలో భారీగా ఉపాధిఅవకాశాలు పెరుగుతాయని తెలి పారు. సౌర, పవన విద్యుత్ ఉత్పత్తికి కడప అనుకూల ప్రాంతమని, పునరుత్పాదక ఇంధన రంగంలో పెట్టుబడులను ఆకర్షించే అవకాశం ఉందన్నారు. అలాగే పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యంతో యువతను తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఆత్మనిర్భర్ భారత్, మేక్ ఇన్ ఇండియా కార్యక్రమాల ద్వారా రాయలసీమ వంటి వెనుకబడిన ప్రాంతాల అభి వృద్ధికి కట్టుబడి ఉందని మాధవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లాకలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి, వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ బి. జయరామిరెడ్డి, డాక్టర్ ఎస్. సిద్ది రాజు, డాక్టర్ వై. కేశవ రెడ్డి, డాక్టర్ బులుసు శ్రీనివాస్, డాక్టర్ బులుసు శ్రీనివాస్, డాక్టర్ ఎస్. లింగమూర్తి పాల్గొన్నారు.

# ధర్మేంద్రను తొలగించండి

### కాక్రోచ్ జనతాపార్టీ డిమాండ్

### నిరసనలతో దద్దరిల్లిన జంతర్ మంతర్

**న్యూఢిల్లీ, జూన్ 6:** జాతీయ స్థాయి పోటీపరీక్షల్లో వెల్లువెత్తిన అక్రమాలు, అవినీతి, లీకేజిలను కట్టడిచేయాలని, నైతిక బాధ్యత వహించి కేంద్ర విద్యామంత్రి ధర్మేంద్రప్రధాన్‌రాజీనామాచేయాలన్న ప్రధాన డిమాండ్‌తో కొత్తగా ఆవిర్భవించిన కాక్రోజ్ జనతాపార్టీ సీజెపీకి అనూహ్యమద్దతు లభించింది. దేశ రాజధానిలోని జంతర్ మంతర్‌వద్ద శనివారం జరిగిన ప్రదర్శనలో వివిధ రాష్ట్రాలనుంచి భారీ ఎత్తున యువత తరలివచ్చారు. నీట్, సిబిఎస్ఇ పరీక్షల్లో జరిగిన అక్రమాలకు కేంద్రానిదే బాధ్యత అని, వెంటనే ఆశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్‌ను పదవినుంచి తప్పించాలని డిమాండ్‌చేస్తూ జైభీమ్ అంటూ జంతర్‌మంతర్‌వద్ద నినాదాలతో హోరెత్తించారు. విద్యార్థులు, యువత డిమాండ్లను పరిష్కరించాల్సిందిపోయి తమ సంస్థ సోషల్‌మీడియా కార్యకలాపాలపై కేంద్రం నిఘా పెట్టడంపై అభిజీత్ దిప్కే మండిపడ్డారు. సోషల్‌మీడియాసాయంతో మంత్రి ధర్మేంద్రప్రధాన్‌ఋ రాజీనామాచేయాలని డిమాండ్‌చేస్తూ ఉద్యమం నెలరోజుల నుంచి చేస్తున్నామని, చర్యలు తీసుకోడానికి బదులు మా సోషల్‌మీడియా ఖాతాలను హ్యాక్‌చేయడం, మాపోస్టులు డిలీట్‌చేయించడంవంటి వాటిపై శ్రద్ధపెడుతున్నారని ఆరోపించారు.

మా సోషల్‌మీడియా పోస్టులు డిలీట్ చేయగలరేమోకానీ క్షేత్రస్థాయి పోరాటం కట్టడిచేయలేరని కేంద్రాన్ని దిప్కే హెచ్చరించారు. శనివారం జరిగిన తొలిప్రదర్శన విజయవంతం కావడంతో కాక్రోచ్‌జనతాపార్టీ తన తదుపరి పోరాటానికి ప్రణాళిక సిద్ధంచేసింది. జూన్ 23న ఢిల్లీలోని రామ్‌లీలా మైదానంలో భారీ ఎత్తున మరో నిరసన ప్రదర్శన, సభను నిర్వహిస్తామని ప్రకటించింది. ఇదిలా ఉంటే సీజెపి నిరసనకు లడక్ ప్రజాహక్కుల నాయకుడు సోనమ్ వాంగ్‌ఛుక్‌కూడా మద్దతు ప్రకటించారు. మంత్రి ప్రధాన్ తన రాజీనామాచేయనిపక్షంలో తాను కూడా నేరుగా నిరసనలో భాగస్వామినవుతానని అన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వ వైఖరిని నిలదీయడమే నిరసన ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

## వారం - వర్జ్యం

07-06-2026, ఆదివారం
శ్రీ పరాభవ నామ సంవత్సరం,
అధిక జ్యేష్ఠమాసం, ఉత్తరాయణం
గ్రీష్మ ఋతువు, కృష్ణపక్షం, రోహిణి కార్తె
సప్తమి రా.3.23
ధనిష్ఠ ఉ.7.54
వర్జ్యం : మ.3.28 -సా.5.08
దు.సా.4.49-సా.5.41
శుభసమయం : ఉ.7.30-8.00
రాహుకాలం - సా.4.30-6.00

## వార్తాఫలం

**మేషం:** సన్నిహితులకు మీ వంతు సహాయం అందిస్తారు. చిన్న పనికీ పెద్దపనికీ ఒకే విధంగా శ్రమ చేయవలసి ఉంటుంది.

**వృషభం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వుంటుంది. కొత్త ఒప్పందాలలో తొందరపాటు వద్దు. ఆరోగ్యం జాగ్రత్త.

**మిథునం:**జీవిత భాగస్వామితో విభేదాలు రాకుండా తగు జాగ్రత్తలు పాటించడం చెప్పదగినది. నూతన విద్యావకాశాలు.

**కర్కాటకం:**ఆరోగ్య సమస్యలు తీరుస్తాయి. అప్రయత్నంగా అవకాశాలు లాభిస్తాయి. స్థిరాస్థి వివాదాలు ఓ కొలిక్కి వస్తాయి.

**సింహం:**నూతన ప్రయత్నాలలో పురోగతి సాధిస్తారు. కష్టానికి ఫలితం దక్కుతుంది. విద్యావకాశాలు లాభిస్తాయి.

**కన్య :** సహోదర, సహోదరీ వర్గంతో మాట పట్టింపులు రాకుండా జాగ్రత్తలు పాటించండి. ఋణాలు తీరుస్తారు.

**తుల :**నిష్కారణ వైరాలు పొంచి ఉన్నాయి. జాగ్రత్త వహించండి. ఈ రోజు అనుకూలంగా ఉంటుంది. వాహనసౌఖ్యం.

**వృశ్చికం:** పనులలో తొందరపాటు వద్దు. రాజకీయరంగాలలోని వారికి విదేశీ పర్యటనలు వుంటాయి.బంధువుల కలయిక.

**ధనుస్సు:** గతంలో మీకు సహాయం చేసిన వారికి ఇప్పుడు మీకు సహాయం చేయవలసి వస్తుంది. విద్యావకాశాలు పొందుతారు.

**మకరం:** ఇంటిలో శుభకార్యాల ప్రస్తావన వుంటుంది. ఓర్పు, నేర్పులలో ఎంతటి కార్యాన్నైనా సాధిస్తారు. వాహనసౌఖ్యం.

**కుంభం:** వివాదాస్పద అంశాలు, పుకార్లు ప్రాధాన్యతను సంతరించుకొనకుండా జాగ్రత్తలు వహించండి.వ్యాపారంఅభివృద్ధి.

**మీనం:** వ్యవహారాలలో తొందరపాటు వద్దు. మిత్రులతో ఏర్పడిన వివాదాలు పరిష్కరించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



శనివారం టిడిపి కేంద్ర కార్యాలయంలో ప్రజలనుంచి విజ్ఞప్తులు స్వీకరిస్తున్న సిఎం చంద్రబాబు

# బ్రహ్మానాయుడుకు రిమాండ్

>> ఇద్దరు పట్టుబడడం తెలిసిందే.

ఈ కేసులో అసలు నిందితుడు బొల్లా బ్రహ్మనాయుడు అజ్ఞాతంలో వెళ్లి తెలంగాణ హైకోర్టులో ముందస్తు బెయిల్ కోసం దరఖాస్తు చేసుకోగా న్యాయస్థానం దీనిని డిస్మిస్ చేయడం విదితమే. దీని తరువాత ఆయన కోసం సైబరాబాద్ పోలీసులు ఎపిలోని పలుచోట్ల గాలించి చివరకు తమిళనాడు కాంచీపురంలో తలదాచుకున్నచోట శుక్రవారం నాడు అరెస్టు చేశారు. అనంతరం అక్కడి కోర్టులో హాజరు పరిచి ట్రాన్సిట్ వారంట్‌పై శనివారం ఉదయం హైదరాబాద్‌కు తీసుకువచ్చారు. అనంతరం గచ్చిబౌలిలోని సైబరాబాద్ కమిషనరేట్‌లో ఆయనను అధికారులు మూడు గంటలకు పైగా విచారించారు. గండిపేట్ మండలంలోని సర్వే నంబర్ 18లో గల పదెకరాల సర్కారు భూమిని కాజేసేందుకు జరిగిన కుట్రలో బ్రహ్మనాయుడుతో పాటు వున్న ముఖ్యుల గురించి ఆయనను ప్రశ్నించారు. ఈ గోల్‌మాల్ వ్యవహారంలో కడపతో పాటు రాయలసీమకు చెందిన కొందరు వైసిపి నాయకుల పాత్ర వుందని అనుమానిస్తున్న పోలీసులు దీనిపైనా బ్రహ్మనాయుడును ప్రశ్నించారు. బ్రహ్మనాయుడును విచారించిన తరువాత నేరుగా ఉప్పర్‌పల్లిలోని రాజేంద్రనగర్ కోర్టులో ఈ కేసును విచారిస్తున్న నార్సింగి పోలీసులు సాయంత్రం ఐదు గంటల సమయంలో హాజరు పరిచారు. అనంతరం ఈ కేసును విచారించిన న్యాయమూర్తి బ్రహ్మనాయుడుకు రెండు వారాల రిమాండు విధించారు. దీని తరువాత ఆయనను పోలీసులు చంచల్‌గూడ జైలుకు తరలించారు.

కాగా గండిపేట్‌లో సర్కారు భూమి కాజేసేందుకు జరిగిన కుట్రలో మాజీ ఎమ్మెల్యే బ్రహ్మనాయుడు సూత్రధారిగా పోలీసులు కోర్టుకు సమర్పించిన రిమాండు రిపోర్టులో వెల్లడించారు. తనకు తెలిసిన న్యాయవాదులు, రియల్టర్ల సహాయంతో బ్రహ్మనాయుడు తప్పుడు పత్రాలతో పాటు నకిలీ జిఒలు సృష్టించారని, ఇందుకోసం తన అనుచరులకు ఎనిమిది కోట్ల రూపాయలను చెల్లించారని పోలీసులు తెలిపారు. అనంతరం ఐదు వందల కోట్ల రూపాయలకు పైగా విలువచేసే ఈ భూమి తనదంటూ బోర్డులు పాతేందుకు యత్నించి, ఏకంగా మరో వ్యక్తికి అమ్మేందుకు సిద్ధమయ్యాడని పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరికొందరు అరెస్టు కావాల్సి వుందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో మరింత సమాచారం కోసం బ్రహ్మనాయుడును కస్టడీకి కోరేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఆయనను వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పో లీసులు సోమవారం కోర్టులో పిటిషన్ దాఖలు చేయనున్నారని తెలిపింది,

# ఎపికి ప్రత్యేక గుర్తింపు

>> బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావడం తనకు ఎంతో సంతోషంగా ఉందని చిరాగ్ పాశ్వాన్ పేర్కొన్నారు. కనిగిరి ప్రజలంతా ఐక్యంగా ముందుకొచ్చి అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని తెలిపారు. అంబేద్కర్ కేవలం ఒక నాయకుడు మాత్రమే కాదని, సామాజిక న్యాయం, సమానత్వం, విద్యాహక్కులు, రాజ్యాంగ పరిరక్షణకు జీవితాంతం పోరాడిన మహనీయుడని కొనియాడారు. దేశంలో అనేక రాజకీయ పార్టీలు అంబేద్కర్ పేరును వినియోగిస్తున్నప్పటికీ, ఆయన ఆశయాలను పూర్తి స్థాయిలో ఆచరణలో పెట్టడం లేదని విమర్శించారు. తన తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం జీవితాంతం కృషి చేశారని గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ కూడా అంబేద్కర్ సిద్ధాంతాలను అనుసరిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. గత కాంగ్రెస్ ప్రభుత్వాల హయాంలో దళితులకు తగిన న్యాయం జరగలేదని, ప్రస్తుతం ఎన్డీఏ ప్రభుత్వం ఏ వర్గానికి అన్యాయం జరగకుండా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, దేశ చిత్రపటంలో రాష్ట్రానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. తన తండ్రి రామ్ విలాస్ పాశ్వాన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సన్నిహిత మిత్రుడని గుర్తు చేశారు. ఐటీ, టెక్నాలజీ రంగాలతో పాటు మెగా సీ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోనూ ఆంధ్రప్రదేశ్‌ను దేశంలో అగ్రస్థానంలో నిలిపేందుకు కేంద్ర ప్రభుత్వం సహకరిస్తుందని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వ పరిధిలోని శాఖల నుంచి అభివృద్ధి కార్యక్రమాలను కనిగిరి ప్రాంతానికి తీసుకురావడంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక చొరవ చూపుతున్నారని కేంద్ర మంత్రి ప్రశంసించారు. కనిగిరి ప్రాంతానికి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కేంద్రీయ విద్యాలయం, రైల్వే సేవల విస్తరణ వంటి అభివృద్ధి కార్యక్రమాల కోసం ఎమ్మెల్యే చేసిన విజ్ఞప్తులను సానుకూలంగా పరిశీలిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే కృషి వల్ల కనిగిరి ప్రాంతం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ అంబేద్కర్ భావజాలం ప్రతి ఒక్కరి నరనరాల్లో ఉండాలని అన్నారు. అంబేద్కర్ విగ్రహాలు సాధారణంగా పట్టణాల శివార్లలో ఉంటాయని, అయితే కనిగిరి పట్టణ నడిబొడ్డున విగ్రహాన్ని ఏర్పాటు చేయడం విశేషమని పేర్కొన్నారు. ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో అన్ని వర్గాల ప్రజలు కలిసి ఈ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. వైసిపి పాలనలో దళితులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం సామాజిక న్యాయానికి కట్టుబడి పని చేస్తోందన్నారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ విద్య ద్వారానే అసమానతలను తొలగించవచ్చని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా రంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని, కార్పొరేట్ స్థాయి విద్యను పేద విద్యార్థులకు అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. ఎక్సలెన్స్ సెంటర్ల ఏర్పాటు ద్వారా లక్షలాది మంది విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా ప్రణాళికలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మాట్లాడుతూ కనిగిరి ప్రాంతం ఫ్లోరైడ్ ప్రభావిత, వెనుకబడిన ప్రాంతమని పేర్కొన్నారు. నీటి కొరత కారణంగా ఉద్యాన పంటల సాగు ఎక్కువగా జరుగుతోందన్నారు. కనిగిరి అభివృద్ధికి ఫుడ్ ప్రాసెసింగ్ మెగా క్లస్టర్, కేంద్రీయ విద్యాలయం, రైల్వే సేవల విస్తరణ అత్యవసరమని కేంద్ర మంత్రిని కోరారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రాంత అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్నారని కొనియాడారు. సభాధ్యక్షుడిగా వ్యవహరించిన ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు సమాజానికి స్ఫూర్తిగా నిలవాలని, యువత రాజ్యాంగ విలువలను పాటించాలని పిలుపునిచ్చారు. అనంతరం కేంద్ర మంత్రి చిరాగ్ పాశ్వాన్, హోంమంత్రి వంగలపూడి అనిత, మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఎమ్మెల్యేలను ఇతర తదితర ప్రముఖులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. తొలుత ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో ఆర్అండ్‌బి కార్యాలయం నుంచి పామూరు బస్టాండ్ మీదుగా ఒంగోలు బస్టాండ్ సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, అంబేద్కర్ అభిమానులు, వివిధ సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జైభీమ్ నినాదాలతో కనిగిరి పట్టణం మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బీఎన్ విజయ్ కుమార్, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, టీడీపీ ఇన్‌చార్జిలు గొట్టిపాటి లక్ష్మీ, గూడూరి ఎరిక్షన్‌బాబు, రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, జిల్లా కలెక్టర్ విజయ సునీత, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, అంబేద్కర్ విగ్రహ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

# మహిళల భద్రతకే తొలి ప్రాధాన్యత

### మార్కాపురం జిల్లా పోలీసులకు హోం మంత్రి అనిత ఆదేశం

**మార్కాపురం జిల్లా, జూన్ 6 (ప్రభాతవార్త):** మహిళలు, బాలికల భద్రత మరియు రక్షణకు అత్యున్నత ప్రాధాన్యత కల్పించాలని రాష్ట్ర హోం మరియు విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత పోలీసు అధికారులను ఆదేశించారు. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లా పోలీసు అధికారులతో కనిగిరిలో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె పాల్గొన్నారు.జిల్లా భౌగోళిక పరిస్థితులు, పోలీసు పరిపాలనా విభజన, శాంతిభద్రతలు, నేర నియంత్రణ తదితర అంశాలపై సమీక్ష నిర్వహించిన మంత్రి, మహిళలపై జరుగుతున్న నేరాల్లో 17 శాతం తగ్గుదల సాధించడంతో పాటు రోడ్డు ప్రమాదాల నివారణలో సమర్థవంతమైన చర్యలు చేపట్టిన జిల్లా ఎస్పీ హర్షవర్ధనరాజు పనితీరును అభినందించారు.మైనర్ బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో కఠిన చర్యలు చేపట్టాలని, పోలీసు స్టేషన్లకు వచ్చే బాధితులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించి న్యాయం అందించాలని సూచించారు. ఫింగర్ ప్రింట్ పరికరాలు, సీసీ కెమెరాలు, డ్రోన్ కెమెరాలు వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని నేర నియంత్రణలో మరింత విస్తృతంగా వినియోగించాలని ఆదేశించారు.పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించాలని, సరిహద్దు ప్రాంతాల్లోని చెక్‌పోస్టుల వద్ద వాహన తనిఖీలు ముమ్మరం చేసి గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణాను అరికట్టాలని సూచించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మహిళల భద్రత, గంజాయి నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ నేరాల నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు.

# యుపిక్స్ కేసులో ఆఖరి చార్జిషీటు దాఖలు

### మొత్తం 22మందిపై కేసు నమోదు

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** చలనచిత్రాల్లో యానిమేషన్ పేరుతో విజయవాడ కేంద్రంగా జరిగిన మోసం కేసులో పోలీసులు 22 మంది నిందితులతో ఆఖరి ఛార్జిషీట్ దాఖలు చేసారు. విజయవాడలోని సత్య నారాయణపురంలో 2014లో యుపిక్స్ పేరుతో యాని మేషన్ కంపెనీని కిరణ్ (ఏ1) ఏర్పాటు చేశాడు. హాలీవుడ్ సినిమాలకు (గ్రాఫిక్స్) చేస్తున్నామని నమ్మించారు. ఏడా దిలోనే 100 నుంచి 125 శాతం రాబడులు వస్తాయని అందరినీ నమ్మించారు. సంస్థలో మిట్టపల్లి రాజేంద్ర బాబు, కొత్తూరి వేణుగోపాలరావు, మిట్టపల్లి రాజీవ్ కృష్ణ కలసి ఎక్కువ వడ్డీ ఇస్తామని డిపాజిటర్లకు ఆశచూపించారు. ఇలా పలువురి నుంచి భారీగా డబ్బులు వసూలు చేశారు. గుంటూరు, పల్నాడు, ఎన్టీఆర్ జిల్లాల చెందిన 350 మంది యుపిక్స్లో పెట్టుబడులు పెట్టారు. రూ. లక్ష నుంచి రూ.కోట్ల వరకు పెట్టారు. పెద్ద మొత్తంలో వచ్చిన సొమ్ము ను పంచుకున్న తర్వాత నిర్వాహకులు చెల్లింపులు చేయ లేక చేతులెత్తేశారు. బాధితులు సగటున రూ. 10 లక్షల నుంచి రూ.10కోట్ల వరకు పెట్టుబడులు పెట్టారు.ఆ మొత్తాలను యుపిక్స్ గ్రూప్ పేరుతో ఒప్పందాలు కూడా రాసిచ్చారు. మూడు జిల్లాల పరిధిలో దాదాపు రూ. 450 కోట్ల మేర వసూలు చేశారు.

మీ సొమ్మును యానిమేషన్, థీమ్ పార్క్ ప్రాజెక్టుల్లో పెట్టుబడి పెడుతున్నట్లు దీని వల్ల మెరుగైన నాలికి రెండు, మూడు రెట్లు లాభాలు వస్తాయని ఆశ చూపించారు. కొన్ని నెలల పాటు ఠం ఛనుగా సొమ్మును డిపాజిటర్లకు చెల్లించారు. ఆతర్వాత నుంచి చెల్లింపులు ఆపివేశారు. బిల్లులు పెండింగ్లో ఉన్నాయని ప్రధాన నిందితుడు సాకులు చెప్పి కాలం వెల్ల బుచ్చాడు. చివరకు కార్యాలయానికి తాళాలు వేసి అజ్ఞా తంలోకి వెళ్లాడు. వ్యాపారులు, సామాన్యులు, ఉద్యోగులు పెట్టుబడి పెట్టి మోసపోయిన వారి జాబితాలో ఉన్నారు. ఛార్జిషీట్ను ఈ ఏడాది ఫిబ్రవరిలో అప్పటి దర్యాప్తు అధి.కారి అయిన నార్త్ ఏసీపీ ప్రవీణ్ రాయ్ ఎంఎస్జే కోర్టు లో దాఖలు చేశారు. విజయవాడ నగరంలోని సత్యనారా యణపురం స్టేషన్లో బీఎన్ఎస్ 318 (4), 316 (2) సెక్షన్ల కింద శ్రీనివాసరావు, దిలీప్కుమార్ ఇచ్చిన ఫిర్యా దుల మేరకు కేసులు నమోదు అయ్యాయి.

గత ఏడాది ఏప్రిల్లో నమోదైన ఈ కేసులో పోలీసులు దర్యాప్తు ముగించి చివరి ఛార్జిషీట్ను ఇన్ఛార్జి న్యాయస్థానమైన ఏసీబీ కోర్టులో దాఖలు చేసినట్టు విచారణ బృందం స్పష్టం చేసింది.ఈ కేసులో మొత్తం మొత్తం 22 మందిని నిం దితులుగా చేర్చారు. 92 మందిని సాక్షులుగా చూపారు. అధిక వడ్డీల ఆశ చూపి పెట్టుబడుల పేరుతో కోట్ల రూపాయలు కాజేసిన యుపిక్స్ కుంభకోణం కేసులో తుదిఛార్జ్ షీట్ను పోలీసులు దాఖలు చేశారు.




# శ్రీవారి సేవలో న్యాయమూర్తులు

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని శనివారం ఉదయం చెన్నై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేందర్, ఏపి హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ విఆర్కె కృపాసాగర్ కుటుంబంతో తిరుమలకు వచ్చారు. శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# గృహనిర్మాణశాఖ గోడౌన్లో ఇనుము మాయం

### ప్రొద్దుటూరులో విజిలెన్స్ అధికారుల తనిఖీలు





**ప్రొద్దుటూరు, జూన్ 6, ప్రభాతవార్త:** ప్రొద్దుటూరు గృహ నిర్మాణ శాఖ గోడౌన్లో నిల్వ ఉంచిన ఐరన్ గల్లంతైన ఘటన కలకలం రేపుతోంది. రాష్ట్ర గృహనిర్మాణ శాఖకు అందిన ఫిర్యాదుల మేరకు విజయవాడకు చెందిన విజి లెన్స్ అధికారులు శనివారం ప్రొద్దుటూరులోని హౌసింగ్ గోడౌన్లను తనిఖీ చేశారు. గత వైసీపీ ప్రభుత్వ హ యాంలో జగనన్న ఇళ్ల పథకం కింద ప్రొద్దుటూరు నియో జకవర్గంలో సుమారు 24 వేల మంది లబ్ధిదారులకు ఇంటి పట్టాలు పంపిణీ చేశారు. వీరిలో దాదాపు 15 వేల మందికి ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం అనుమతులు మం జూరు చేసి, అవసరమైన ఐరన్, సిమెంట్, ఇసుక తదితర నిర్మాణ సామగ్రిని సరఫరా చేసింది. అయితే గోడౌన్లలో నిల్వ ఉంచిన ఐరన్లో భారీ మొత్తంలో కొరత ఉన్నట్లు గుర్తించారు. రాష్ట్రహౌసింగ్ శాఖ ఆదేశాల మేరకు విజిలెన్స్ డిఇ చంద్రశేఖర్ రాజు ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించారు. జిల్లా హౌసింగ్ పీడీ రాజారత్నం, రాజంపేట ఇఇ మురళీకృష్ణ తనిఖీల్లో పాల్గొన్నారు. గోడౌన్లలోని నిల్వలు, రికార్డులను పరిశీలించిన అధికా రులు ప్రాథమిక వివరాలను సేకరించారు. ఈ సం దర్భంగా విజిలెన్స్ డిఇ చంద్రశేఖర్ రాజు మాట్లాడుతూ గత ఏడాది ఆగస్టులో, సెప్టెంబరులో జిల్లా పీడీ తనిఖీ చేసిన సమయంలో గోడౌన్లలో ఐరన్ నిల్వలు ఉన్నాయని తెలిపారు. అయితే ఈ ఏడాది మే నెలలో నిర్వహించిన తనిఖీల్లో ఐరన్ కనిపించలేదన్నారు. మొత్తం 270.88 టన్నుల ఐరన్ నిల్వ ఉండాల్సి ఉండగా కేవలం 2.25 టన్నులు మాత్రమే ఉన్నట్లు గుర్తించామని, విజిలెన్స్ 268.63 టన్నుల ఐరన్ గల్లంతైనట్లు వెల్లడించారు. జిల్లా హౌసింగ్ పీడీ రాజారత్నం మాట్లాడుతూ మార్కెట్ యార్డు పరిధిలోని రూరల్ హౌసింగ్ గోడౌన్లో సుమారు 268 టన్నుల ఐరన్ మాయమైనట్లు నిర్ధారణ అయిందన్నారు. ఈ వ్యవహా రంపై బాధ్యులైన సిబ్బందిని సస్పెండ్ చేసినట్లు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రస్తుతం విచారణ కొనసాగుతోందని చెప్పారు. ఇదిలా ఉండగా, రూ.1.70 కోట్లకు పైగా విలువైన ఐరన్ మాయమైన ఘటనపై రాష్ట్ర హౌసింగ్ ఎండీ ప్రత్యేక విజిలెన్స్ విచారణకు ఆదేశించారు. విజిలెన్స్ ఎస్ఈ కృష్ణయ్య ఆధ్వర్యంలో విచారణ బృందం ఏర్పాటైంది.

# ఉద్యోగుల సంక్షేమ నిధి రాష్ట్రస్థాయి కమిటీని వెంటనే నియమించాలి

### ఎపి ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ, ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్కుమార్ డిమాండ్



కె.ఆర్.సూర్యనారాయణ

**విజయవాడ, జూన్ 6, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంక్షేమ నిధి (ఎంప్లాయిస్ వెల్ఫేర్ ఫండ్)“ స్టేట్ లెవెల్ కమిటీని వెంటనే ప్రభుత్వం నియమించాలని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.ఆర్.సూర్యనారాయణ, రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ఎం.రమేష్కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం విజయవాడలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ, రాష్ట్ర విభజన నాటి నుండి అనగా 2014 నుండి నేటి వరకు ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సం క్షేమ నిధి స్టేట్ లెవెల్ కమిటీని ప్రభుత్వాలు నియ మించలేదన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో విభజన నాటికి మూ లధనం (కార్పస్ ఫండ్)లో ఏపీకి రావాల్సి న 58శాతం వాటా వచ్చిందో లేదో, ఆ నాటికి మంజూరు చేయబడిన అప్పులు, వాటి చెల్లింపులు, నేటి స్థితి ఆ వివరాలేవీ నాటి నుండి నేటటి వరకు ప్రభుత్వం వెల్లడించలేదన్నారు. ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంక్షేమ నిధి రూల్స్ 1980 ప్రకారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ రాష్ట్ర స్థాయి కమిటీ సభ్యులతో ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంక్షేమ నిధి స్టేట్ లెవెల్ కమిటీని ప్రతి క్యాలెండర్ సంవత్సరానికి నియమించాల్సి ఉందని, సదరు కమిటీ ద్వారా మాత్రమే ఫండ్ మేనేజ్మెంట్ జరగాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వం ప్రతి ఏటా మూ లధనంపై వడ్డీతో పాటు, ప్రభుత్వం ఇచ్చిన మ్యాచింగ్ గ్రాంట్ మూలధనం ఖాతాకి జమచేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. మేనేజింగ్ కమిటీ నిబంధనల ప్రకారం ఉద్యోగుల పిల్లలు పెద్ద చదువుల నిమిత్తం, అనా రోగ్య పరిస్థితుల్లో రాష్ట్ర స్థాయిలో రూ.50 వేలు, జిల్లా స్థా యిలో రూ.5వేలు అర్హతలను బట్టి సదరు రాష్ట్ర కమిటీ ద్వారా మం జూరు కావాల్సి ఉందన్నారు. ఈ మొత్తం వ్యవహారంపై రాష్ట్ర విభజనకు ముందు 2013లో ఏర్పాటు చేసిన కమిటీ తరువాత నేటి వరకు కమిటీ ఏర్పాటు చేయలేదని, సమావేశం నిర్వహించలేదని పేర్కొ న్నారు. సదరు ఫండ్ మేనేజ్మెంట్ ఎవరు నిర్వహి స్తున్నారో, ఎలా నిర్వహిస్తున్నారో, అప్పులు ఏమి మం జూరు చేశారో, బాకీలు ఎంత వసూలు చేశారో తదితర విషయాలేవీ బహిర్గతం కాలేదు. ఇది ఉద్యోగుల సొమ్ము. ఏటా ఉద్యోగుల జీతం లోంచి చందాలు వసూలు చేస్తు న్నట్లు పేర్కొన్నారు. మరోవైపు నిబంధనలకు విరుద్ధంగా ఏపిఎన్జీవోస్ అసోసియేషన్, ఏపి జూనియర్ ఫారెస్ట్ ఆఫీసర్స్ అసోసియేషన్, ఏపి పంచాయతీ రాజ్ టీచర్స్ యూనియన్, ఏపి వెహికల్స్ డ్రైవర్స్ సెంట్రల్ అసోసియేషన్, ఏపి స్టేట్ టీచర్స్ యూనియన్ లాంటి కొన్ని ఉద్యోగ సంఘాలకు ప్రభుత్వం విశ్రాంత గృహాలు కట్టుకోవడానికి అంటూ ఉద్యోగుల సొమ్ములో నుంచి 6శాతం వడ్డీతో 5ఏళ్ల కాల వ్యవధిలో తిరిగి చెల్లించే షరతు మీద మంజూరు చేసిన మొత్తం సదరు సంఘాలు నేటికీ చెల్లించలేదని, చెల్లించకపోగా, ఉద్యోగుల జీతాల్లో నుంచి మినహాయించుకోమంటూ వారు ప్రభుత్వానికి దరఖాస్తు చేస్తే, ఆ మేరకు ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులను ఉమ్మడి రాష్ట్రంలోని హైకోర్టు చెల్లదని కొట్టివేయడం జరిగిందన్నారు.

సదరు బాకీలను వారికి లోను మంజూరు చేసినప్పుడు చేసిన షరతులతో వారి నుంచే వసూలు చేయాలని తీర్పు ఇచ్చినా, నేటికి వసూలు చేయకపో వడంతో సదరు బాకీలు వడ్డీతో కలుపుకొని ఐదున్నర కోట్ల రూపాయలకు చేరాయని తెలిపారు. ఈ విషయాలన్నీ దాచిపెట్టి ప్రభుత్వం సదరు సంఘాలు, పుష్కరకాలంగా ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంక్షేమ నిధి స్టేట్ లెవెల్ కమిటీ నియమించకుండా, సమావేశం నిర్వహించకుండా మౌనం వహిస్తూ సదరు సంక్షేమ నిధికి చట్టబద్ధమైన హక్కు దారులైన ఉద్యోగులను మోసం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా విషయాల్లో ప్రభుత్వం అలసత్వం వహిస్తే ఉద్యోగుల సొమ్ముకు వాటిల్లిన నష్టాన్ని కాపాడే క్రమంలో అవసరమైతే సదరు అధికారులను బాధ్యులుగా చేస్తూ న్యాయ పోరాటం చేయడానికి కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం సిద్ధంగా ఉందని హెచ్చ రించారు.

### దేవాన్ష్ ఘాట్పై మంత్రి లోకేష్

# తీవ్ర అసహనం

**విజయవాడ,జూన్6,ప్రభాతవార్తప్రతినిధి:**ఏపీలో 2027లోజరగనున్న గోదావరి పుష్కరాల కోసం ఏర్పాటు చేస్తున్న ఓ ఘాట్కు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు మనవడు నారా దేవాన్ష్ పేరు పెట్టడం వివాస్పదంగా మారింది. ఈ విషయంపై ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ తీవ్రం అసహనం వ్యక్తం చేసారు. ఇది చాలా హాస్యాస్పదమని వ్యాఖ్యా నిస్తూ, ఆ పేరును వెంటనే తొలగించాలని అధి కారులను ఆదేశించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో ఇలాంటివి తగవని ఆయన స్పష్టం చేశారు. తూర్పుగో దావరి జిల్లా, సీతానగరం మండలం మునికూ డలిలో గోదావరి పుష్కరాల కోసం ఘాట్ను సిద్ధం చేస్తున్నారు. ఈ ఘాట్కు దేవాన్ష్ ఘాట్ అని పేరు పెట్టారు.ఈ ఘాట్ వద్ద దేవాన్ష్ పేరుతో ఉన్న బోర్డు ఫొటోలు, వీడి యోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ప్రభుత్వ కార్యక్రమానికి సీఎం కుటుంబ సభ్యుడి పేరు పెట్టడంపై నెటిజన్ల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తాయి. ఈ వివాదం మంత్రి నారా లోకేశ్ దృష్టికివెళ్లడంతో ఆయన తక్షణమే స్పందిం చారు.ఏ ఘాట్కు కూడా దేవాన్ష్ పేరు పెట్ట కూడదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

# సేంద్రీయ ఉత్పత్తులతోనే ఆరోగ్యం: మంత్రి సవిత

**విజయవాడ,జూన్ 6,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్లో ప్రకృతి వ్యవ సాయం ప్రజా ఉద్యమంగా సాగుతోందని, సేంద్రీయ ఉత్పత్తులతో మానవాళి ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖామాత్యులు ఎస్. సవిత తెలిపారు. ప్రస్తుతం సేంద్రీయ ఉత్పత్తులకు ఎంతో డిమాండ్ ఉందని, రైతులకు అధిక లాభాలు కూడా వస్తున్నాయని అన్నారు. తాడేపల్లిలోని ఎఎస్సార్ సేంద్రీయ వ్యవసాయ క్షేత్రాన్నిమంత్రి సవిత శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మంత్రి సవిత మాట్లాడారు. ప్రకృతి సాగుతో పర్యావరణానికి, ఆరోగ్యానికి ఎంతో మేలు కలుగుతుందన్నారు. రసాయన ఎరువుల వాడకంతో వ్యవసాయ దిగుబడి పెరగొచ్చునేమో కాని, వాటి వినియోగంతో క్యాన్సర్, ఇతర వ్యాధులు ప్రబలే ప్రమాదముందన్నారు. సేంద్రీయ ఉత్పత్తుల వినియోగంపై ప్రజల్లోనూ చైతన్య పెరుగుతోందన్నారు. సేంద్రీయ ఉత్పత్తులకు మార్కెట్ లో అధిక డిమాండ్ ఉందని, వాటి వల్ల రైతులకు అధిక లాభాలు ఆర్జిస్తున్నారని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేంద్రీయ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవాలన్నారు. ఆంధ్రప్రదేశ్లో ప్రకృతి వ్యవసాయం ప్రజా ఉద్యమంగా సాగుతోందని, రసాయన ఎరువులు, పురుగుల మందులులేని సాగును సీఎం చంద్రబాబు ప్రో త్సహిస్తున్నారని తెలిపారు. సేంద్రీయ సాగు చేస్తున్న ఎఎస్సార్ సేంద్రీయ వ్యవసాయ క్షేత్ర నిర్వాహకులను, రైతులను మంత్రి సవిత అభినందించారు.

**సైకిల్ పై వచ్చి... చలివేంద్రం దగ్గర మజ్జిగ తాగి**

అంతకుముందు తాడేపల్లిలోని తన క్యాంపు కార్యాలయం నుంచి అయిదు కిలో మీటర్ల దూరంలో ఎఎస్సార్ సేంద్రీయ వ్యవసాయ క్షేత్రానికి మంత్రి సవిత సైకిల్ పై వెళ్లారు. 15 ఎకరాల విస్తీర్ణంలో



ఉన్న ఈ వ్యవసాయ క్షేత్రంలో కలియ తిరిగారు. సేంద్రీయ పద్ధ తులతో సాగు చేస్తున్న పంటలను పరిశీలించారు. సేంద్రీయ ఎరువుల తయారీని కూడా అడిగి తెలుసుకున్నారు. ఆ క్షేత్రంలో సాగవుతున్న ఉత్పత్తులతో పాటు చుట్టు పక్కల ప్రాంతాల నుంచి రైతులు తీసుకొస్తున్న సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ శాలను కూడా మంత్రి సందర్శించారు. ఆయా ఉత్పత్తులు ధరలు అడిగి తెలుసుకుని, మంత్రి సవిత కూడా కొనుగోలు చేశారు. వ్యవసాయ క్షేత్రంలో జామ పండను రుచి చూశారు. తిరుగు ప్రయాణంలోనూ సైకిల్ నే వినియో గించారు. మార్గమధ్యంలో పాతూరు రోడ్డు వద్ద ఉన్న చలివేంద్రం వద్ద ఆగి, మజ్జిగ తాగి క్యాంపు కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బ్రహ్మం చౌదరి, ఎఎస్సార్ సేంద్రీయ వ్యవసాయ క్షేత్రం నిర్వాహకుడు సామిరెడ్డి, కూటమి నాయకులు రాజశేఖర్, కొమ్మారెడ్డి కిరణ్ సహ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

# సుప్రీం చీఫ్జస్టిస్కు లండన్లో అవమానం!

**న్యూఢిల్లీ, జూన్ 6:** భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్కు లండన్లో చేదు అనుభవం ఎదురైంది. బిర్క్బెక్ కాలేజీలో ఆయన ప్రసంగాన్ని అడ్డుకున్నారు. జూన్ 4వ తేదీన ఈ ఘటన జరిగింది. అయితే భారతీయ హై కమిషన్ ఈ ఘటనను ఖండించింది. లండన్ కాలేజీలో ప్రసంగం చేస్తున్న సమయంలో జరిగిన క్వశ్చన్ అండ్ ఆన్సర్ సెషన్లో కొందరు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ లెక్చర్కు హాజరైన కొందరు చీఫ్ జస్టిస్ను ప్రశ్నలతో నిలదీశారు. భారత్లో భావప్రకటన స్వేచ్ఛ లేదని ఆరోపించారు. నిరుద్యోగులను బొద్దింకలతో పోల్చడాన్ని ప్రశ్నిస్తూ కామెంట్లు చేశారు. అయితే ఆ ప్రశ్నోత్తరాల ఈవెంట్ను నిర్వాహకులు తక్షణమే రద్దు చేశారు. ఇది టాపిక్లో లేని అంశమని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ ఇంటర్నేషనల్ లా అన్న అంశంపై ప్రసంగిస్తున్న సమయంలో ఈ ఘటన జరిగింది. ప్రేక్షకుల ప్రవర్తన అసభ్యకరంగా ఉన్నట్లు భారతీయ హై కమిషన్ తన స్టేట్మెంట్లో పేర్కొన్నది. మర్యాదపూర్వకంగా జరగాల్సిన ఈవెంట్లో ప్రేక్షకుల ప్రవర్తన ఆమోదయోగ్యంగా ఉందని, అసమర్థనీయంగా ఉన్నట్లు తన ప్రకటనలో హై కమిషన్ చెప్పింది. భిన్నాభిప్రాయాలను చాలా హుందాగా, మర్యాద పూర్వకంగా వ్యక్తం చేయాల్సి ఉంటుందని హై కమిషన్ అభిప్రాయపడింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్ ప్రసంగాన్ని అడ్డుకున్న వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.

### రేపు చేప

# ప్రసాదం పంపిణి

**హైదరాబాద్ (గోషామహాల్), జూన్ 6, ప్రభాతవార్త:** ప్రతియేటా మాదిరిగానే మృగశిర కార్తెను పురస్కరిం చుకుని బత్తిని సోదరులు పంపిణి చేసే చేప ప్రసాదం ఈనెల 8వతేదిన రాత్రి 9గంటలకు నాంపల్లి ఎగ్జిబిషన్ మైదానంలో ప్రారంభించడం జరుగుతుందని రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఈ మేరకు శనివారం ఎగ్జిబిషన్ మైదానంలో చేప ప్రసాదం పంపిణి ఏర్పాట్లను మత్స్య శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాజ్యసభ్యులు ఎం.అనిల్ కుమార్ యాదవ్, మత్స్యశాఖ చైర్మన్ మెట్టుసాయికుమార్, వివిధ విభాగాల అధికారులతో కలిసి పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మృగశిర కార్తె సంద ర్భంగా చేప ప్రసాదం స్వీకరించేందుకు దేశ నలుమూలల నుంచి ఉబ్బసం వ్యాధిగ్రస్తులతో పాటు సహాయ కులు తరలిరావడం జరుగు తుందన్నారు. ఎలాంటి ఇబ్బం దులు కలుగకుండా ప్రభుత్వం తరపున ఏర్పాట్లు పకడ్బందీగా ఉండేలా అన్ని శాఖల అధికా రులు సమన్వయంతో కలిసి పని చేయాలని ఆదేశించారు.

## తిరుమల సమాచారం



# ముక్కోటి దేవతలూ విచ్చేయండి

### వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ఆరంభం

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి అనుబంధంగా ఉన్న చిత్తూరు జిల్లా కార్వేటినగరంలోని రుక్మిణి-సత్యభామ సమేత వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ఉదయం ధ్వజారోహణ మహోత్సవంతో అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉదయం 8.10గంటల నుండి 8.45 గంటల మధ్య కర్కాటక లగ్నంలో వేదపండితుల మంత్రోచ్చారణలు, మంగళవాయి ద్యాలు, భక్తుల గోవింద నామస్మరణల నడుమ గరుడ చిత్రంతో అలంకరించిన ధ్వజపటాన్ని ధ్వజస్తంభంపై ప్రతిష్ఠించి ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉద యం 4గంటల నుండి ధ్వజప్రతిష్ఠ, రక్షాబంధనం, భేరీతాడనం, నవసంధి, బలిహరణం తదితర శాస్త్రోక్త క్రతువులు నిర్వహించారు. అనంతరం తిరుమాడ వీధుల్లో నిర్వహించిన ఉత్సవంలో రుక్మిణి-సత్యభామ సమేత వేణుగోపాల స్వామి, చక్రత్తాళ్వార్, పరివార దేవతలు బంగారు తిరుచ్చిపై భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. నాలుగు మాడవీధుల్లో జరిగిన ఈ మహోత్సవ ఊరేగింపు ద్వారా స్వామివారు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పర్యవేక్షి ంచి, అష్టాదశ గణా లు, ముక్కోటి దేవతలను ఉత్సవాలకు ఆహ్వానించారు. బ్రహ్మోత్సవాల్లో భాగం గా శనివారం రాత్రి 7గంటల నుండి 9 గంటల వరకు వేణుగోపాల స్వామి పెద్దశేష వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. జూన్ 14న ఉదయం చక్ర స్నానం, రాత్రి ధ్వజావరోహణంతో ముగుస్తాయి.

**9న స్వామివారి కల్యాణోత్సవం:** 750 రూపాయలు చెల్లించి గృహస్తులు (ఇద్దరు) ఈ సేవలో పాల్గొనవచ్చు. పాల్గొనే భక్తులకు ఉత్తరీయం, రవికె, లడ్డూ, అప్పం ప్రసాదంగా అందజేయనున్నారు.బ్రహ్మోత్సవాల అనంతరం జూన్ 15న మధ్యాహ్నం 1.30 గంటల నుండి 4గంటల వరకు స్వామివారికి పుష్పయాగం భక్తిశ్రద్ధల మధ్య వైభవంగా నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇఒ నాగరత్న, ఆలయ ప్రధాన అర్చకులు  గోపాలాచార్యులు, కంకణ బట్టార్ మురళీకృష్ణ స్వామి, సూపరింటెండెంట్ శ్రీనివాసులు రెడ్డి, ఆలయ ఇన్స్పెక్టర్ ఎస్.చెంగల్రాయులు, అర్చకులు, శ్రీవారి సేవకులు, భక్తులు పాల్గొన్నారు.



# భక్తుల సౌకర్యాలకే ప్రాధాన్యం

### టెండర్లు ఖరారు చేసిన టిటిడి

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** గణనీయంగా తరలివస్తున్న భక్తులతో తిరు మలలో ఆలయం వెలుపల ఐదారు కిలోమీటర్లు వరకు క్యూలైన్లు విస్తరిస్తు న్నాయి. వైకుంఠమ్ కంపార్టుమెంట్లు నిండిపోయి నారాయణగిరి ఉద్యానవనాల క్యూషెడ్లు పూర్తయితే సామాన్యభక్తులు గోగర్భమ్ డ్యామ్ వద్ద నుండి క్యూలైన్లు విస్తరిస్తాయి. అక్కడ ఎండకు,వానకు భక్తులు ఇబ్బందులు పడుతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని సామాన్యభక్తుల కోసం టిటిడి పలు నిర్ణయాలు తీసు కుంది. తిరుమలలో పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకుని బాటగం గమ్మసర్కిల్ నుండి గోగర్భం సర్కిల్ వరకు శాశ్వత క్యూలైన్ ఏర్పాటుకు ఇప్ప టికే టిటిడి బోర్డు ప్రతిపాదించింది. ఇక్కడ క్యూలైన్ ఏర్పాటుతోపాటు స్టీల్ ఫుట్ ఓవర్బ్రిడ్జిలు, మరుగుదొడ్లను ఏర్పాటు చేసేందుకు టెండర్లు ఖరారు చేసింది. దీనికి 12కోట్ల రూపాయలు ఖర్చవుతుందని టిటిడి అధికారులు అం చనా వేశారు. సాంకేతిక అనుమతులు మంజూరు చేసింది. దీనికి అనుగుణంగా టెండర్లు ఆహ్వానించగా నాలుగుసంస్థలు ముందుకు వచ్చాయి.8,25కోట్ల రూ పాయలతో పనులు పూర్తి చేసేందుకు తక్కువ ధరకు టెండర్లు దాఖలు చేసింది.

## ప్రపంచంలో శాంతి నెలకొనాలి: మంత్రి భరత్

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** ఇరాన్తోబాటు ప్రపంచవ్యాప్తంగా నెల కొన్న సమస్యలు త్వరగా పరిష్కారమై ,ప్రపంచంలో శాంతి నెలకొనాలని ఏడు కొండలస్వామిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి టిజి భరత్ తెలిపారు. రాష్ట్రం,దేశం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, ప్రధాని మోదీ, సిఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని విధాలా దేశం రాష్ట్రం ముందుకు నడవాలని ఆకాంక్షించారు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లోనూ అభివృద్ధి చెందుతోందని అన్నారు. కుటుంబసభ్యులతో కలసి శనివారం ఉదయం తిరుమలకు వచ్చిన మంత్రి భరత్ విఐపి బ్రేక్లో స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ అధి కారులు దర్శనం చేయించి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రవాసాంధ్రుల దర్శనాల్లో మార్పులు

### 90రోజుల లోపు ఇష్టమొచ్చిన రోజు శ్రీవారి దర్శనం

**తిరుమల,జూన్ 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం విధానాల్లో ప్రవాసాంధ్రులైన భక్తులకు ఊరటకలిగించేలా తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయం తీసుకుంది. ఇదివరకు ప్రవాసాంధ్రులు తమ సొంత ఊరికిగానీ, తమ సొంత ప్రాంతాలకు వస్తే అలాంటివాళ్ళు 30రోజుల్లోపు తమ ఇష్టమైన రోజు ఎప్పుడైనా తిరుమలకు వచ్చి సుపథం మార్గంద్వారా 300 రూ పాయలు టిక్కెట్ కొనుగోలుచేసి ఏడుకొండలస్వామిని దర్శించుకునే వెసలు బాటు అమలులో ఉంది. ఇప్పుడు పాస్ట్పోర్టుపై స్టాంప్ పడిన 90 రోజుల్లోపు ఎన్ఆర్ఐ కోటాలో దర్శనం చేసుకోవచ్చంటూ టిటిడి ఉత్తర్వులు జారీ చేసింది.

VMRDA విశాఖపట్నం మహానగర ప్రాంత అభివృద్ధి సంస్థ
పత్రికా ప్రకటన
Eoffice No.11021/82 /2026/L8 (C-3286761), తేది: 06-06-2026
ఇందుమూలంగా యావన్మందికి తెలియచేయునదేమనగా M/s Sresta Infra Projects Rep. by its Managing Partner శ్రీ రాజ కాకర్లపూడి సతీష్ వర్మ గారు, విజయనగరం జిల్లా, డెంకాడ మండలం, అక్కివరం గ్రామం నందలి సర్వే సంఖ్యలు 93-2P, 93-3P, 93-3A లో ఎకరములు 3.8260 సెంట్లు గల లేఅవుట్ అనుమతి నిమిత్తం దరఖాస్తు చేసియున్నారు. సదరు దరఖాస్తు ఈ కార్యాలయం ఫైల్ ఆన్లైన్ నెం. 1167/0026/LP/VMRDA/2026 నందు పరిశీలన నిమిత్తమైయున్నది.
కావున పైన తెలిపిన లేఔట్ అనుమతి నిమిత్తమై ఎవరికైనను అభ్యంతరములు / సలహాలు కలిగి యున్న యెడల ఈ ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 7 రోజులలోపు వియంఆర్డిఏ కార్యాలయమునకు వ్రాతపూర్వకముగా తెలియచేయవలెను. లేని యెడల ఎట్టి అభ్యంతరములు / సలహాలు లేవని భావించి, సదరు దరఖాస్తుపై తదుపరి చర్య తీసుకొనబడునని తెలియచేయుటమైనది.
Sd/- Metropolitan Commissioner, VMRDA

पंजाब नैशनल बैंक పంజాబ్ నేషనల్ బ్యాంకు
...విశ్వాసానికి మరో పేరు!
జోనల్ ఆఫీస్: 6-1-73, 2వ అంతస్తు, సయీద్ ప్లాజా, లక్డి-కా-పూల్, హైదరాబాద్-500004.
నిద్రాణమైన / నిష్క్రియాత్మక ఖాతాలు మూసివేయుటకు బహిరంగ ప్రకటన
కొన్ని ఖాతాలలో గత 3 సంవత్సరాలుగా వినియోగదారు ప్రేరేపిత ఆపరేషన్ లేదని మరియు ఈ ఖాతాలలో బ్యాలన్స్ లేదని మా దృష్టికి వచ్చింది. ఈ ఖాతాలు దుర్వినియోగం కాకుండా చూసుకోవడానికి మరియు స్వాభావిక నష్టాలను నివారించడానికి, బ్యాంక్ అటువంటి ఖాతాలను మూసివేయాలని నిర్ణయించింది.
అందువల్ల 31-03-2026 నాటికి 3 సంవత్సరాలకు పైగా కస్టమర్ ప్రేరేపిత లావాదేవీలు లేదా ఆపరేషన్ లేని మరియు బాలన్స్ లేని ఖాతాల ఖాతాదారులకు సంబంధిత శాఖలలో తాజా KYC డాక్యుమెంట్లను దాఖలు చేయుట ద్వారా వారి ఖాతాలను తిరిగి యాక్టివేట్ చేసుకోవాలని ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. అలా చేయుటలో విఫలమైతే అటువంటి ఖాతాలు ఒక నెల లేదా ఆ తరువాత ఎటువంటి నోటీసు లేకుండా మూసివేయబడతాయి.
అటువంటి ఖాతాదారులందరూ 15-07-2026న లేదా అలోగా ముందుగా సంబంధిత శాఖలలో KYC డాక్యుమెంట్లను దాఖలు చేయుట ద్వారా అటువంటి ఖాతాలను తిరిగి యాక్టివేట్ చేసుకోవాలని కోరడమైనది, తద్వారా వారు బ్యాంకుతో నిరంతరాయ బ్యాంకింగ్ సేవలను పొందవచ్చు. యాక్టివేట్ చేసుకోవడంలో విఫలమైతే ఎటువంటి తదుపరి నోటీసులు లేకుండా ఈ ఖాతాలు 16-07-2026న లేదా ఆ తరువాత మూసివేయబడతాయి.
ఏదేని విచారణ/సహాయం అవసరమైతే మీ శాఖను సంప్రదించవలసిందిగా మీరు కోరబడుతున్నారు.
అధీకృత సంతకందారు

# స్వర్ణాంధ్రప్రదేశ్ దిశగా అడుగులు: రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ బాబు

**విజయవాడ, జూన్6 ,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అరాచకాలు, అవినీతి, విధ్వంసకర విధా నాలకు ప్రజలు ముగింపు పలికి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన చారిత్రక సందర్భానికి రెండేళ్లు పూర్తయ్యాయని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా విడుదల చేసిన ప్రకటనలో ఆయన ప్రజల ఆశయాలకు అనుగుణంగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం గత రెండేళ్లుగా పారదర్శక పరిపాలన, అభివృద్ధి, సంక్షేమం అనే మూడు ముఖ్య లక్ష్యాలతో ముందుకు సాగుతోందన్నారు. గత పాల నలో రాష్ట్రం ఆర్థిక, సామాజిక, పారిశ్రామిక రంగాల్లో వెనుకబడిందని, ప్రజాస్వామ్య విలువలు దెబ్బ తిన్నాయని విమర్శించారు.ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర పునర్నిర్మాణాన్ని లక్ష్యంగా పెట్టుకుని అనేక కీలక నిర్ణయాలు తీసు కుందని తెలిపారు.

మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణ, యువతకు ఉపాధి అవకాశాలు, రైతు సంక్షేమం, మహిళా సాధికారత, పారిశ్రామిక అభివృద్ధి వంటి అంశాలకు ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

ప్రజల విశ్వాసమే ప్రభుత్వానికి ప్రధాన బలం అని పేర్కొం టూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిం చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. “స్వర్ణాంధ్రప్రదేశ్” లక్ష్యంతో ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోందని స్పష్టం చేశారు.

# పన్నెండేళ్ల తెలంగాణలో ప్రజల బతుకులు మారలే

### మీట్ ది ప్రెస్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్వెస్లీ


**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 12 ఏండ్లల్లో రాష్ట్రంలో ప్రజల బ్రతు కులు ఏమీ మారలేదని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్య దర్శి జాన్ వెస్లీ అన్నారు. సమాజంలో దోపిడీ ఉన్నంత కాలం కమ్యూనిజం ఉంటుందన్నారు. ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజంపై అధ్యయనం పెరుగుతుందన్నారు. మత విద్వేష రాజకీయాలు ఎల్లకాలం సాగవని, బీజేపీకి వ్యతిరేకంగా ప్రజలు తిరగబడే రోజులు దగ్గర్లోనే ఉన్నా యన్నారు. శనివారం హైదరాబాద్లో ప్రెస్క్లబ్ హైద రాబాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ ది ప్రెస్లో జాన్వెస్లీ మాట్లాడారు. ప్రజల గుండె చప్పుడు కమ్యూనిజమనీ, సమాజంలో దోపిడీ ఉన్నంత కాలం అది ఉంటుందన్నారు. ప్రపంచంలో ఆర్థిక, సామాజిక అసమానతలు పెరిగే కొద్దీ కమ్యూనిజాన్ని, మార్క్స్ రాసిన దాస్ కాపిటల్ గ్రంథాన్ని అధ్యయనం చేసేవారి సంఖ్య పెరుగుతున్నదన్నారు. సీపీఐ(ఎం) గ్రామ స్థాయి నుంచి బలాన్ని పెంచుకునే పనిలో ఉందనీ, మూడు నెలల పాటు గ్రామాలు, బస్తీల్లో ప్రజలను కలిసే కార్యక్రమాన్ని రూపొందించామని తెలిపారు. మత, ప్రాంత, కుల, డబ్బు, ప్రలోభాలతో చట్టసభల్లో తమకు సీట్లు తగ్గిన మాట వాస్తవమేననీ, వాటి పట్ల ప్రజల్లో ఉన్న భ్రమలు క్రమంగా తొలగిపోయే రోజులు దగ్గర్లోనే ఉన్నాయన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల ఆధారి తంగా ఏర్పడిన 12 ఏండ్ల తెలంగాణలో ప్రజల ఆకాం క్షలు నెరవేరలేదన్నారు.

ఖరీఫ్ (వానాకాలం సాగు) సీజను ప్రారంభమైంది. అయితే ఈసారి ఖరీఫ్‌పై ఎల్‌నినో ముప్పు పొంచి ఉండటంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల్లో ఆందోళనవ్యక్తమవుతోంది. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతో పాటు దేశ వ్యాప్తంగా ఖరీఫ్ సీజనుపై రైతులు దృష్టిసారించారు. దేశంలోని మొత్తం వర్షపాతంలో రుతుపవనాల వాటా 80శాతం,ఖరీఫ్‌పంటల విత్తనాలు మొదటి వర్షంపై ఎక్కువగా ఆధార పడి ఉంటాయి. ఈ ఖరీఫ్ సీజనులో వర్షాభావ పరిస్థితులకు ఎక్కువ అవకాశం ఉండటంతో ప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. దేశవ్యాప్తంగా ప్రత్యేకించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో రుతుపవనాలు బలహీనపడి, వర్షపాతం తగ్గే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. సకాలంలో వర్షాలు కురవకపోవడం, ఆకస్మికంగా వర్షాలు పడడం, వరదలు, కరవు ఇలా భిన్నవాతావరణ పరిస్థితులు చూడకతప్పేలా లేదు. ఇదే సమయంలో కొందరు శాస్త్రవేత్తల అంచనా ప్రకారం పసిఫిక్ మహాసముద్రం నుంచి భారత భూభాగం సముద్రతీరానికి వచ్చేసమయానికి ఎల్‌నినో చాలావరకు బలహీనపడుతుంది. ఇండోనేషియా,మలేషియా, ఫిలిప్పైన్స్ వంటి దేశాల్లో ఉన్నంత ప్రభావం భారత్‌లో ఉండకపోవచ్చు అనేది ఓ విశ్లేషణ. అలాఅని పూర్తిగా భారత్‌పై ప్రభావం ఉండదు అనుకోడానికీ లేదు. అందుకే కొందరు వ్యవసాయ శాస్త్రవేత్తలు పలుసూచనలు చేస్తున్నారు. రెండు రాష్ట్రాల్లో రైతులు వరి పంటసాగు తగ్గించుకోవాలన్నది వాళ్ల ముఖ్యమైనసలహా. రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రకృతి, సేంద్రియ విధానాల్లో అధిక దిగుబడి వచ్చే పప్పు ధాన్యాలు,నూనె గింజలు,చిరుధాన్యాలు పండించాలని సూచిస్తున్నారు.మరోపక్క తగినంత రుణాలను బ్యాంకులు మంజూరుచేయకపోవడం వంటికారణాలతో రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. గత్యంతరం లేక పలువురు రైతులు ముఖ్యంగా కౌలు రైతులు ఆత్మహత్యలను నమ్ముకుంటున్నారు.

# ఖరీఫ్‌కు ఎల్‌నినో ముప్పు

**సిహెచ్.వి.వి.రఘుబాబు**

ఎన్నో కష్టాలు, మరెన్నో నష్టాలు ఎదుర్కొంటున్న అన్నదాతలకు ఈ ఖరీఫ్ సీజలో పెద్ద ముప్పును ఎదుర్కోవాల్సిన పరిస్థితులు ఎదురుకానున్నాయి. ఖరీఫ్ మొదలైంది. ఎల్‌నినో ప్రభావమూ కనిపిస్తోంది. అయితే ఈసారి రైతులకు, వ్యవసాయ రంగానికి వాతావరణ శాఖ ఒక పెద్ద హెచ్చరిక జారీ చేసింది. ఈ ఏడాది వర్షాకాలంపై ఎల్‌నినో ప్రభావం బలంగా ఉండే అవకాశం ఉందని, సెప్టెంబరు, అక్టోబరు వరకు వర్షాభావ పరిస్థితులు ఎదురుకావచ్చని భారత వాతావరణ శాఖ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, సాగునీటిని పొదుపుగా వాడుకోకపోతే రాబోయే రోజుల్లో తీవ్ర గడ్డు పరిస్థితులు తప్పవని కేంద్రం హెచ్చరించడంతో రాష్ట్రప్రభుత్వాలు అప్రమత్తమయ్యాయి. ఎక్కువ నీరు అవసరమయ్యే వరివంటి పంటల సాగును తగ్గించి, తక్కువ నీటితో పండే వర్షాధార పంటలను ప్రోత్సహించేందుకు వ్యవసాయ శాఖ కార్యాచరణను సిద్ధం చేసింది. ఈ క్రమంలో ప్రభుత్వ ప్రణాళిక, రైతులకు అందే రాయితీలు, పంటల మార్పిడి వ్యూహాలు ఇవన్నీ ఇప్పుడు కీలకం కానున్నాయి. కేంద్ర వ్యవసాయ శాఖ ఇప్పటికే రాష్ట్రాలకు కేంద్రం కీలక ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర జిల్లా స్థాయిలోనే అత్యవసర సాగు ప్రణాళికలను సిద్ధం చేయాలి. ఇవి కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్ర స్థాయిలో అమలు కావాలి. కరవును తట్టుకునేలా, తక్కువ రోజుల్లోనే చేతికి వచ్చే ధ్రువీకృత విత్తనాలను రైతులకు సకాలంలో అందించాలి. రిజర్వాయర్లలోని నీటిని అత్యంత జాగ్రత్తగా, పొదుపుగా వాడుకునేలా చర్యలు చేపట్టాలి. ఈ మేరకు ఆదేశాలు సైతం జారీ చేసింది. వరి సాగుకు నీటి అవసరం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల బోర్ బావుల కింద, కాలువల కింద వరి వేసే భూములను గుర్తించి, అక్కడ తక్కువ పెట్టుబడి, తక్కువ కాలపరిమితి గల పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను వేయించాలని రాష్ట్రాలకు సూచించింది. ఎల్‌నినో అనేది ప్రకృతి విసిరిన సవాల్. వర్షాలు తక్కువగా ఉన్నప్పుడు సాంప్రదాయకంగా వేసే వరి పంట వైపు వెళ్తే పెట్టుబడి నష్టపోవడమే కాకుండా, నీరందక పంట ఎండిపోయే ప్రమాదం ఉంది. అందుకే కేంద్రం ముందుచూపుతో పప్పుధాన్యాలు, నూనెగింజల సాగును తెరపైకి తెచ్చింది. ఉచిత విత్తనాలు, సబ్సిడీలు, పండించిన పంటను ప్రభుత్వమే కొంటుందనే హామీఉండడం వల్ల రైతులు ఈ ఖరీఫ్‌లో ప్రత్యామ్నాయ పంటల వైపు రాష్ట్రాలు అడుగులు వేయడం ఉత్తమం. తెలంగాణలో ఎల్‌నినో ముప్పు తీవ్రంగా ఉండబోతోందని వాతావరణ శాఖ హెచ్చరిస్తోంది. దీని ప్రభావంతో



నైరుతి రుతుపవనాలకు తీవ్ర ఆటంకం ఏర్పడి, వర్షాభావ పరిస్థితులు, సుదీర్ఘమైన వర్షరహిత రోజులు, ఉష్ణోగ్రతలు అసాధారణంగా పెరిగే అవకాశం ఉంది. ప్రధాన ఈ ప్రభావం వ్యవసాయ రంగంపై తీవ్రంగా చూపనుంది. జూన్ నుంచి ఆగస్టు మధ్యకాలంలో వర్షాలు సాధారణం కంటే తక్కువగా కురిసే అవకాశం 80 వరకు ఉందనేది అంచనా. ఫలితంగా వర్షాల లోపం వల్ల భూగర్భ జలాలు అడుగంటే ప్రమాదం ఉంది. ముఖ్యంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురిసినా, ఆ తర్వాత ఉష్ణోగ్రతలు పెరిగి సుదీర్ఘగ్యాప్ ఉండే అవకాశం ఉంది. దీనివల్ల వరి వంటి నీరు ఎక్కువగా అవసరమయ్యే పంటలకు నష్టం వాటిల్లే అవకాశం ఉంది. దీంతో తెలంగాణ ప్రభుత్వం, వ్యవసాయ శాఖ అప్రమత్తమైంది. ముందు జాగ్రత్తలు చేపట్టింది. వర్షాలు తగ్గితే ప్రత్యామ్నాయ పంటల ప్రణాళికలు, తాగునీటి సరఫరా నిర్వహణ, నీటి పొదుపు చర్యలపై అధికారులు ముందస్తు వ్యూహాలు సిద్ధంచేస్తున్నారు. ఇందులో భాగంగా వ్యవసాయ అధికారులు వరిపంటకు బదులు తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలను వేయాలని రైతులకు సూచిస్తున్నారు. అలాగే ప్రాజెక్టులు, రిజర్వాయర్లు, కాల్వలు, చెరువులు, కుంటలు తదితర చిన్న నీటి వనరుల్లో నీటిని వృథా చేయకుండా, ఆచితూచి వాడుకోవాలనిఅధికారులు చెబుతున్నారు. ఈనేపథ్యంలో తెలంగాణలో ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా కోటి 34లక్షల 66వేల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అందుకోసం 19.42 లక్షల క్వింటాళ్ల విత్తనాలు అవసరమవుతాయని అంచనా వేసింది. తగ్గట్టుగా ప్రభుత్వరంగ ఏజెన్సీల ద్వారా 38.21లక్షల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉంచింది. ప్రధాన వాణిజ్య పంట అయిన పత్తిని 52లక్షల ఎకరాల విస్తీర్ణంలో సాగు చేయాలని ప్రణాళికలు సిద్ధం చేసుకుంది. నాసిరకం విత్తనాల బెడద అరికట్టేందుకు ఇప్పటికే టాస్క్‌ఫోర్స్ బృందాలు సోదాలు,దాడులు విస్తృతం చేస్తున్నాయి. మార్క్‌ఫెడ్, ప్రభుత్వ, ప్రైవేటు కంపెనీల గోదాముల్లో రసాయన ఎరువులు నిల్వలు అందుబాటులో ఉంచింది.కరవును తట్టుకుని నిలబడే, తక్కువ నీరు అవసరమయ్యే విత్తనాలు అందుబాటులోకి తీసుకురావాలని యోచిస్తోంది. ఎక్కువ నీరు వృథా కాకుండా బిందు సేద్యం వైపు మళ్లించాలనీ భావిస్తోంది. పంటమార్పిడిపైనా ఇప్పటికే అధ్యయనాలు మొదలయ్యాయి. ఇక ఆంధ్రప్రదేశ్‌లో15జిల్లాల్లో బోర్ల కింద సాగయ్యే 86,000 ఎకరాలను గుర్తించి, అక్కడ వరికి ప్రత్యామ్నాయంగా నూనెగింజలు, మినుము వంటి పంటలను ప్రోత్సహిస్తున్నారు. నంద్యాల జిల్లాలో 34,000 ఎకరాలు,తూర్పుగోదావరి జిల్లాలో 31,335ఎకరాలను గుర్తించారు.ఇక్కడ మినుము సాగుకు ప్రాధాన్యతను ఇస్తారు. కాలువలకింద నీటిలభ్యత తగ్గనుండడంతో 11 జిల్లాల పరిధిలోని 1.54 లక్షల ఎకరాల్లో పప్పుధాన్యాలు, నూనెగింజల పంటలను సాగు చేయనున్నారు. ఇందుకోసం నంద్యాల జిల్లాలో 54,655 ఎకరాలు, పల్నాడు జిల్లాలో 26,000 ఎకరాలు, ఏలూరు జిల్లాలో 26,600 ఎకరాలను గుర్తించారు. రాష్ట్రంలోని 9 జిల్లాల పరిధిలో సుమారు 15,375ఎకరాల్లో రైతులను పొగాకు సాగు నుంచి లాభదాయకమైన పప్పుధాన్యాలు, నూనెగింజల సాగువైపు మళ్లించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపేలా ప్రభుత్వం భారీగా సబ్సిడీలను ప్రకటిస్తోంది.ఇందులో భాగంగా వరికోత ల తర్వాత సాగు చేపట్టడానికి, చేలగట్లపై పండించేందుకు 59,840ఎకరాల్లో విత్తన కిట్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. వీటికి 100 రాయితీ ఇవ్వనుంది. సుమారు లక్ష ఎకరాలకు కంది, మినుము,శనగ విత్తనాలను 50రాయితీ పై పంపిణీ చేయాలని ప్రణాళికను సిద్ధంచేశారు. పల్స్‌మిషన్ ద్వారా రైతులు పండించిన కందులు,మినుములను 100 సేక రిస్తామని రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. నూనెగింజల కొరతను అధిగమించడానికి,విలువ ఆధారిత క్లస్టర్ల పరిధిలో నూనెగింజలపంటల సాగుకు ప్రణాళిక సిద్ధమైంది. 59,375 ఎకరాల్లో వేరుశనగ, 7,500 ఎకరాల్లో నువ్వులు, 2,500 ఎకరాల్లో సోయాబీన్స్, 2,500ఎకరాల్లో ఆముదం వంటి పంటలకు విత్తనాలను 100శాతం రాయితీపై రైతులకు అందిస్తారు. అంతేకాకుండా, తక్కువ నీటితో ఎక్కువ దిగుబడిని సాధించడం ఎలా అనే అంశంపై రైతులకు శిక్షణ ఇవ్వనున్నారు. ఈ పరిస్థితుల్లో రెండు రాష్ట్రాల్లో ఈ ఏడాది రుతుపవనాలపై ఆధారపడే ఖరీఫ్ సాగుపై ఈ ఎల్నినో ప్రభావం ఎలా ఉంటుందోనని అన్నదాతలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ●

---

స్మృతి

పశ్చిమ బెంగాల్

# దీదీ! ఏదీ దారి!

**ఎ.వి.వి ప్రసాద్**

గోరు చుట్టుపై రోకటి పోటు అంటే ఇదే. నెల రోజుల క్రితం అసెంబ్లీ ఎన్నికల్లో కలిగిన ఘోర పరాభవం నుంచి తేరుకునే లోగా తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ హఠాత్తుగా మరో సంక్షోభంలోకి జారిపోయారు. వరుసగా నాలుగోసారి ముఖ్యమంత్రి కావాలనుకొన్నారు. దేశంలోని ముఖ్యమంత్రులలో సరికొత్త రికార్డు సృష్టించాలనుకొన్నారు. గతంలో రెండుసార్లు ప్రధాని పదవిపై కూడా కన్ను వేసినా, అప్పటి మరో ఇద్దరు సిఎంలు మాయావతి, జయలలిత గట్టి పోటీ ఇవ్వడంతో వెనక్కి తగ్గారు. ఆ తర్వాత రాష్ట్రనాయకత్వంపై మాత్రమే దృష్టి నిలిపి వరుసగా మూడు సార్లు ముఖ్యమంత్రి పదవి అధిష్టించి నాలుగోసారి ఘోరంగా విఫలమయ్యారు. చివరికి అసెంబ్లీలోకి కూడా అడుగు పెట్టలేని దుస్థితి. ఆటలో ఓడిన ప్రత్యర్థిని వేటాడడం తేలిక. అన్నివైపుల నుంచి రెక్కలు కత్తిరిస్తే ఇక ఏపక్షి అయినా ఎగిరే ప్రయత్నమైనా చేయదు కదా! పార్టీ లోని సీనియర్ నేతలంతా వరుసగా జారుకొనడంతో ఇప్పుడామె దాదాపు ఒంటరిగా నిలబడ్డారనే చెప్పాలి. దాని వెనుక కనిపించే ప్రధాన కారణం అభిషేక్ బెనర్జీ వ్యవహార తీరు. మమత మేనల్లుడుగా ఆయన తృణమూల్ పార్టీలో విశేషమైన పాత్రనే పోషిస్తున్నారు. ఎంత సీనియర్ నేతలైనా ఆయన చెప్పినట్లు వినవలసిందే. మమత రాజకీయ వారసునిగా ప్రచారంలో ఉన్న అభిషేక్ నిరంకుశ వైఖరి వల్లే తృణమూల్ ఇంతటి సంక్షోభాన్ని ఎదర్కొనవలసి వచ్చిందన్నది బహిరంగ రహస్యమే. మమత మేనల్లుడి స్థాయి నుంచి పార్టీ కేంద్ర బిందువుగా మారడమే గాక తన చేతిలో ఆమె కీలుబొమ్మ అనే ప్రచారం కూడా అభిషేక్ ఈమధ్య చేస్తున్నారని వినిపిస్తోంది. 28 సంవత్సరాలుగా తిరుగులేని ఆధిక్యతతో సాగుతున్న తృణమూల్ ఒక్కసారిగా తీవ్రమైన అంతర్గత సంక్షోభంలో కూరుకుపోవడంతో ప్రత్యర్థులకు మరింత పట్టు చిక్కినట్లయింది. తాజా ఎన్నికల్లో 80 సీట్లు మాత్రమే రాగా ఆ ఎమ్మెల్యేలలో 58 మంది తిరుగుబాటు పక్షాన నిలిచారు. మరో 20 మంది ఎంపీలు కూడా అదే బాట పట్టినట్లు తెలుస్తోంది. రెబెల్ వర్గం అసెంబ్లీలో తామే అసలైన ప్రతిపక్షంగా గుర్తింపు పొందడం రోకటి పోటు బాధను మరింత పెంచుతోంది. తిరుగుబాటు గ్రూపులో విభేదాలు పొడచూపాయనీ, దానితో పార్టీపై తిరిగి పట్టుసాధించేందుకు మమత ప్రయత్నాలు ముమ్మరం చేశారనీ అంటున్నారు. అయితే ఆమెకు ఇక ఆ అవకాశం లేదనే అంతా భావిస్తున్నారు. అభిషేక్ బెనర్జీ పట్ల పార్టీలో వెల్లువెత్తిన వ్యతిరేకతపై నీళ్ల చిలకరించినట్లుగా ఆయన ప్రాధాన్యత తగ్గించడానికి మమత ఉపక్రమించడం తాజా పరిణామం. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న అభిషేక్ ప్రాధాన్యత తగ్గించడానికి మమత మరో ఇద్దరు ఎంపీలను జాయింట్ నేషనల్ సెక్రటరీలుగా నియమించడం సంక్షోభాన్ని కొత్త మలుపు తిప్పుతోంది. ఆ ఇద్దరిలో ఒకరిని తమ వైపు తిప్పుకొనడానికి రెబెల్ వర్గం ప్రయత్నిస్తున్నదనే ప్రచారం కూడా జరుగుతోంది.మమతకు కీలక మద్దతుదారులైన కొందరు నేతలు కూడా క్రమంగా జారుకోవడం మరింత ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. పదిరోజుల క్రితం తృణమూల్ శాసన సభాపక్ష నేతగా శోభన్ దేబ్ ఛటోపాధ్యాయను నియమిస్తున్నట్లుగా మమత చేసిన ప్రకటనతో ఒక్కసారిగా సంక్షోభం తొంగి చూసింది. ఆ నియామక ఉత్తర్వుల్లో తమ సంతకాలు ఫోర్జరీ చేశారంటూ పార్టీ ఎమ్మెల్యేలు రితబ్రత బెనర్జీ, సందీపన్ సాహా స్పీకర్‌కు ఫిర్యాదు చేయడం, తర్వాత వారిద్దరినీ మమత సస్పెండ్ చేయడం తో సంక్షోభం మరి కాస్త ముదిరింది. తర్వాత రెండు రోజుల్లోనే అసమ్మతి వర్గం సంఖ్య ఊహించనంతగా పెరిగింది. గత రెండు వారా లలో కనీసం 100 మంది కౌన్సిలర్లు కూడా రాజీనామా చేయడం అందరిని ఆశ్చర్యానికి గురి చేసింది. తృణమూల్‌లో ఈ హఠాత్పరిణామాలేమిటి? అంటూ అందరు ముక్కున వేలు వేసుకొంటున్నారు. గతంలో మహారాష్ట్ర లోని శివ సేనలో షిండే, ఎన్సీపీలో అజిత్ పవార్ ఇటు వంటి ప్రయోగాలే చేశారు. ఇది మరో ప్రయోగం. లోక్‌సభలో బిజెపి, కాంగ్రెస్ తర్వాత పెద్ద పార్టీ తృణమూల్ కాంగ్రెస్ కావడంవల్ల తాజా పరిణామాలతో రాజకీయ సమీకరణాలు మార వచ్చని కూడా భావిస్తున్నారు. మమతా బెనర్జీ గతవారం పార్టీ ముఖ్య నేతలతో రెండు సార్లు సమావేశాలు జరపగా ఒకసారి 8 మంది, రెండోసారి నలుగురు మాత్రమే హాజరు కావడాన్ని బట్టి పార్టీ పరిస్థితి ఎంత క్షీణించిందో అర్థమవుతోంది. ఇంతకాలం ముస్లిం ఓట్లపై ఎక్కువగా ఆధారపడిన మమత ఇప్పుడు ఆ మద్దతును కూడా పోగొట్టుకొంటోంది. ముర్షిదాబాద్ జిల్లాలో తృణమూల్ తరఫున గెలిచిన 8 మంది మైనారిటీ ఎమ్మెల్యేలు ఇప్పుడు తిరుగుబాటు వర్గంలోనే కనిపిస్తున్నారు. పార్టీలో సీనియర్ నేత అయిన జావేద్ ఖాన్ కూడా గత శుక్రవారం మమత సమావేశానికిగాక రితబ్రత సమావేశానికి హాజరు కావడాన్ని బట్టి మరికొందరు నేతల దారి కూడా మారవచ్చని తెలుస్తోంది. తృణమూల్‌లోని 80మంది ఎమ్మెల్యేలలో 34 మంది ముస్లింలే. ఇప్పుడు వారిలో 24మంది తిరుగుబాటు వర్గం లోనే ఉన్నట్లు చెబుతున్నారు. ఈ పరిణామాన్నిటిని చూస్తుంటే తృణమూల్‌లో చివరికి మమత, అభిషేక్ మాత్రమే మిగలవచ్చనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. మూడున్నర దశాబ్దాల లెఫ్ట్ కంచు కోటలు పగులగొట్టిన మమత తన కోటను రక్షించుకోలేని పరిస్థితికి వచ్చారంటే అంతకంటే విచారకరం ఏముంటుంది! ఈ బెడద నుంచి బయటపడడానికి మమత ఏదైనా పటిష్టమైన వ్యూహం రూపొందిస్తారో, లేక నిశ్శబ్దంగా ఉండిపోతారో చూడాలి.మమత రూపొందించే వ్యూహం బెంగాల్ భవితకు ఎంతవరకు ప్రయోజనమో చూడాలి. ●



మమతా బెనర్జీ

---

దేశం

క్యూబా

# ఆంక్షల చట్రంలో క్యూబా!

**గన్ని మోహన్**

మొన్న వెనిజులా, ఇప్పటికీ ఇరాన్ కథ ముగుస్తుందను కుంటే మళ్లీ లాటిన్ అమెరికా దేశం కరేబియన్ ద్వీపకల్పం క్యూబాపై అమెరికా కన్నుపడింది. ఈద్వీపాన్ని ఎలాగైనా స్వాధీనం చేసుకుంటామని చెపుతూ వస్తున్న అమెరికా విస్తరణ కాంక్షకు అసలు కారణం ఏమిటి? ఎందుకు క్యూబాపై పగబట్టిందనేందుకు 30ఏళ్లనాటి సంఘటనను తెరపైకి తెచ్చి అప్పటికి అధ్యక్షుడు, రక్షణమంత్రి సైనిక అధికారులపై కేసులు నమోదు చేయడం వంటివేనని చెప్పాలి. వెనిజులా అధ్యక్షుని తరహాలోనే నిర్బంధించి తీసుకురావాలని భావించినా ఇతర దేశాలనుంచి ఎదురయ్యే తిరుగుబాటును చూసే ట్రంప్ వెనకడుగు వేసారు.30ఏళ్ల క్రితం అమెరికాలోని ఫ్లోరిడా తీరంలో రెండు విమానాలను కూల్చివేయడం అందులో అమెరికన్ పౌరులు మరణించడమే ఈ ఆగ్రహానికి కారణమని తెలుస్తోంది. అమెరికాలోని మయామి క్యూబా ప్రవాసుల సమూహానికి చెందిన ఈ రెండు చిన్న విమానాలు క్యూబా ఫైటర్ జెట్స్ కూల్చివేసాయి. అప్పట్లో అధ్యక్షుడుగా ఉన్న ఫిడెల్ క్యాస్ట్రో రక్షణ మంత్రిగా ఉన్న రౌల్ క్యాస్ట్రోలపై తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అమెరికా కూడా అన్నిరకాల ఆంక్షలను అమలు చేసింది. ఇప్పటికీ అదేరీతిలో ఆంక్షలు అమలు చేస్తున్న ట్రంప్ సర్కారు క్యూబాకు వెనిజులా నుంచి వచ్చే ఇంధన సరఫరాను నిలిపివేసింది. ఆహార సంక్షోభం ఎదుర్కొంటున్నది. దీనితో ప్రస్తుత క్యూబా ప్రభుత్వంపై ప్రజల నుంచే నిరసన వచ్చేటట్లు చేస్తున్న ట్రంప్ సర్కారు ఎట్టిపరిస్థితుల్లోనూ క్యూబా స్వాధీనంవైపే అన్ని వ్యూహాలను అమలుచేస్తోంది. 2021లోనే క్యూబా అధ్యక్ష బాధ్యతలు, కమ్యూనిస్టు నాయకత్వం నుంచి తప్పుకున్నప్పటికీ అమెరికా వెంటాడుతూనే వస్తోంది. రౌల్ క్యాస్ట్రోపై ఛార్జిషీట్ కూడా దాఖలు చేసింది. వెనిజులా మద్దతు కోల్పోయిన తర్వాత క్యూబా తీవ్ర సంక్షోభంలో కూరుకుని పోయింది. ఇంధన, ఆర్థిక, ఆహార సమస్యలు ఎదుర్కొంటున్నదనే చెప్పాలి. ఒకప్పుడుక్యూబాకు ఆర్థికంగా వెన్నుదన్నుగా నిలిచిన సోవియట్ కూలిపోయిన తర్వాత మరింత సంక్షోభం ఎదుర్కొన్నది. ఆ సమయంలోనే ఈ దాడి జరిగింది. నిజానికి 1996 ఫిబ్రవరి 24వ తేదీ మూడు విమానాలు బయలుదేరాయి. వాటిని అనుమానించిన క్యాస్ట్రో సర్కారు వాటిపై దాడిచేయడంతో రెండు విమానాలు కూలిపోయాయి. మూడో విమానం మాత్రం తప్పించుకోగలిగింది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి క్యూబా ఈ దాడికి తెగబడిందని అప్పట్లో ప్రపంచ దేశాలు, ఐక్య రాజ్య సమితి సైతం తప్పుపట్టాయి. ఈ దాడికి ఫిడేల్‌క్యాస్ట్రో బాధ్యుడు కాగా ఆనాటి రక్షణ మంత్రి రౌల్‌క్యాస్ట్రో ఈ ప్లాన్ అమలుచేసినట్లు అమెరికా ఇప్పటికీ ఆరోపిస్తూనే ఉంది. అమెరికాతో సంబంధాలు మెరుగు పడకుండా అడ్డుకోడానికే ఫిడేల్‌క్యాస్ట్రో ఈ దాడి చేయించారని అప్పట్లో బలంగా వినిపించింది. అమెరికాతో బంధం బలపడిందంటే క్యూబాలో రాజకీయ ఆర్థిక సంస్కరణలకు దారితీస్తుందని క్యాస్ట్రో అనుమానించారని అందుకే ఈ దాడితో పూర్తిగా సంబంధాలు కూడా తెగిపోయాయని క్యూబాప్రజలు భావించారు. ఈసంఘటనను తీవ్రంగా పరిగణించిన అమెరికా మాత్రం ఆర్థిక ఆంక్షలను కఠినతరం చేయడంతో తమపై అమెరికా దౌత్యపరమైన దాడిచేసిందని క్యూబా ఆరోపించింది. నాటిప్రమాదంలో బాధితులకు పరిహారం చెల్లించేందుకు క్యూబా నిరాకరించడంతో అమెరికాలో స్తంభింప చేసిన క్యూబా ప్రభుత్వానికి చెందిన 93మిలియన్ డాలర్ల ఆస్తుల నుంచి మృతుల కుటుంబాలకు అమెరికా పరిహారం చెల్లించింది. ఈసంఘటన జరిగి 30 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ రాజకీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఇప్పుడు క్యూబా స్వాధీనానికి అమెరికాకు ఇదొక బ్రహ్మాస్త్రంగా కూడా దొరికినట్లయింది.ద్వీపకల్ప దేశం అయిన క్యూబా జనాభా పరంగా కూడా తక్కువే. 10.5 మిలియన్లకు మించిలేరు. కేవలం పర్యాటకం, గనుల నుంచి లభించే నికెల్ ఇతరవిలువైన ఖనిజాల ఎగుమతుల ద్వారా క్యూబా ఖజానా నింపుకుంటున్నది. కేవలం1.10లక్షల చదరపు కిలోమీటర్ల వైశాల్యం మాత్రమే ఉన్న ఈద్వీపం స్వాధీనానికి ప్రధాన కారణం అక్కడ తన రక్షణరంగ స్థావరం ఏర్పాటుచేసుకోవాలని అమెరికా భావించడమే. ఇది చాలదన్నట్లు తాజాగాక్యూబా అధ్యక్షుడుమిగ్యూల్ డియాజ్ కేనల్,ఆయన సతీమణి మరో ముగ్గురు ప్రముఖులపై ఆర్థిక ఆంక్షలు తీవ్రంచేసింది. రౌల్ క్యాస్ట్రో తనయుడు అలెజాంద్రో క్యాస్ట్రో ఎస్పిన్, ఆయన భార్య విల్మా ఎస్పిన్ వీరి తనయుడు రౌల్ అలెజాంద్రో క్యాస్ట్రో కాలిస్‌లనున కూడా ఈఆంక్షల జాబితాలోకి చేర్చింది.అలాగే అమెరికాలో వీరికి ఉన్న ఆస్తులు, బ్యాంకు ఖాతాలను స్తంభింప చేయాలని కూడా ట్రంప్ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులు జారీచేసారు.క్యూబాపై చర్యలు తప్పవని, డీల్‌కు రాకుండా స్వాధీనమే ఇక అంటూ ట్రంప్ మరోపక్క చేస్తున్న హెచ్చరికలను ఆదేశ అగ్రనాయకత్వం కూడా సుతరాము లెక్కచేయడం లేదు. దీనితో వెనిజులా తరహా సైనిక చర్య క్యూబాపై అమెరికా ప్రయోగించబోతుందన్నది ఆ దేశ ప్రజలు గ్రహించారు.ప్రజల సంక్షేమాన్ని వదిలిమంకుపట్టు వద్దంటూ మిగ్యూ ల్ డియాజ్ కేనల్‌పై ఒత్తిడి పెంచుతున్నారు. అమెరికాకు కావాల్సింది కూడా అదే. ప్రజల నుంచే నిరసన పెల్లుబుకడం ద్వారా కేనల్ ప్రభుత్వాన్ని కూలదోయడం ఆపై తన నియంత్రణలోని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి క్యూబాపై పట్టు ఆధిపత్యం పెంచుకోవాలని అమెరికా చూస్తోంది. ఇందులో భాగంగానే రౌల్‌క్యాస్ట్రో మరికొందరిపై ఛార్జిషీటు దాఖలు చేసి క్రిమినల్ అభియోగాలు నమోదు చేయడమని తెలుస్తోంది. మొత్తంగా చూస్తుంటే ట్రంప్ సమీప భవిష్యత్తులో క్యూబాను కూడా తన దారికి తెచ్చుకుంటారనే భావన అటు క్యూబన్లలోను ఇటుఅమెరికా వ్యతిరేక దేశాల్లో కూడా వ్యక్తం అవుతోంది. సంక్షోభంలో ఉన్న క్యూబా ఇప్పుడు మధ్యేమార్గం అన్వేషించుకోవాల్సిన పరిస్థితులు అలుముకున్నాయని చెప్పకతప్పదు. ●



రౌల్ క్యాస్ట్రో

---

# ప్రపంచ ఆర్థిక సంక్షోభంతో భారత్‌కు తప్పని కష్టాలు

**సుంకవల్లి సత్తిరాజు**

ప్రపంచాన్ని మింగేస్తున్న ఆర్థిక మాంద్యం ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నది. ఇరాన్, అమెరికా యుద్ధం వలన ఏర్పడిన ఇంధన సంక్షోభం వలన ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు చిన్నాభిన్నమైపోతున్నాయి. ఒకరి అహం, ఇంకొకరి ద్వేషం, మరొకరి పగ, ప్రతీకారం యుద్ధానికి సంబంధం లేని ప్రజలకు నరకం చవి చూపిస్తున్నాయి. యుద్ధంలో ఎలాగైనా గెలిచి తీరాలని, లేకపోతే అగ్రరాజ్యమనే హోదాకు భంగం వాటిల్లుతుందని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ భావిస్తుండగా, ఖమేనీని అంతం చేసిన అమెరికాను ప్రపంచం దృష్టిలో చులకన చేయాలని ఇరాన్ వాంఛిస్తున్నది. అమెరికా ప్రజల్లోను, రిపబ్లికన్ పార్టీలోను ట్రంప్ పట్ల వ్యతిరేకత పెరుగుతుండగా,మరో వైపు మధ్యంతర ఎన్నికల భూతం ట్రంప్‌ను భయపెడుతున్నది. అనవసరంగా యుద్ధాన్ని ప్రారంభించి తప్పు చేసినట్టు ట్రంప్ లోలోపల మథన పడుతున్నా, ఈ విషయం ఒప్పుకోవడానికి ఆయనకు అహం అడ్డువస్తున్నది. ఏదో విధంగా ఇరాన్‌తో ఒప్పందం కుదుర్చుకుని, తానే యుద్ధంలో పైచేయి సాధించానని చెప్పుకోవడానికి ట్రంప్ నానా ఇబ్బందులు పడుతున్నాడు. ఇదే సందర్భంలో అమెరికాను ఓడించానని చెప్పుకోవడానికి ఇరాన్ కుతూహలపడుతున్నది. సందట్లో సడేమియా అన్నట్టుగా, ఇజ్రాయిల్, గాజా పైన, లెబనాన్ పైనా తన దాడులను కొనసాగిస్తున్నది. అమెరికా, ఇరాన్ సంఘర్షణలో ఈ విషయం ప్రపంచానికి పెద్దగా తెలియడం లేదు. లెబనాన్ పై ఇజ్రాయిల్ తన దాడులను ఆపాలన్నది ఇరాన్ అమెరికాకు విధిస్తున్న షరతుల్లో ఒకటి. అయితే అమెరికా ఈ విషయానికి పెద్దగా ప్రాధాన్యత నివ్వడం లేదు. ఇరాన్ వద్దనున్న యురేనియం నిల్వలను నిర్వీర్యం చేయాలనే పట్టుదలతో అమెరికా భీష్మించుకు కూర్చున్నది. శాంతియుత ప్రయోజనాలకోసమే యురేనియం శుద్ధి చేస్తున్నామని ఇరాన్ పేర్కొంటున్నా, అణ్వాయుధాల తయారీ కోసమే ఇరాన్ యురేనియం శుద్ధి కార్యక్రమం చేపట్టిందని అమెరికా వాదన. గతంలో కూడా ఇరాక్ పైన, సద్దాం హుస్సేన్ పైన జీవరసాయన ఆయుధాలు తయారు చేస్తున్నరనే నెపంతో, అణ్వస్త్రాల తనిఖీ మిషతో అమెరికా ఇరాక్‌పై ఆరోపణలు చేసి, ఇరాక్‌ను విధ్వంసం చేసింది. సద్దాం హుస్సేన్‌కు ఉరిశిక్ష వేయించి, ఆయనను భౌతికంగా దూరం చేసిన అమెరికా ప్రస్తుతం ఇరాన్ విషయంలోను ఇదే ధోరణితో యుద్ధానికి తల పడింది. ఇరాన్ యురేనియం శుద్ధికార్యక్రమం చేపట్టిందని, ఇది అణ్వాయుధాల తయారీ కోసమేనని ఇజ్రాయిల్‌తో కలిసి ఇరాన్‌పై యుద్ధం చేస్తున్నది. ఇరాన్ అమెరికాల మధ్య కాల్పుల విరమణ ప్రక్రియ నాటకీయంగామారింది. అమెరికా క్షిపణులు, ఇరాన్ డ్రోన్లదాడులతో పశ్చిమాసియా రణరంగంగా మారింది. గల్ఫ్‌దేశాలన్నీ భయం గుప్పెట్లో బిక్కుబిక్కు మంటున్నాయి. భారత దేశంతో పాటు అనేక దేశాలు వంట గ్యాస్, పెట్రోల్, డీసెల్ కొరతతో సతమత మవుతున్నాయి. భారత దేశంలో స్వల్ప వ్యవధిలోనే 4 సార్లు పెట్రోల్, డీసెల్ ధరలు పెరిగాయి. రాబోవు రోజుల్లో ఇంధన ధరలు మరింత పెరిగే అవకాశాలున్నాయి. వంటగ్యాస్‌కు కొరత లేకపోవడంతో గ్యాస్ కనెక్షన్ లేకపోయినా ఇప్పటివరకు ఎవరూ ఇబ్బంది పడలేదు. అయితే అమెరికా ఇరాన్ మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా భారత్‌లో కూడా ఎల్పీజీ కొరత ఏర్పడింది. వాణిజ్య, గృహ సంబంధిత గ్యాస్ ధరలు ఇప్పటికే పెరిగాయి. కమర్షియల్ గ్యాస్‌ధరలు భారీగా పెరగడంతో అంతిమంగా సామాన్య వినియోగదారులపై భారీగా భారంపెరిగింది. ఇంధన కొరతవలన నిత్యావసర వస్తువుల తోపాటు వ్యవసాయరంగం మీద కూడా పెనుభారం పడింది. సామాన్య ప్రజలు పెరిగిన ధరలను మోయలేకపోతున్నారు. ఇంధన సంక్షోభంతో పలువురు ఉపాధి కోల్పోతున్నారు. ఇతరదేశాలతో పోల్చిచూస్తే భారత్ కొంతవరకు ఆర్థికంగా సుస్థిరంగానే ఉందని చెప్పవచ్చు.ఇరాన్,అమెరికాల మధ్య యుద్ధ విరమణకు సంబంధించి, రాజీకుదరకపోతే, యుద్ధంఇలాగే కొనసాగితే భారత్‌కూడా సమీప భవిష్యత్తులో తీవ్రమైన ఆర్థిక సంక్షోభం ఎదుర్కోక తప్పదు.ప్రపంచం ఎదుర్కొంటున్న ఇంధన సంక్షోభం సమసిపోవాలంటే యుద్ధ విరమణ చర్యలు వేగ వంతం చేయాలి. స్ట్రయిట్ ఆఫ్ హోర్ముజ్‌ను ఎలాంటి షర తులు లేకుండా ఇరాన్ పునః ప్రారంభించాలి.హోర్ముజ్‌గుండా పయనించే నౌకలపై టోల్ విధించి,తద్వారా ధ్వంసమైన ఇరాన్‌ను పునర్నిర్మాణ దిశగా నడిపించాలనే ఇరాన్ ప్రతిపాదనకు అమెరికా అంగీకరించబోదు.అంతర్జాతీయ చట్టాల ననుసరించి స్వేచ్ఛగానౌకలు హోర్ముజ్ గుండా ప్రయాణం చేయాలి. హోర్ముజ్‌పై ఇరాన్ తన అధికారాన్ని చెలాయిస్తున్నది. తమ అనుమతి లేకుండా స్ట్రయిట్ ఆఫ్‌హోర్ముజ్ గుండా ఎలాంటి నౌకలు ప్రయాణించినా, పేల్చి వేస్తామని, అమెరికా ఈ విషయంలో వెనక్కి తగ్గకపోతే హోర్ముజ్ జల సంధి క్రింద అమర్చిన సీమైన్స్‌తో తగిన బుద్ధి చెబుతామని ఇరాన్‌కుచెందిన ఐఆర్జీసీ చేసిన ప్రకటనతో అమెరికా నావికా దళం ఇందుకు ప్రతిగా ఇరాన్ నౌకాశ్రయాలను దిగ్బంధించి, ప్రపంచాన్ని తీవ్ర ఇంధన సంక్షోభంలో ముంచె త్తింది. గల్ఫ్‌దేశాల్లో చమురు నిల్వలు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రస్తుత పరిస్థితులు ఇలాగే కొనసాగితే చమురు వెలికితీతను ఆపక తప్పదు.చమురు తవ్వకాలను నిలిపి వేస్తే, తిరిగి ప్రారంభించడంలో అనేక ఇబ్బందులు ఎదురవుతాయి. గల్ఫ్‌లో చమురు నిల్వలు పెరిగిపోతుంటే, చాలా దేశాలు చుక్క చమురు దొరక్క అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి.ఇదొక విచిత్రమైన వైపరీత్యం. యుద్ధకాంక్ష వలన తలకెక్కిన పైత్యానికి అమెరికా ఇరాన్‌ల మధ్యశాంతి ఒప్పందమే ఏకైక పరిష్కారం. యుద్ధాన్ని విరమించకపోతే ఇప్పటికే తీవ్ర ఆర్థికసంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న ప్రపంచం అల్లకల్లోలంగా మారే అవకాశముంది. ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ ప్రారంభమై 3నెలలు దాటి నాల్గవనెలలోకి ప్రవేశించినా ఇంకా పరిస్థితిలో మార్పురాలేదు. అమెరికా ఆశించినట్టుగా ఇరాన్‌లో రెజీమ్ మార్పు జరగలేదు.యుద్ధం వలన గల్ఫ్ దేశాల్లోని అమెరికా స్థావరాలు దెబ్బతిన్నాయి. అమెరికా యుద్ధ విమానాలు, క్షిపణులు ధ్వంసమయ్యాయి. యుద్ధంవలన అమెరికాకు 25బిలియన్ డాలర్ల నష్టం వాటిల్లినట్టు సమాచారం.అయితే ఈనష్టం 100బిలియన్ డాలర్లకు పైగా ఉండవచ్చని అంచనా.ఏదిఏమైనప్పటికీ ఆర్థికంగా పతనమైన అమెరికాకు ఈ యుద్ధం మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టుగామారింది.డాలర్‌వ్యవస్థ మాత్రమేఅమెరికాను కాపాడుతున్నది. చమురుతోపాటు ఇతర వాణిజ్య ఒప్పందాలు డాలర్‌తో కాకుండా ఆయా దేశాల కరెన్సీతో జరిగితే అమెరికా ఆర్థికంగా అధోగతిపాలై ఉండేది.ఇరాన్ షరతులను అమెరికా అంగీకరించలేదు. అమెరికా చెప్పినట్టు ఇరాన్‌నడుచుకోలేదు. ఇలాంటి సందిగ్ధత నెలకొన్న ప్రస్తుత పరిస్థితుల్లో హోర్ముజ్ జలసంధి ద్వారా స్వేచ్ఛవాణిజ్యం జరిగేలా ఇరాన్ అంగీకరించాలి. గల్ఫ్ దేశాలపై ఇరాన్ దాడులు చేయకుండాచూడాలి.ఇరాన్‌కు చెందిన యురేనియం నిల్వలను ఐక్యరాజ్యసమితి ఆధ్వర్యంలో నిర్వీర్యం చేయాలి. గాజాలోను, లెబనాన్‌పైన ఇజ్రాయిల్ తనదాడులకు స్వస్తి చెప్పాలి. ఈనిబంధనలను అంగీకరించేలా అమెరికా, ఇరాన్ దేశాలను ఐక్యరాజ్యసమితి, ఇతరదేశాలు ప్రయత్నం చేయాలి. ఇతరదేశాల్లో మాదిరిగానే అమెరికాలో కూడా ద్రవ్యోల్బణం పెరిగింది. నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి.విలాసవంతమైన జీవితాన్నిగడిపే అమెరికా పౌరులకు యుద్ధం శరాఘాతంలా తగిలింది.ఈ కారణంగానే ట్రంప్‌పై అమెరికా ప్రజల్లో ఆగ్రహజ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. యుద్ధం తలకుమించిన భారంగా మారిన నేపథ్యంలో ఇరాన్ షరతులను అంగీకరించలేక, రిపబ్లికన్ల వత్తిడిని అధిగమించలేక ట్రంప్ ఉక్కిరిబిక్కిరి కావడం చూస్తున్నాం. ఇలాంటి సంక్లిష్ట పరిస్థితుల నేపథ్యంలో అమెరికా కూడా అన్ని విషయాలను పక్కనబెట్టి, ఇరాన్ యురేనియం నిల్వలను తమకు అప్పగిస్తేచాలని అమెరికా కోరుకుంటున్నది. తద్వారా యుద్ధంలో తామే గెలిచామని చెప్పుకోవడానికి అవకాశం దొరుకుతుంది. అప్పుడే ట్రంప్ అహం సంతృప్తి పడుతుంది. యుద్ధ విరమణ జరుగుతుంది. ప్రపంచంలో నెలకొన్న ఆర్థికసంక్షోభం భారత్‌ను కూడా తాకింది.యుద్ధం ముగియకపోతే మన దేశానికీ కష్టాలు తప్పవు. ●



# సద్దుమణిగిన కర్ణాటక వివాదం

## రామలింగారెడ్డిని బుజ్జగించిన సిఎం డికె - రాజీనామా నిర్ణయం విరమించిన మంత్రి



**బెంగళూరు, జూన్ 6:** కర్ణాటక ప్రభుత్వంలో మంత్రివర్గ విస్తరణ తర్వాత చెలరేగిన అసమ్మతి సెగలు సద్దుమణిగాయి. శాఖల కేటాయింపుపై తీవ్ర అసంతృప్తితో తన మంత్రి పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించిన సీనియర్ నేత రామలింగారెడ్డి కొన్ని గంటల వ్యవధిలోనే తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారు. ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్వయంగా రంగంలోకి దిగి ఆయనతో జరిపిన సుదీర్ఘ చర్చలు ఫలించడంతో సమస్యకు తాత్కాలికంగా తెరపడింది. శుక్రవారం రాత్రి రాజీనామా ప్రకటనతో కలకలం రేపిన రామలింగారెడ్డిని బుజ్జగించేందుకు ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. జయనగర్‌లోని ఒక ప్రైవేట్ హోటల్‌లో అర్ధరాత్రి దాటాక రామలింగారెడ్డితో ఆయన భేటీ అయ్యారు. పార్టీకి చెందిన మరికొందరు సీనియర్ నేతల సమక్షంలో జరిగిన ఈ మంతనాల తర్వాత వివాదం సద్దుమణిగినట్లు డీకే శివకుమార్ ప్రకటించారు. శాఖల కేటాయింపునకు సంబంధించి తలెత్తిన కొన్ని సమస్యలపై కూర్చుని మాట్లాడుకున్నాం. ప్రస్తుతం వివాదం పరిష్కారమైందని ఆయన మీడియాకు స్పష్టంచేశారు. తనకు కేటాయించిన నీటిపారుదల శాఖపైనే రామలింగారెడ్డి ప్రధానంగా అభ్యంతరం వ్యక్తం చేసినట్టు డీకే తెలిపారు. ఈ సమస్యను ఎలా పరిష్కరించాలనే దానిపై స్పష్టమైన అవగాహనకు వచ్చామని పేర్కొన్నారు. రామలింగారెడ్డి, నేను 1980ల నుంచి మంచి స్నేహితులం. పార్టీలోని సీనియర్లకు సముచిత గౌరవం ఇస్తున్నాం. చిన్నచిన్న అభిప్రాయభేదాలను త్వరలోనే పరిష్కరించుకుంటామని డీకే భరోసా ఇచ్చారు. రామలింగారెడ్డి వివాదం ముగిసినప్పటికీ, కర్ణాటక మంత్రివర్గంలో అసంతృప్తి పూర్తిగా సమసిపోలేదని తెలుస్తోంది. మరో సీనియర్ మంత్రి కేహెచ్ మునియప్ప కూడా శాఖల కేటాయింపుపై తన సీనియారిటీకి తగిన ప్రాధాన్యత ఇవ్వలేదంటూ బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తంచేశారు. దాంతో కాంగ్రెస్ పార్టీలో అంతర్గత కుమ్ములాటలు ఇంకా ఉన్నాయనే చర్చ జరుగుతోంది. ఒకవైపు రామలింగారెడ్డిని శాంతింపజేసినా, మరోవైపు మునియప్ప వంటి సీనియర్ నేతల్లోని అసంతృప్తిని కాంగ్రెస్ అధిష్ఠానం ఎలా పరిష్కరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది.



## పశ్చిమాసియా సంక్షోభంపై ప్రధాని మోడీ చర్చలు

### సులభశైలి జీవనం, వాణిజ్యంపై ఆర్థిక సలహామండలి సూచనలు కోరిన ప్రధాని

**న్యూఢిల్లీ,జూన్ 6:** ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక అనిశ్చితులు నెలకొన్న వేళ భారత ప్రధాని నరేంద్ర మోడీ శనివారం ఆర్థిక సలహా మండలి(ఈఏసీ) సభ్యులతో సమావేశమయ్యారు. మన దేశ ఆర్థిక వృద్ధిని మరింత బలోపేతం చేసేందుకు అవసరమైన వ్యూహాలు, చర్యలు గురించి చర్చించారు. సామాన్య ప్రజల జీవన సౌలభ్యం, వ్యాపార నిర్వహణ సౌలభ్యాలను మెరుగుపరచడమే లక్ష్యంగా చేపట్టాల్సిన సంస్కరణలపై ఈ సమావేశంలో ప్రధానంగా చర్చించారు. ప్రస్తుతం పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత్‌పై, అలాగే ప్రపంచంపై చూపే ప్రభావంపై కూడా ఈ సమావేశంలో చర్చించారు. సులభతర జీవనశైలి, సులభశైలి వాణిజ్య నిర్వహణకు సంబంధించి సంబంధిత శాఖల నిపుణులనుంచి సలహాలు, అభిప్రాయాలు స్వీకరించారు. భారత్ ఆర్థికవృద్ధికి ఊతం ఇచ్చే అనేక అంశాలపై ఈ సమావేశంలో సమగ్రంగా చర్చించినట్లు సమాచారం. సభ్యులు కూడా పశ్చిమాసియా అనిశ్చితి భారత్‌పై ప్రభావం అన్న అంశానికి సంబంధించి తమతమ అధ్యయననివేదికలను మోడీకి వివరించారు. పశ్చిమాసియాపైనేకాకుండా భారత్, ప్రపంచదేశాలపై ఈప్రభావం అత్యధికంగా ఉంటుందన్నది నిపుణుల వాదన. భారత్ దీర్ఘకాలిక అభివృద్ధిప్రాధాన్యతాంశాలపైనే మోడీ ముఖ్యంగా సమావేశంలోప్రస్తావించారు. ప్రధాని ఆర్థిక సలహా మండలిలో ముగ్గురు శాశ్వత సభ్యులు కాగా 11 మంది తాత్కాలిక సభ్యులు ఉంటారు. ప్రధానికి స్థూల ఆర్థికవ్యవస్థ స్థితిగతులు, ఆర్థికపరమైన అంశాలపై ప్రధాని మోడీకి ఈ కమిటీ సలహాలు,సూచనలుచేస్తుంది.

## ఐదు జిల్లాల్లో భారీ వర్షాలు.. ఒకరి మృతి

**తిరువనంతపురం, జూన్ 6:** నైరుతి రుతుపవనాల రాకతో కేరళలో భారీ వర్షాలు అతలాకుతలం చేస్తున్నాయి. అనేక జిల్లాల్లో ఇండ్లు ధ్వంసం కాగా, రోడ్లు నీట మునిగాయి. భారీ వర్షాల కారణంగా ఒకరు మరణించారు. రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఈ మేరకు మలప్పురం, కోజికోడ్, వయనాడ్, కన్నూర్, కాసరగాడ్ జిల్లాలకు ఐఎండీ రెడ్ అలర్ట్ ప్రకటించింది. అలాగే, పతనంతిట్ట, కొట్టాయం, ఎర్నాకులం, ఇడుక్కి, త్రిశూర్, పాలక్కాడ్ జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రెడ్ అలర్ట్ ప్రకారం రాబోయే 24 గంటల్లో ఆయా జిల్లాల్లో 20 సెంటీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉంది. ఆరెంజ్ అలర్ట్ ప్రకారం 11 నుంచి 20 సెంటీమీటర్ల వర్షం కురిసే అవకాశం ఉంది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. పలు చోట్ల రోడ్లు నీట మునిగాయి. చాలా చోట్ల ఇండ్లు, ఇతర ఆస్తులు ధ్వంసమయ్యాయి. దీంతో చాలా జిల్లాల్లో జనజీవనం స్తంభించింది. ఒక తాత్కాలిక షెడ్‌పై చెట్టు పడటంతో అందులో నిద్రిస్తున్న 29 ఏళ్ల యువకుడు మరణించాడు. ఈ ఘటన త్రిశూర్ జిల్లాలోని మనలూర్ వద్ద జరిగింది. వర్ష ప్రభావిత ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. వరుసగా వర్షాల నేపథ్యంలో కేరళలోని పర్యాటక ప్రాంతాల్లో అధికారులు పలు ఆంక్షలు విధించారు. పర్వత ప్రాంతాల్లోకి ట్రెకింగ్ నిషేధించారు. పర్యాటకులు కొండప్రాంతాల్ని వీడిరావాలని, రాత్రి ప్రయాణాలు మానుకోవాలని సూచించారు. వయనాడ్, కోజికోడ్, కాసర్‌గాడ్ ప్రాంతాల్లో పలు ఆంక్షలు కొనసాగుతున్నాయి. నైరుతి రుతుపవనాలు దేశంలోకి ప్రవేశించాయని, అందువల్ల గోవా, కర్ణాటక, మహారాష్ట్ర, ఏపీ, తమిలనాడులో వర్షాలు కురుస్తున్నట్లు ఐఎండీ తెలిపింది.



## అన్నామలై ఉద్యమానికి భారీ మద్దతు

**24 గంటల్లోనే 14 మంది భాగస్వామ్యం**

**చెన్నై, జూన్ 6:** తమిళనాడు రాజకీయాల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర బీజేపీ మాజీ అధ్యక్షుడు, మాజీ ఐపీఎస్ అధికారి కె. అన్నామలై బీజేపీకి రాజీనామా చేసి సంచలనం సృష్టించారు. బిజెపి ఆయన రాజీనామాకు ఆమోదం తెలిపిందే. వెంటనే ఆయన "వియ్ ది లీడర్స్" పేరుతో నూతన రాజకీయ ఉద్యమానికి శ్రీకారం చుట్టారు. ఈ ఉద్యమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తోంది. ప్రారంభించిన కేవలం 24 గంటల వ్యవధిలోనే సుమారు 14 లక్షల మంది ఈ ఉద్యమంలో భాగస్వామ్యం కావడం గమనార్హం. గత కొంతకాలంగా పార్టీ రాష్ట్ర వ్యూహాల విషయంలో అధిష్ఠానంతో విభేదిస్తున్న అన్నామలై, చివరకు పార్టీని వీడాలని నిర్ణయించుకున్నారు. తన రాజీనామా లేఖను బీ జే పీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్‌కు పంపగా, ఆయన ఆమోదించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పట్ల తనకు అమితమైన గౌరవం ఉందని, అయితే పార్టీని మరింత ఇబ్బంది పెట్టడం ఇష్టం లేకనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు అన్నామలై తన లేఖలో పేర్కొన్నారు. సింగంగా గుర్తింపు పొందిన ఆయన, 2020లో సివిల్ సర్వీసెస్‌కు రాజీనామా చేసి బీజేపీలో చేరారు. రాజకీయల్లోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే, 37 ఏళ్ల వయసులో రాష్ట్ర అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి రికార్డు సృష్టించారు. వియ్ ది లీడర్స్ ఉద్యమం ద్వారా తమిళనాడులో వారసత్వ, వ్యక్తిపూజ రాజకీయాలకు స్వస్తి పలికి, సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని తీసుకురావడమే తన లక్ష్యమని ప్రకటించారు. విద్య, ఆరోగ్యం, యువతకు నాయకత్వ అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రధానంగా దృష్టి సారిస్తామని తెలిపారు. దివంగత రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం ఆశయాల స్ఫూర్తితో ఈ ఉద్యమాన్ని నిర్మిస్తామని వెల్లడించారు. అన్నామలైకి మద్దతుగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరు నాగరాజన్‌తో సహా పలువురు కీలక నేతలు కూడా బీజేపీని వీడారు. ఈ నూతన ఉద్యమం రానున్న లోక్‌సభ ఎన్నికల నాటికి పూర్తిస్థాయి రాజకీయ పార్టీగా ఆవిర్భవించే అవకాశం ఉందని చెన్నైలో రాజకీయనేతలు పేర్కొంటున్నారు.

## ఇరాన్ రాడార్ కేంద్రాలపై అమెరికా దాడి

**వాషింగ్టన్, జూన్ 6:** అమెరికా-ఇరాన్ మధ్య మరోసారి ఘర్షణలు చోటుచేసుకున్నాయి. చమురు రవాణాకు కీలకమైన హార్మూజ్ జలసంధి సమీపంలో ఇరాన్ డ్రోన్‌లు ప్రయోగించింది. దీనిపై ఆగ్రహం వ్యక్తం చేసిన అగ్రరాజ్యం.. ఇరాన్‌కు చెందిన తీరప్రాంత నిఘా రాడార్ కేంద్రాలే లక్ష్యంగా దాడులు నిర్వహించింది. హార్మూజ్‌లో నౌకల రవాణాకు ఇరాన్ డ్రోన్ దాడులు ముప్పుగా మారాయని యుఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) పేర్కొంది. అందుకే తక్షణమే స్పందించాల్సి వచ్చిందని తెలిపింది. టెహ్రాన్‌కు చెందిన నాలుగు డ్రోన్‌లను కూల్చివేశామని వెల్లడించింది. దీని తర్వాత గోరుఖ్, ఖేష్మ్ ద్వీపంలోని ఇరాన్ రాడార్ కేంద్రాలను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు పేర్కొంది. మరిన్ని దాడుల నుంచి రక్షించుకోవడానికే ఈ చర్యలు చేపట్టినట్లు సెంటకామ్ తెలిపింది. ఇరాన్ దురాక్రమణల నుంచి రక్షించుకునేందుకు తమ ప్రతిస్పందనలు కొనసాగుతాయని స్పష్టం చేసింది. ఈ సంఘర్షణను ముగించేందుకు ఇరు దేశాల మధ్య చర్చలు కొనసాగున్నప్పటికీ.. దాడులు మాత్రం ఆగడం లేదు. కువైట్ లక్ష్యంగా దాడులు.. కువైట్‌లోని అమెరికా స్థావరాలే లక్ష్యంగా ఇరాన్ క్షిపణులు, డ్రోన్‌లతో విరుచుకుపడింది. తమ గగనతలంపైకి దూసుకొచ్చే క్షిపణులు, డ్రోన్‌లను వైమానిక రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయని కువైట్ తెలిపింది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. ఆపై బహ్రెయిన్‌లో కూడా సైరన్‌లు మోగడంతో బలగాలు అప్రమత్తయ్యాయి.



## ఓడిపోయి బాధలో ఉంటే.. లేచి నిల్చుని చప్పట్లు కొట్టమన్నారు..

### మమత మేనల్లుడిపై టిఎంసి రెబల్ నేత రితబ్రత ఆరోపణలు

**కోల్‌కతా, జూన్6:** మమతా బెనర్జీ మేనల్లుడు అభిషేక్ బెనర్జీపై టిఎంసి రెబల్ నేత రితబ్రత బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. అభిషేక్ వల్లే పార్టీలో అంతర్గత తిరుగుబాటు జరిగిందని ఆరోపించారు. మమతా బెనర్జీని తాము గౌరవిస్తున్నామని, అయితే తమపై పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ పెత్తనాన్ని మాత్రం అంగీకరించబోమని స్పష్టం చేశారు. పార్టీ కోసం ఏమీ చేయకపోయినా దీదీ ఆయనకు ఉన్నత స్థానాన్ని కట్టబెట్టారని విమర్శించారు. బెంగాల్ ఎన్నికల్లో టిఎంసి ఓటమి అనంతరం మమతా బెనర్జీ కాళీఘాట్ నివాసంలో సమావేశం నిర్వహించారని రితబ్రత పేర్కొన్నారు. పార్టీ కోసం అభిషేక్ చేసిన కృషికిగాను నిలబడి చప్పట్లు కొట్టాలని సమావేశానికి హాజరైన నేతలు, కార్యకర్తలకు మమత సూచించారని రితబ్రత పేర్కొన్నారు. ఎన్నికల్లో ఓడిపోయిన బాధలో ఉన్న తమను ఈ చర్య మరింత బాధించిందని అన్నారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్యేల చేత సంతకాలు తీసుకున్నారని హాజరు కాని వారి పేర్లను అధికారిక రికార్డుల్లో రాసుకున్నారని ఆరోపించారు.

టిఎంసిలో అవినీతి బాగా పెరిగిపోయిందని దానిని ప్రక్షాళించాల్సిన సమయం వచ్చిందని అన్నారు. ప్రస్తుతం 61 మంది ఎమ్మెల్యేలు తమతో ఉన్నారని, రాబోయే రోజుల్లో మరికొంతమంది తమతో పాటు కలిసే అవకాశం ఉందన్నారు.కాగా టిఎంసి పార్టీలోని చాలా మంది నాయకులు అభిషేక్ బెనర్జీ పనితీరుపై తీవ్ర ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తోంది.

శుభేందు అధికారి సహా పలు నేతలు పార్టీని వీడి వెళ్లడానికి కూడా అభిషేక్ వైఖరే కారణమన్న ఆరోపణలూ ఉన్నాయి. మమత కష్టపడి క్షేత్రస్థాయి నుంచి పార్టీని నిర్మిస్తే అభిషేక్ తృణమూల్‌ను ఐపాక్ లాంటి కార్పొరేట్ కంపెనీల చేతుల్లో పెట్టారని పలువురు నేతలు బహిరంగంగానే విమర్శలు చేశారు.

పార్టీ ప్రస్తుత సంక్షోభానికి ప్రధాన కారణం ఆయనేనని నిందిస్తున్నారు.

ఈ నేపథ్యంలో మేనల్లుడి విషయంలో దీదీ ఎలాంటి నిర్ణయం తీసుకోనున్నారన్నది ఆసక్తికరంగా మారింది.



## ఆస్ట్రేలియాలోలక్షకు పైగా బొద్దింకలు స్వాధీనం!

**న్యూసౌత్‌వేల్స్, జూన్ 6:** ఆస్ట్రేలియాలో నిర్వహించిన ఒక భారీ ఆపరేషన్‌లో లక్షకు పైగా అక్రమ బొద్దింకలను స్వాధీనం చేసుకున్నారు. దేశంలోకి దిగుమతి చేసుకోవడం లేదా పెంచడంపై నిషేధం ఉన్న ఈ బొద్దింకలను ఒకే బ్రీడర్ నుంచి పట్టుకోవడం సంచలనం సృష్టిస్తోంది. దేశ చరిత్రలో వెన్నెముక లేని జీవులకు సంబంధించి ఇదే అతిపెద్ద ఆపరేషన్ అధికారులు వెల్లడించారు. న్యూసౌత్ వేల్స్ రాష్ట్రంలోని బాథర్స్ నగరంలో మే నెలలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఒక కమర్షియల్ బ్రీడర్ వద్ద జరిపిన సోదాల్లో మడగాస్కర్ హిస్సింగ్, దూబియా జాతులకు చెందిన లక్షకు పైగా బొద్దింకలను గుర్తించినట్లు ఆస్ట్రేలియా పర్యావరణ విభాగం తెలిపింది. వీటి విలువ సుమారు రెండులక్షల ఆస్ట్రేలియన్ డాలర్లు (రూ. 1.35 కోట్లు) ఉంటుందని అంచనా. ఈ మడగాస్కర్ బొద్దింకలు ప్రపంచంలోనే అతిపెద్ద జాతులలో ఒకటి. ఇవి 5 నుంచి 8 సెంటీమీటర్ల పొడవు ఉంటాయి. సాధారణ ఆస్ట్రేలియన్ బొద్దింకల కన్నా ఇవి చాలా పెద్దవి. స్థానికంగా పాములను పట్టే స్టెఫానీ లెస్సర్ మాట్లాడుతూ, పెంపుడు సరీసృపాలకు తక్కువ ఖర్చుతో కూడిన ఆహారం అందించేందుకు ఈ పెద్ద బొద్దింకలను అమ్ముతున్నారని అభిప్రాయపడ్డారు. ఆస్ట్రేలియాలో కఠినమైన బయోసెక్యూరిటీ నిబంధనలు అమల్లో ఉన్నాయి. దేశీయ వృక్ష, జంతుజాలాన్ని కాపాడేందుకు ఇలాంటి విదేశీ జీవులను పెంచడం, అమ్మడం చట్టవిరుద్ధం. విదేశీ బొద్దింకలు పర్యావరణానికి ప్రమాదకరం కావచ్చని, స్థానిక జీవవైవిధ్యానికి హాని కలిగించడంతో పాటు వ్యాధులను వ్యాప్తి చేసే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరించారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## ఎడారిలో ఘోరం.. నీరు దొరకక 49 మంది మృత్యువాత



**నియామెయి, జూన్ 6:** పశ్చిమాఫ్రికాలో అత్యంత విషాదకర ఘటన చోటుచేసుకుంది. సహారా ఎడాదిలో తాగేందుకు నీరు దొరక్క దాహంతో 49 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు ఆగిపోవడంతో వీరంతా కొన్ని రోజుల పాటు ఎడారిలో నిలిచిపోయినట్లు అధికారులు తెలిపారు. నైజర్ దేశంలో ఈ దిగ్భ్రాంతికర ఘటన చోటుచేసుకుంది. నైజర్‌కు చెందిన కొంతమంది తమ బంధువులతో పండుగ చేసుకునేందుకు పక్కనే ఉన్న మాలి దేశానికి ట్రక్కులో బయల్దేరారు. ఆ వేడుక ముగించుకొని తిరిగివస్తుండగా.. వీరు ప్రయాణిస్తున్న ట్రక్కు అసమాకా అనే సరిహద్దు ప్రాంతానికి 80 కిలోమీటర్ల దూరంలో ఆగిపోయింది. అయితే, ఈ ప్రాంతం నిర్మానుష్యంగా ఉండటంతో సాయం చేసేవారు దొరకలేదు. డ్రైవర్‌తోపాటు అందులోని ప్రయాణికులు ట్రక్కును మరమ్మతు చేసేందుకు ప్రయత్నించినా ఫలించలేదు. దీంతో వారంతా కొన్ని రోజులపాటు ఎడారిలోనే ఉండాల్సి వచ్చింది. అప్పటికే వారి వద్ద నీటి నిల్వలు నిండుకున్నాయి. ఎడారిలో నీటి జాడ లేకపోవడంతో వారు దాహంతో అల్లాడిపోయారు. చివరకు ఇద్దరు వ్యక్తులు దాదాపు 50 కిలోమీటర్లకు పైగా కాలినడకన వెళ్లి నీరు తాగి అక్కడి నుంచి అసమాకా పట్టణానికి చేరుకున్నారు. అక్కడ అధికారులను కలిసి విషయం చెప్పారు. అప్రమత్తమైన అధికారులు ఘటనా స్థలానికి చేరుకోగా.. హృదయ విదారక దృశ్యాలు కన్పించాయి. ట్రక్కు చుట్టూ డజన్ల కొద్దీ మృతదేహాలు కన్పించాయని అధికారులు తెలిపారు.

విపరీతమైన వేడి, ఉక్కపోత, నీరు లేక 49 మంది ప్రాణాలు కోల్పోయినట్లు వెల్లడించారు. అయితే, ట్రక్కు ఆగిపోవడానికి కారణమేంటీ, వీరు ఎడారిలో ఎన్ని రోజులు చిక్కుకుపోయారన్న దానిపై స్పష్టం లేదు. సాధారణంగా ఈ ఎడారి జోన్ మీదుగా పౌరులు రాకపోకలు సాగించడం చాలా అరుదని స్థానిక అధికారులు వెల్లడించారు. ఎక్కువ ఆఫ్రికా దేశాల నుంచి యూరప్‌కు వలస వెళ్లేవారు ఈ మార్గాన్ని ఆశ్రయిస్తారని తెలిపారు. గతంలోనూ అనేకమంది ఇసుక వేడి, దాహం, ఆకలితో ఈ మార్గంలో ప్రాణాలు విడిచినట్లు గుర్తు చేసుకున్నారు.

## సమితిలో మళ్లీ జమ్ముకాశ్మీర్ ప్రస్తావన తెచ్చిన పాక్



**న్యూయార్కు, జూన్ 6:** పాకిస్థాన్ ప్రతినిధి అసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ కశ్మీర్ అంశాన్ని ప్రస్తావించగా ఐక్యరాజ్యసమితి లో భారత శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని తీవ్రంగా స్పందించారు. జమ్ముకశ్మీర్‌కేంద్రపాలిత ప్రాంత భాగం భారత్‌లో అంతర్భాగమని, ఎప్పటికీ విడదీయలేనిదని అన్నారు. దీనికి విరుద్ధంగా చేసే వాదనలకు చారిత్రక ఆధారాలు లేవని చెప్పారు. పాకిస్థాన్ చేస్తున్న నిరాధార వాదనలు ఈ వాస్తవాన్ని మార్చలేవని అన్నారు.

ఐక్యరాజ్యసమితి వేదికలను పాకిస్థాన్ తన రాజకీయ ప్రయోజనాల కోసం దుర్వినియోగం చేస్తోందని విమర్శించారు.

## సంక్షిప్తంగా..

### ట్రాక్టర్ ట్రాలీని ఢీకొన్న లారీ: 9 మంది మృతి



**చండీగఢ్, జూన్ 6:** మరణించిన వృద్ధురాలి అంత్యక్రియలకు హాజరైన 28 మంది ట్రాక్టర్ ట్రాలీలో తిరుగుప్రయాణమయ్యారు. ఆ ట్రాక్టర్ ట్రాలీని ఒక లారీ ఢీకొట్టగా 9 మంది మరణించారు. ఈ ప్రమాదంలో 15 మంది గాయపడ్డారు. పంజాబ్‌లోని ఫిరోజ్‌పూర్ జిల్లాలో ఈ దుర్ఘటన జరిగింది. జలాలాబాద్‌కు చెందిన ఒక వృద్ధురాలు మరణించడంతో ఆమె కుటుంబసభ్యులు, బంధువులతో సహా సుమారు 28 మంది అంత్యక్రియల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత ట్రాక్టర్ ట్రాలీలో తిరుగుపయనమయ్యారు. కాగా, శనివారం తెల్లవారుజామున ఫిరోజ్‌పూర్-ఫాజిల్కా రహదారిపై ఆ ట్రాక్టర్ ట్రాలీని ఒక లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ముగ్గురు పురుషులు, ఒక మహిళసహా నలుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. చికిత్స పొందుతూ మరో ఐదుగురు చనిపోయారు. మరోవైపు గాయపడిన మరికొందరు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. తీవ్రంగా గాయపడిన కొందరిని మెరుగైన చికిత్స కోసం ఫరీద్‌కోట్‌లోని ప్రత్యేక వైద్య కేంద్రానికి తరలించారు.

### చెస్ ప్లేయర్ ప్రజ్ఞానందకు ప్రధాని మోడీ అభినందనలు



**న్యూఢిల్లీ, జూన్ 6:** ప్రతిష్టాత్మక నార్వే చెస్ టోర్నీ టైటిల్‌ను గెలిచిన తొలి భారత ప్లేయర్‌గా 20 ఏళ్ల ప్రజ్ఞానంద ఘనత సాధించడంపై ప్రధాని నరేంద్ర మోడీ హర్షం వ్యక్తం చేశారు. అతడి ప్రతిభకు ఇదో కీలక మైలురాయి అంటూ ప్రశంసించారు. ప్రజ్ఞానంద భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఉప రాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ సైతం యువ గ్రాండ్ మాస్టర్‌ను అభినందించారు. ఈ అద్భుతమైన విజయం అతని అసాధారణ ప్రతిభకు, అచంచలమైన అంకితభావానికి, ఏళ్ల తరబడి చేసిన కృషికి నిదర్శనమన్నారు. ప్రపంచ వేదికపై అత్యుత్తమమైన ప్రదర్శనతో దేశం గర్వపడేలా చేశాడని ప్రశంసించారు.

### వంటమనిషి నిర్లక్ష్యం వల్లే ఢిల్లీ హోటల్లో అగ్నిప్రమాదం



**న్యూఢిల్లీ, జూన్6:** దేశ రాజధాని ఢిల్లీలో స్టే బెడ్ అండ్ బ్రేక్‌ఫాస్ట్ హోటల్‌లో జరిగిన అగ్ని ప్రమాదంలో 21 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై అధికారులు దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ క్రమంలోనే హోటల్‌లో పనిచేస్తున్న కుక్ కేశవ్‌నేగిని తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. ఈ క్రమంలోనే హోటల్‌లో పనిచేస్తున్న కుక్ కేశవ్‌నేగిని తాజాగా పోలీసులు అరెస్టు చేశారు. వంట మనిషి నిర్లక్ష్యం వల్లే అగ్నిప్రమాదం సంభవించిందని తెలుస్తోంది. వంటగదిలో ఎలక్ట్రిక్ స్టవ్ ఆన్ చేయగానే అది పేలిపోయిందని కుక్ మీడియాతో పేర్కొన్నారు. ఆ తర్వాత హోటల్ మెయిన్ పవర్‌ను ఆఫ్ చేసి తనను తాను రక్షించుకునేందుకు బయటకు పరుగులు తీసినట్లు వెల్లడించాడు.

### లాలూప్రసాద్‌యాదవ్ భద్రత కుదింపు!



**పాట్నా,జూన్ 6:** బీహార్ రాజకీయాల్లో ఒక్కసారిగా తీవ్ర సంచలనం చోటుచేసుకుంది. ఆర్జేడీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్, ఆయన భార్య, మాజీ ముఖ్యమంత్రి రబ్రీ దేవిలకు ఇన్నాళ్లూ ఉన్న అత్యున్నత జడ్‌ప్లస్ కేటగిరీ భద్రతను బీజేపీ నేతృత్వంలోని బీహార్ ప్రభుత్వం ఉపసంహరించుకుంది. దీని స్థానంలో బీహార్ స్పెషల్ ఆర్మ్‌డ్ పోలీస్ సిబ్బందిని కేటాయించింది. లాలూ కుటుంబం ఈ నిర్ణయాన్ని తీవ్రంగా నిరసించింది. తమ నివాసానికి వచ్చిన కొత్త భద్రతా సిబ్బందిని వారు లోపలికి రానివ్వకుండా వెనక్కి పంపేశారు. భద్రత ఉపసంహరణతో పాట్నాలోని లాలూ యాదవ్ నివాసం (10, సర్క్యులర్ రోడ్) వద్ద నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆర్జేడీ నేతలు, కార్యకర్తలు చేతుల్లో కర్రలు పట్టుకుని లాలూ నివాసానికి స్వయంగా కాపలా కాస్తున్నారు.

## అమెరికా ఉన్నతాధికారులపై ఇజ్రాయెల్ నిఘా!

### పెంటగాన్ అంతర్గత సర్క్యులర్ జారీ



**న్యూయార్కు, జూన్ 6:** అమెరికా రక్షణ విభాగం నిఘా సంస్థ అంతర్గతంగా ఒక హెచ్చరిక నోటీసును జారీ చేసింది. ఇజ్రాయెల్ తమ దేశ ఉన్నతాధికారులపై నిఘా వేసిందన్నది దాని సారాంశం. పశ్చిమాసియా వివాదాలపై అధ్యక్షుడు ట్రంప్ ప్రభుత్వం తీసుకునే అంతర్గత నిర్ణయాలను దొంగిలించడానికి ఇజ్రాయెల్ ప్రయత్నిస్తోందని పెంటగాన్ అనుమానిస్తోంది. ఈక్రమంలో ఇజ్రాయెల్ పర్యటనకు వెళ్లే యూఎస్ అధికారులకు నిబంధనలను కఠినతరం చేశారు. ఉన్నత స్థాయి చర్చల కోసం వెళ్లేవాళ్లు సాధారణ ఫోన్లకు బదులుగా బర్నర్ ఫోన్లు, తాత్కాలిక కంప్యూటర్లను మాత్రమే వాడనున్నారు. హోటల్ గదుల్లో ఎలాంటి సున్నితమైన విషయాలను మాట్లాడొద్దని సూచించారు. ఇజ్రాయెల్ నిఘా సంస్థలు సమాచారాన్ని సేకరించడంలో చాలా దూకుడుగా వ్యవహరిస్తాయని ఇప్పటికే పేరుంది. అమెరికా, ఇజ్రాయెల్ మధ్య ఇరాన్ యుద్ధంపై వస్తున్న విభేదాలే ఈ తాజా వివాదానికి కారణం. ఇటీవల ఇరాన్‌తో కుదిరిన కాల్పుల విరమణ తర్వాత ట్రంప్ దౌత్యపరమైన చర్చలు జరుపుతున్నారు. కానీ ఇరాన్‌పై మళ్లీ సైనిక దాడులు చేయాలని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు పట్టుబడుతున్నారు. ఇటీవల వీరిద్దరి మధ్య జరిగిన ఓ ఫోన్ సంభాషణలో ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారని, నెతన్యాహును పిచ్చివాడు అని సంబోధించారని అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అయితే ఈ గూఢచర్య ఆరోపణలను వాషింగ్టన్‌లోని ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం తోసిపుచ్చింది. తమపై వస్తున్న వార్తలు పూర్తిగా అవాస్తవమని వివరించింది. ఇజ్రాయెల్ ఎప్పుడూ అమెరికా ప్రభుత్వ అధికారులపై నిఘా పెట్టదని, తమ శత్రువులపై మాత్రమే నిఘా ఉంచుతుందని పేర్కొంది. అటు వైట్ హౌస్ కూడా ఈ వార్తలను అధికారికంగా ఖండించింది. అయినప్పటికీ ఇరుదేశాల మధ్య అంతర్గతంగా నమ్మకం దెబ్బ తినే ప్రమాదం ఉందంటున్నారు.






















## "బడి పిలుస్తోంది"లో అడ్మిషన్లు ఇచ్చిన గంటా



**విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త**

కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా విద్యా బోధన చేస్తున్న ప్రభుత్వ స్కూల్స్ లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. జీవీఎంసీ 5 వ వార్డు సాయిరాం కాలనీ ప్రభుత్వ స్కూల్ లో "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో శనివారం పాల్గొని విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. భీమిలి నియోజకవర్గంలో ప్రభుత్వ స్కూల్స్ లో 100 శాతం అడ్మిషన్లు సాధించాలన్నారు. చంద్రంపాలెం హైస్కూల్లో టెన్త్ క్లాస్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా గంటా అభినందించారు. కార్యక్రమంలో డీఈఓ ప్రేమ్ కుమార్, ఆర్.జె.డి. భాస్కర్, ఎంఈఓ రవీంద్ర, చంద్రంపాలెం హెడ్ మాస్టర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 'గ్రేటర్' సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు

**విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త**



జీవీఎంసీ ఆధ్వర్యంలో గత నెల 24వ తేదీ నుంచి నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు శనివారం రేసపువానిపాలెం లోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా జీవీఎంసీ నిర్వహించిన సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణల్లో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని పేర్కొంటూ ప్రతిరోజూ పిల్లల ను క్యాంప్‌కు తీసుకువచ్చి, వారికి అవసరమైన సహ కారం అందించిన తల్లిదండ్రు లను ప్రత్యేకంగా అభినందించారు. క్యాంప్‌లో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఏపీడి పుణ్యవతి, ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ సూర్య నారాయణ, ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ఉషాశ్రీ, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్, రాంబాబు, జామి శ్రీనివాస్,అరుణ్ బాబు పాల్గొన్నారు.

## శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అమలు పరచాలి

### అక్షరాస్యత-సంఖ్యాభావన శిక్షణను పరిశీలించిన డిప్యూటీ డీఈఓ

**ఆనందపురం, జూన్ 6, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో సమర్థ వంతంగా అమలు చేసి విద్యార్థుల చదువు, సంఖ్యాజ్ఞాన నైపుణ్యాల అభివృద్ధికి కృషి చేయాలనిజిల్లా ఉప విద్యాశాఖాధికారి (డిప్యూటీ డీఈఓ) ఎ.సోమేశ్వరరావు సూచించారు. ఆనందపురంలో నిర్వహిస్తున్న "అక్షరా స్యత, సంఖ్యాభావన" అంశంపై మూడవ రోజు శిక్షణా కార్యక్రమాన్ని సోమే శ్వరరావు శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు ఆటపాటలతో కూడిన బోధన అందించడంలో ఈ శిక్షణ ఉపయోగకరమని తెలిపారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల చదువు, సంఖ్యాజ్ఞాన నైపుణ్యాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న వివిధ కృత్యాలను పరిశీలించిన ఆయన, వారి చురుకుదనాన్ని అభినందిస్తూ మరింత ఉత్తేజంగా పనిచేయాలని ప్రోత్సహించారు. కోర్సు డైరెక్టర్, మండల విద్యాశాఖాధికారి కె.గంగరాజు, కేంద్ర పరిశీలన అధికారి, గంధవరం ప్రధానోపాధ్యాయులు మురళీ మోహన్ పట్నాయక్, ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కామే శ్వరరావు, డైట్ అధ్యాపకులు, కేఆర్‌పీలు, డీఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆటల్లో భారత్ ముందంజ.. భారత క్రీడాకారులకు వెన్నా శ్రీరామమూర్తి అభినందనలు

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

అంతర్జాతీయ క్రీడా వేదికలపై భారత క్రీడాకారులు వరుస విజయాలతో దేశ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి పేర్కొన్నారు. వివిధ క్రీడా విభాగాల్లో భారత యువత కనబరుస్తున్న ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోందని ఆయన అన్నారు. పురుషుల అండర్-18 ఆసియా కప్ హాకీ టోర్నమెంట్ సెమీఫైనల్లో భారత జట్టు 5-3 తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరుకోవడం దేశ క్రీడా చరిత్రలో మరో గర్వకారణమని తెలిపారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై ఒత్తిడిని అధిగమించి భారత యువ హాకీ జట్టు ప్రదర్శించిన ఆటతీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా నార్వే చెస్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద్ ప్రపంచ ఛాంపియన్ గుకేష్‌ను ఓడించి టైటిల్ పోరులో నిలవడం భారత మేధో సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. ప్రపంచ చెస్ రంగంలో భారత యువ ఆటగాళ్లు ఆధిపత్యం చాటడం దేశ యువతకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్-2026లో భారత క్రీడాకారులు 6 పతకాలు, అందులో 5 స్వర్ణ పతకాలు సాధించడం విశేష విజయమని కొనియాడారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్య వారసత్వమని, ఆ రంగంలో భారత క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు. క్రీడల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో చేపడుతున్న కార్యక్రమాలు యువ క్రీడాకారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయని వెన్నా శ్రీరామమూర్తి పేర్కొన్నారు.
















































# నర్సీపట్నంలో ఘనంగా ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

**నర్సీపట్నం అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పీకర్ అయ్యన్నపాత్రుడు స్పష్టీకరణ -రెండు సంవత్సరాలలో నర్సీపట్నం మున్సిపాలిటీ 242 కోట్ల 66 లక్షల రూపాయలతో అభివృద్ధి**

విశాఖపట్నం-ప్రభాతవార్త

నర్సీపట్నం 23వ వార్డు పాత బస్టాండ్ వద్ద స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం శనివారం ఘనంగా జరిగింది. నర్సీపట్నం టీడీపీ టౌన్ యూత్ ప్రెసిడెంట్ కటారి తాతబాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ విగ్రహాన్ని రాష్ట్ర శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు, ఆయన సతీమణి చింతకాయల పద్మావతి తమ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఎన్టీఆర్‌తో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. కేవలం 25 ఏళ్ల వయసులో, ఎలాంటి రాజకీయ నేపథ్యం లేని తనకు ఎన్టీఆర్ ఎమ్మెల్యేగా పోటీ చేసే అవకాశం ఇచ్చారని, పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే ముఖ్యమంత్రి అయిన ఘనత ఆయనకే దక్కుతుందని కొనియాడారు. సినిమా రంగంతో పాటు రాజకీయాల్లోనూ విశేషంగా రాణించిన ఏకైక నాయకుడు ఎన్టీ రామారావు అని, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, చదువు, ఉద్యోగాల్లో 35 శాతం రిజర్వేషన్లు కల్పించడంతో పాటు పేదలకు రెండు రూపాయలకే కిలో బియ్యం అందించిన మహనీయుడిగా ఆయన చరిత్రలో నిలిచిపోయారని ప్రశంసించారు. ఇప్పటికీ ఆయనను ప్రజలు దేవుడిలా కొలుస్తూ విగ్రహాలు పెట్టుకోవడం ఆయన గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. నర్సీపట్నం అభివృద్ధిపై తనకున్న చిత్తశుద్ధిని స్పీకర్ అయ్యన్నపాత్రుడు ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు. గత ఎన్నికల్లో మున్సిపాలిటీని కోల్పోయినా, నర్సీపట్నం అభివృద్ధికి తాను నిరంతరం కృషి చేశానని తెలిపారు. ఎమ్మెల్యేగా, మంత్రిగా, స్పీకర్‌గా తనకున్న అనుభవంతో గత రెండేళ్లలో నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో 319 పనుల కోసం 242 కోట్ల 66 లక్షల రూపాయల నిధులు తీసుకువచ్చినట్లు వెల్లడించారు. తాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం కోసం 185 కోట్ల రూపాయలతో జలాలను తరలించే ప్రాజెక్టును చేపట్టామని వివరించారు. అలాగే, స్థానిక ఆసుపత్రి అభివృద్ధికి 2 కోట్ల 63 లక్షల రూపాయలు వెచ్చించినట్లు తెలిపారు. రానున్న రోజుల్లో మున్సిపాలిటీలో వార్డుల సంఖ్యను 28 నుంచి 40కి పెంచుతామని, దీనివల్ల ప్రతి వార్డుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి మరింత అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. తనకు రాజకీయ భవిష్యత్తునిచ్చిన నర్సీపట్నం ప్రజల రుణం తీర్చుకునేందుకు తన శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రత్యేకించి 23వ వార్డు అభివృద్ధిపై ఆయన మాట్లాడుతూ, ఈ వార్డులో ఆరు పనుల కోసం 90 లక్షల రూపాయలు మంజూరు చేసినట్లు ప్రకటించారు. ఇందులో ప్రధానంగా కాలువ పక్కన రోడ్డు, సాయిబాబా గుడి వద్ద డ్రైనేజీ కాలువ నిర్మాణం వంటి పనులు ఉన్నాయని, వీటన్నింటినీ త్వరలోనే పూర్తి చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. మిగిలిన పనులకు కూడా నిధులు మంజూరు చేసి వార్డును అన్ని విధాలా అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, పట్టణ టీడీపీ ప్రధాన కార్యదర్శి లాలం మురళీకృష్ణ, రాజేష్, మున్సిపాలిటీ టీడీపీ నాయకులు, మహిళలు, కార్యకర్తలు మరియు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కష్టానికి కిరీటం..




**రాజ్యసభకు చింతకాయల విజయ్ -అధికారికంగా ప్రకటించిన టీడీపీ అధినాయకత్వం -అహర్నిశల శ్రమకు గుర్తింపు.. -విధేయత, కృషికి పెద్దపీటే**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

తెలుగుదేశం పార్టీ నుంచి రాజ్యసభ సభ్యులుగా ఎంపికైన ముగ్గురు అభ్యర్థుల్లో చింతకాయల విజయ్‌కు చోటు దక్కడం పార్టీ శ్రేణుల్లో హర్షాతిరేకాలకు కారణమైంది. పార్టీ కోసం ఎన్నో సంవత్సరాలుగా నిస్వార్థంగా, అంకితభావంతో పనిచేస్తూ వచ్చిన స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు తనయుడు విజయ్‌కు రాజ్యసభ సభ్యత్వం రూపంలో సముచిత గుర్తింపు లభించనుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాజకీయాల్లో పదవుల కోసం కాకుండా పార్టీ బలోపేతం కోసం పనిచేసే నాయకులు అరుదుగా కనిపించే ఈ రోజుల్లో, చింతకాయల విజయ్ తన కృషి, విధేయత, క్రమశిక్షణతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ నుంచి సంస్థాగత వ్యవహారాల వరకు నాయకత్వం అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ విశ్వాసాన్ని సంపాదించారు. ముఖ్యంగా పార్టీ క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న సమయంలోనూ వెనక్కి తగ్గకుండా, కార్యకర్తలకు అండగా నిలుస్తూ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమించారు. అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పార్టీ జెండాను భుజాన వేసుకుని పనిచేసిన నాయకుడిగా విజయ్ గుర్తింపు పొందారు. అందుకే రాజ్యసభ అభ్యర్థుల ఎంపికలో ఆయన పేరు చోటు చేసుకోవడం సహజ పరిణామంగా రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన వారిని మరవబోమనే సందేశాన్ని టీడీపీ అధినాయకత్వం మరోసారి స్పష్టం చేసిందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. చింతకాయల విజయ్ ఎంపికతో కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు ప్రోత్సాహం లభించినట్లైందని భావిస్తున్నారు. శ్రమ, నిబద్ధత, విశ్వాసానికి పార్టీ ఎప్పుడూ విలువ ఇస్తుందనే విషయాన్ని ఈ నిర్ణయం రుజువు చేసిందని పేర్కొంటున్నారు.

రాజ్యసభ వేదికపై రాష్ట్ర ప్రయోజనాలను సమర్థంగా వినిపించే అవకాశం విజయ్‌కు లభించడంతో పాటు, ఇది ఆయన రాజకీయ జీవితంలో మరో కీలక మైలురాయిగా నిలవనుంది. పార్టీ కోసం చేసిన సేవలకు లభించిన గౌరవంగా ఈ ఎంపికను టీడీపీ శ్రేణులు అభివర్ణిస్తున్నాయి.



టీడీపీ అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు నుంచి రాజ్యసభ ఎన్నికలకు సంబంధించిన బి-ఫార్మ్‌ను అందుకుంటున్న చింతకాయల విజయ్ (విశాఖపట్నం-ప్రభాతవార్త)

# విశాఖ-అరకు విస్టాడోమ్ రైలుకు అరుదైన గౌరవం



విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి మరో అరుదైన జాతీయ స్థాయి గుర్తింపు లభించింది. ప్రముఖ మీడియా సంస్థ 'ఇండియా టుడే' నిర్వహించిన నేషనల్ టూరిజం సర్వేలో విశాఖపట్నం-అరకు విస్టాడోమ్ రైలు ప్రయాణం దేశంలోనే అత్యుత్తమ రైలు మార్గంగా ఎంపికైంది. "ఇండియన్ రూట్స్" ఎడిటర్స్ ఛాయిస్ విభాగంలో ఈ రూట్‌కు అగ్రస్థానం దక్కడం రాష్ట్ర పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహంగా ఉంది. ఈ ప్రతిష్టాత్మక అవార్డులను జూన్ 15న గోవాలో నిర్వహించనున్న 'ఇండియా టుడేటూరిజం సమ్మిట్ అండ్ అవార్డ్స్-2026' కార్యక్రమంలో ప్రదానం చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ తరఫున అవార్డును స్వీకరించవలసిందిగా రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు ఇండియా టుడే సంస్థ అధికారిక ఆహ్వానం పంపింది.






# విజయనగర అభివృద్ధికి రూ.10 కోట్లు..

## 100 పనులకు శ్రీకారం



విజయనగరం, జూన్ 6, ప్రభాతవార్త

విజయనగరం మున్సిపాలిటీ పరిధిలో రహదారులు, కాలువలు, కల్వర్టులు, విద్యుత్ దీప స్తంభాల ఏర్పాటు తదితర 100 అభివృద్ధి పనుల కోసం వీఎంఆర్‌డీఏ రూ.10 కోట్ల నిధులు కేటాయించింది. రైతు బజార్ కూడలి వద్ద ఈ పనులకు వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ శంకుస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని చైర్మన్ తెలిపారు. భోగాపురం విమానాశ్రయానికి అనుసంధానంగా రహదారి నిర్మాణాలు చేపడుతున్నట్లు కమిషనర్ వెల్లడించారు. అనంతరం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గాంధీ పార్క్‌లో మొక్కలు నాటారు.









# అరుదైన వ్యాధితో బాధపడుతున్న చిన్నారి పట్ల మానవత్వం చాటిన వీఎంఆర్డీఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్



**చైర్మన్‌తో పాటు, వీఎంఆర్డీఏ ఉద్యోగుల ఒక రోజు బేసిక్ వేతనం అందజేత**

విశాఖపట్నం- ప్రభాతవార్త

విజయనగరంకి చెందిన బాలుడు బేబీ కృష్ణ (2 నెలలు) ఎస్ఎం ఎ టైప్-2 అనే అరుదైన వ్యాధితో బాధపడుతూ బెంగుళూరులో చికిత్స పొందుతున్న చిన్నారి చికిత్స నిమిత్తం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో తమవంతు బాధ్యతగా విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ తన ఒక నెల వేతనం 1లక్ష రూపాయలు, విఎంఆర్‌డిఏ ఉద్యోగులు తమ ఒక రోజు బేసిక్ వేతనం రూ.1.28 లక్షలు (మొత్తం రూ.2.28 లక్షలు) విజయనగరంలో జరిగిన కార్యక్రమంలో చిన్నారి తాతయ్య దుర్గా రామచంద్రరావు, అమ్మమ్మ సత్య కుమారిలకు చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రో పాలిటన్ కమిషనర్ ఎన్.తేజ్‌భరత్ కలిసి విజయ నగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు సమక్షంలో స్వయంగా అందజేశారు. చిన్నారి కృష్ణకి మెరుగైన చికిత్స అందించాలని సూచిం చారు. నిత్యం విధుల నిర్వహణలో బిజీగా ఉండే విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్, తేజ్ భరత్ ఇతర విఎం ఆర్‌డిఏ ఉద్యోగులు కూడా చిన్నారి కృష్ణ ఆరోగ్యం కోసం సామాజిక మాధ్య మాల ద్వారా తెలుసుకున్న దరిమిలా వైద్యం కోసం స్పందించిన తీరు అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచిందని స్థానిక శాసన సభ్యురాలు అదితి గజపతి రాజు కొనియాడారు.







# విద్యుత్ షాక్‌తో యువకుడి దుర్మరణం

## మద్యం మైకంలో ప్రమాదం-మల్కాపురం రెడ్డి వీధిలో ఘటన

గాజువాక,జూన్ 6,(ప్రభాతవార్త

మద్యం మైకంలో ఉన్న ఓ యువకుడు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందిన ఘటన మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... రెడ్డి వీధికి చెందిన చుక్క శేఖర్ (29) లైటింగ్ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి బానిసైన శేఖర్.. నిత్యం తాగి వచ్చి ఇంట్లో గొడవ పడుతుండటంతో వేధింపులు భరించలేక ఆరు నెలల క్రితం తల్లి దండ్రులు అతడిని వదిలి గాజువాక వెళ్లిపోయారు. అప్పటి నుంచి శేఖర్ రెడ్డి వీధిలోని ఓ అద్దె ఇంట్లో ఒంటరిగా ఉంటున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం సమయంలో శేఖర్ ఉంటున్న గది నుంచి దుర్వాసన రావడాన్ని స్థానికులు గమనించారు. కిటికీ గుండా లోపలికి చూడగా శేఖర్ మృతి చెంది ఉన్నాడు. సమాచారం అందుకున్న బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. మృతుడు మద్యం మత్తులో ఇంట్లోని స్విచ్ బోర్డు నుంచి ఎక్స్టెన్షన్ వైరు లాగుతుండగా, ప్రమాదవశాత్తు వైరు లీడ్స్ తగలడంతో షాక్‌కు గురై మరణించి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. మల్కాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.
















## స్వర్ణ వార్డు సచివాలయాల పనితీరుపై ప్రత్యేక దృష్టి

విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త :

జీవీఎంసీ పరిధిలోని స్వర్ణ వార్డు సచివాలయాల పనితీరు, ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, ప్రజా సేవల అందజేతపై ప్రత్యేక దృష్టి సారించాలని వార్డు ప్రత్యేక అధికారులకు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో 98 మంది వార్డు ప్రత్యేక అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి వార్డు ప్రత్యేక అధికారి రోజూ సచివాలయ పనితీరును పరిశీలించడంతో పాటు వారానికి ఒకరోజు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రజా సేవలను పర్యవేక్షించాలని సూచించారు. సచివాలయ సిబ్బంది హాజరు, ఆధార్ సేవలు, ధ్రువపత్రాల జారీ, సంక్షేమ పథకాల అమలు, ప్రజా ఫిర్యాదుల పరిష్కారం వంటి అంశాలను క్రమం తప్పకుండా తనిఖీ చేయాలన్నారు.

ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకుని సంబంధిత శాఖల సమన్వయంతో వేగంగా పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని కమిషనర్ సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి చేరేలా వార్డు ప్రత్యేక అధికారులు వారధిగా వ్యవహరించాలని, సేవల అందజేతలో నిర్లక్ష్యానికి తావులేకుండా నిరంతర పర్యవేక్షణ నిర్వహించాలని ఆదేశించారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్‌తో స్వచ్ఛ విశాఖకు బాటలు

విశాఖపట్నం, ప్రభాతవార్త:

బల్క్ వేస్ట్ జనరేటర్లు వ్యర్థాలను మూలస్థాయిలోనే వర్గీకరించి శాస్త్రీయ పద్ధతుల్లో నిర్వహించాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ పి.నల్లనయ్య సూచించారు. ఆపరేషన్ క్లీన్ స్వీప్ మూడో వారంలో భాగంగా సాగర్‌నగర్ హౌసింగ్ బోర్డు కాలనీలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వ్యర్థాల విభజన, ఇంటి వద్దే కంపోస్టింగ్, ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనలపై నివాసితులు, బల్క్ వేస్ట్ జనరేటర్లకు అవగాహన కల్పించారు. తడి, పొడి వ్యర్థాలను వేర్వేరుగా అందించడంతో పాటు సుస్థిర వ్యర్థాల నిర్వహణ పద్ధతులను పాటించాలని సూచించారు.













































**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Gr & 1st Floor, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

**O.A. 1209/2025**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**Indian Bank, Seethammadhara Branch**
**Vs**
**M/s Stay Smart Solutions Pvt Ltd., and Others**

To,

D1 - **M/s. Stay Smart Solutions Pvt. Limited, rep by its Managing Director founder and CEO K Srinivasa Upendra Saketh Varma, S/o Ranga Prasad Varma,** D.No.50-43-8, P and T Colony, Near MRO Office, Seethammadhara, Visakhapatnam-530013.

D2 - **K Srinivasa Upendra Saketh Varma, S/o Ranga Prasad Varma,** D.No.50-43-8, P and T Colony, Near MRO Office, Seethammadhara, Visakhapatnam-530013.

D3 - **Mrs. Kuchampudi Madhavi, W/o Ranga Prasad Varma,** resident of D.No.50-43-8, P & T Colony, Near MRO Office, Seethammadhara, Visakhapatnam-530013.

**PAPER PUBLICATION**

WHEREAS, **O.A. No.1209/2025** is listed before Hon'ble Presiding Officer/Registrar on **13-07-2026.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.29,87,587/-** (Application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original applications;
(iii) You are restrained form dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account, maintained with the bank or financial Institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer/Registrar** on **13-07-2026 at 10:30 A.M.** which the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 19th day May, 2026 at Visakhapatnam.**

**Signature of the Officer**
**Authorised to issue summons**

**BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM**
Gr & 1st Floor, Sri Narayana Bhavan, Sai Baba Street, Dabagardens, Visakhapatnam-530020

**O.A. 1211/2025**

**Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.**

**Indian Bank, Seethammadhara Branch**
**Vs**
**M/s Rama Surya Builders, and Others**

To,

D1 - **M/s Sri Rama Surya Builders, rep. by its Managing Partner Mr. Kuchampudi Ranga Prasad Varma,** D.No.9-13-48/8/1, Delight Apartments, CBM Compound (East Extension), Visakhapatnam-530013.

D2 - **Mr. Kuchampudi Ranga Prasad Varma, S/o. K. Suryanarayan Raju (late),** resident of D.No.50-43-8, P & T Colony, Near MRO Office, Seethammadhara, Visakhapatnam-530013.

D3 - **Mrs. Kuchampudi Madhavi, W/o. Ranga Prasad Varma,** resident of D.No.50-43-8, P & T Colony, Near MRO Office, Seethammadhara, Visakhapatnam-530013.

D4 - **Mr. Kuchampudi Srinivasa Upendra Saketh Varma, S/o. Ranga Prasad Varma,** resident of D.No.50-43-8, P & T Colony, Near MRO Office, Seethammadhara, Visakhapatnam-530013.

**PAPER PUBLICATION**

WHEREAS, **O.A. No.1211/2025** is listed before Hon'ble Presiding Officer/Registrar on **13-07-2026.**

WHEREAS this Hon'ble Tribunal is pleased to issue summons/ notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of **Rs.62,33,601/-** (application along with copies of documents etc. annexed).

In accordance with sub-section (4) of Section 19 of the Act, you, the defendants are directed as under:-

(i) To show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii) To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original applications;
(iii) You are restrained form dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment properties;
(iv) You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal;
(v) You shall be liable to account for the sale proceeds realised by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account, maintained with the bank or financial Institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before **Presiding Officer/Registrar** on **13-07-2026 at 10:30 A.M.** failing the application shall be heard and decided in your absence.

**Given under my hand and the seal of this Tribunal on this 19th day May, 2026 at Visakhapatnam.**

**Signature of the Officer**
**Authorised to issue summons**



# ఉక్కు కర్మాగారంలో పేకాట రాయుళ్ల అరెస్ట్

## ఐదుగురు ఉద్యోగులు అదుపులోకి -రూ.7,450 నగదు స్వాధీనం

గాజువాక,జూన్ 6,ప్రభాతవార్త

విశాఖపట్నం ఉక్కు కర్మాగారం ఆవరణలో విధుల్లో ఉంటూ పేకాట ఆడుతున్న ఐదుగురు ఉద్యోగులను స్టీల్ ప్లాంట్ పోలీసులు శనివారం అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కర్మాగారంలోని కోకోవెన్ విభాగంలో కొందరు ఉద్యోగులు విధులను పక్కనబెట్టి పేకాట ఆడుతున్నట్లు పోలీసులకు ముందస్తు సమాచారం అందింది. దీనిపై స్పందించిన పోలీసులు సదరు విభాగంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో పేకాట ఆడుతూ అడ్డంగా దొరికిపోయిన ఐదుగురు ప్లాంట్ ఉద్యోగులను అదుపులోకి తీసుకున్నట్లు స్టీల్ ప్లాంట్ సీఐ కేశవరావు తెలిపారు. వారి వద్ద నుంచి రూ.7,450 నగదుతో పాటు పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నామని, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.


# నిర్వాసితులకు 50% ఉద్యోగాలివ్వాలి

గాజువాక,జూన్ 6,ప్రభాతవార్త :

వడ్లపూడి రైల్వే వ్యాగన్ రిపేర్ వర్క్‌షాప్ నిర్వాసితులకు 50 శాతం ఉద్యోగ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ శనివారం ఏపీఐఐసీ నిర్వాసితుల సంఘం ఆధ్వర్యంలో చీఫ్ ప్రాజెక్ట్ మేనేజర్ ఎస్.కె. సేనా పతికి వినతిపత్రం అందజేశారు. సంఘం ప్రతినిధి ఇల్లపు రాము మాట్లాడుతూ.. వినతిపై సీపీఎం సానుకూలంగా స్పందించారని, నెల రోజుల్లో టెండర్ల ప్రక్రియ పూర్తయ్యాక స్థానికులకు ఉపాధి దక్కేలా కాంట్రాక్టర్లకు సిఫార్సు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. పురోగతిని సమీక్షించేందుకు 15 రోజుల తర్వాత మళ్లీ కలవాలని కోరారన్నారు.































# CLASSIFIEDS

## CHANGE OF NAME

★ I, SHAIK AMIR SAHIB S/O AMIR SAHIB SHAIK previously called AMEER SAHEB SHAIK R/O 3-30, NEW SBI EMPLOYYES COLONY, ULKAPETA, YELAMANCHILI, ANAKAPALLI now changed my name from AMEER SAHEB SHAIK to SHAIK AMIR SAHIB. Hence forth I will be called as **SHAIK AMIR SAHIB** for all purposes. (Ro.No.9456)

★ I, TIMMALA TIRUPATHI RAO S/O TIMMALA RAMARAO previously called TIMMALA TIRUPUPATHI RAO R/O 3-67, MAIN STREET, PATHINAVALASA, SOMPETA, SRIKAKULAM, now changed my name from TIMMALA TIRUPUPATHI RAO to TIMMALA TIRUPATHI RAO. Hence forth I will be called as **TIMMALA TIRUPATHI RAO** for all purposes. (Ro.No.9491)

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.




## డెక్కన్ కంపెనీలో వెయ్యి మొక్కలు నాటిన ఉద్యోగులు





పాయకరావుపేట రూరల్, జూన్ 6త, ప్రభాతవార్త :

మండలంలోని కేశవరంలో గల డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీలో ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంపెనీ ప్రాంగణంలో ఉద్యోగులు, సిబ్బంది వివిధ రకాలకు చెందిన వెయ్యి మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కె.వి.ఎల్.పి రాజు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అన్నారు. వృక్షారక్షణ, నీటి సంరక్షణ, ప్లాస్టిక్ వినియోగం తగ్గింపు వంటి చర్యల ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చని చెప్పారు. ప్రతి ఉద్యోగి ఒక మొక్కను నాటి దాని సంరక్షణ బాధ్యతను కూడా స్వీకరించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్. ఆనందరావు, ఎ.ఎన్. వీరారెడ్డి, పి.వి.ఎస్.ఎస్. రాజు, ఎన్. కృష్ణమూర్తి, ఎస్.వి రాజు, గౌరీశంకర్ పాల్గొన్నారు. సంస్థ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు కృషి చేశారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన హరిత, ఆరోగ్యకరమైన పర్యావరణాన్ని అందించేందుకు డెక్కన్ ఫైన్ కెమికల్స్ కంపెనీ నిరంతరం కట్టుబడి ఉందని కె.వి.ఎల్.పి రాజు పేర్కొన్నారు.

## మండల కాంప్లెక్స్ ఆవరణలో మొక్కలు నాటిన ఎంపిడివో



పాయకరావుపేట రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :

ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం సందర్భంగా మండల కాంప్లెక్స్ ఆవరణలోని సచివాలయం వద్ద ఎంపిడిఒ అడపా లవరాజు స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యాలయ సిబ్బందితో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ లవరాజు మాట్లాడుతూ... పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అన్నారు. మొక్కలు విరివిగా నాటడం వలన బావితరాలకు కాలుష్య రహిత ప్రపంచాన్ని అందజేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఇసరపు పార్వతి తాతారావు, శ్రీరాంపురం పిఏసిఎస్ ఛైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు, మండల విద్యాధికారి జి రమేష్ బాబు, వెలుగు ఎపిఎం రొంగలి శ్రీనివాసరావు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఎపిఒ నానిబాబు, ఎంపిటీసిలు గూటూరు రామగోవిందు, కొంతం నరేష్, కశింకోట సత్తిబాబు, గణశాల పద్మావతి, తారక్ తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహన కల్పించిన సీఐ చంద్రశేఖర్

( అచ్యుతాపురం జూన్ 6 ప్రభాతవార్త )



అచ్యుతాపురం శనివారం బాలికల రక్షణ, రహదారి భద్రత, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వంటి అంశాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అచ్యుతాపురం సీఐ చంద్రశేఖర్ సూచించారు. మండలంలోని పూడిమడక గ్రామంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. 18 సంవత్సరాలు నిండని బాలిక సమ్మతి తెలిపినప్పటికీ చట్టపరంగా అది నేరంగానే పరిగణించబడుతుందని, అలాంటి ఘటనలకు పాల్పడిన వారిపై పోక్సో చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. బాలికల భద్రత విషయంలో రాజీ ఉండదన్నారు. అలాగే డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై ప్రత్యేక దృష్టి సారించామని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేసి వాహనాలను సీజ్ చేస్తామని తెలిపారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు ట్రాఫిక్ నిబంధనలు పాటించేలా చూడాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో మహిళలు, రాజకీయ నాయకులు లేదా ఇతర వ్యక్తులపై అసత్య, అభ్యంతరకర, పరువు నష్టం కలిగించే పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఇటువంటి పోస్టులు చేసిన కేసులను కొందరిపై ఇప్పటికే కేసులు నమోదు చేసి రిమాండ్‌కు పంపించినట్లు వెల్లడించారు. సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని, చట్టాలను గౌరవిస్తూ సమాజంలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సీఐ చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై సుధాకర్, ఎస్సై గౌరీ, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళను కించపరిచిన రౌడీషీటర్‌కు రిమాండ్

( అచ్యుతాపురం జూన్ 6 ప్రభాతవార్త )



అచ్యుతాపురం శనివారం: సోషల్ మీడియాలో ఓ మహిళను కించపరుస్తూ, బెదిరింపులకు పాల్పడిన రౌడీషీటర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి న్యాయస్థానం ముందు హాజరుపర్చగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. అచ్యుతాపురం సీఐ చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. అచ్యుతాపురం మండలం పూడిమడక గ్రామానికి చెందిన ఎరుపల్లి కాసులు అలియాస్ (కిరణ్) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన ఓ మహిళను లక్ష్యంగా చేసుకుని ఫేస్‌బుక్‌లో అభ్యంతరకర పోస్టులు పెడుతూ, కించపరుస్తూ, బెదిరింపులకు పాల్పడ్డాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి ఎలమంచిలి కోర్టులో హాజరుపర్చారు. విచారణ అనంతరం న్యాయస్థానం నిందితుడికి 14 రోజుల రిమాండ్ విధించడంతో అతడిని కేంద్ర కారాగారానికి తరలించారు. కాగా, నిందితుడిపై గతంలో రాంబిల్లి, కశింకోట, అచ్యుతాపురం పోలీస్‌స్టేషన్ల పరిధిలో మొత్తం 10 కేసులు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. అచ్యుతాపురం పోలీస్‌స్టేషన్‌లో అతనిపై రౌడీషీట్ కూడా కొనసాగుతున్నట్లు వెల్లడించారు.

## అచ్యుతాపురంలో పారిశుధ్యానికి పెద్దపీట

### అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే విజయ్‌కుమార్



( అచ్యుతాపురం, జూన్ 6, ప్రభాతవార్త ):

ప్రజా ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ అచ్యుతాపురం--గాజువాక ప్రధాన రహదారిపై చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులను ఎలమంచిలి నియోజకవర్గ ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ శనివారం పరిశీలించారు. పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని, నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అచ్యుతాపురం మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో ఎన్నో ఏళ్లుగా పారిశుధ్య సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నప్పటికీ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుపై గతంలో పెద్దగా దృష్టి సారించలేదని స్థానికులు పేర్కొంటున్నారు. అయితే ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి విజయ్‌కుమార్ ఈ సమస్యను ప్రత్యేకంగా గుర్తించి, అవసరమైన నిధుల మంజూరు చేయించడంతో పాటు పనుల అమలును స్వయంగా పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు పరిసరాల పరిశుభ్రత మెరుగుపడి ప్రజారోగ్యం మరింత బలోపేతం అవుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. “ పారిశుద్ధ్యమే ప్రజా ఆరోగ్యానికి పునాది” అనే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కట్టుబడి పనిచేస్తున్న ఎమ్మెల్యే తీరుపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం దిశగా చర్యలు చేపట్టడంపై ఆయనకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## రోడ్డు విస్తరణ నిర్వాసితులకు కోర్టు ఆదేశాలు అమలు చేయాలి : సీపీఎం

( అచ్యుతాపురం, జూన్ 6, ప్రభాతవార్త ):



అచ్యుతాపురం-అనకాపల్లి రహదారి విస్తరణలో భూములు, ఇళ్లు, దుకాణాలు కోల్పోతున్న నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం తగిన పరిహారం చెల్లించి, కోర్టు ఆదేశాలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం తిమ్మరాజుపేటలో నిర్వాసితులతో సమావేశం నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ రహదారి విస్తరణ కారణంగా నష్టపోతున్న నిర్వాసితులకు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. నగదు పరిహారం చెల్లించాల్సిన చోట టీడీఆర్ బాండ్లు ఇస్తామని చెప్పడం నిర్వాసితులను మోసం చేయడమేనని విమర్శించారు. గత ప్రభుత్వం గజానికి రూ.18 వేల నుంచి రూ.25 వేల వరకు పరిహారం ఇవ్వాలని ప్రతిపాదించి బాధితుల ఆమోదం పొందిందని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం దానిని అమలు చేయకుండా టీడీఆర్ విధానాన్ని తీసుకువచ్చిందన్నారు. దీనిపై నిర్వాసితులు న్యాయస్థానాన్ని ఆశ్రయించగా, గ్రామీణ ప్రాంతాల్లో టీడీఆర్ బాండ్లు చెల్లవని, నగదు పరిహారం చెల్లించాలని కోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. అయినా అధికారులు ఆ ఉత్తర్వులను అమలు చేయకుండా నిర్వాసితులను భయ భ్రాంతులకు గురిచేస్తూ మానసిక వేదనకు గురి చేస్తున్నారని ఆరోపించారు. రహదారికి ఇరువైపులా ఉన్న పంటకాలువలను ధ్వంసం చేస్తూ కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. వెంటనే 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం చెల్లించి, రహదారి మరియు వంతెన నిర్మాణ పనులను పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో సీపీఎం అచ్యుతాపురం కన్వీనర్ ఆర్.రాము, సీనియర్ నాయకులు కర్రి అప్పారావు, కె.రామసదాశివరావు, ఎస్.బ్రహ్మాజీ, కూండ్రపు సోమునాయుడు, కాండ్రేగుల బాబూరావు, ఆడారి శివతో పాటు పలువురు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌పై విమర్శలు మానుకోవాలి : బొందల శ్యామ్

( అచ్యుతాపురం జూన్ 6 ప్రభాతవార్త ):




ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కళ్యాణ్‌పై నిరాధార విమర్శలు చేయడాన్ని సహించబోమని ఆంధ్రప్రదేశ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొందలపు శ్యామ్ హెచ్చరించారు. ప్రజల కష్టసుఖాల్లో ఎప్పుడూ అండగా నిలిచే నాయకుడు పవన్ కళ్యాణ్ అని ఆయన పేర్కొన్నారు. అచ్యుతాపురంలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడిన శ్యామ్, ఎవరైనా ఇబ్బందుల్లో ఉన్నారని తెలిసిన వెంటనే తన వంతు సహాయం చేయడానికి ముందుండే మంచి మనసున్న రాజకీయ నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. కేవలం జనసేన పార్టీ కార్యకర్తలకే కాకుండా, రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరికీ నిస్వార్థ సేవ అందించే వ్యక్తిత్వం ఆయనదని అన్నారు. ఇలాంటి నాయకుడిని కొందరు వైసీపీ నేతలు వ్యక్తిగత విమర్శలకు గురిచేయడం దురదృష్టకరమని శ్యామ్ వ్యాఖ్యానించారు. రాజకీయాలు అంటే అధికారంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారం కోల్పోయిన తర్వాత మరోలా మాట్లాడటం కాదని స్పష్టం చేశారు. ప్రజలకు చేసిన సేవల ఆధారంగానే నాయకులను ప్రజలు అంచనా వేస్తారని పేర్కొన్నారు. “మీరు అధికారంలో ఉన్న సమయంలో ప్రజా సమస్యలు ఎందుకు గుర్తుకు రాలేదు? ప్రజల మధ్య ఎంతకాలం ఉన్నారు? ప్రజల కోసం ఏ మేరకు పనిచేశారు? అనే విషయాలను ఒకసారి ఆత్మపరిశీలన చేసుకోవాలి” అని వైసీపీ నేతలకు సూచించారు. పవన్ కళ్యాణ్‌పై తప్పుడు ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు చేస్తే సహించబోమని, అలాంటి వ్యాఖ్యలకు ప్రజలే తగిన బుద్ధి చెబుతారని బొందల శ్యామ్ హెచ్చరించారు.

## సహకరించండి.. చోరీ దొంగలను పట్టుకుందాం

### గ్రామస్తులకు సీఐ మురళి పిలుపు

(నక్కపల్లి ,ప్రభాతవార్త) :





మండలంలోని ఉప్మాక శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన హుండీ దొంగతనం కేసుకు సంబంధించి సీసీటీవీ ఫుటేజీలో నమోదైన ఈ చిత్రాలలో ఉన్న వ్యక్తులను ఎవరైనా గుర్తుపట్టినట్లయితే లేదా వారి గురించి ఏదైనా సమాచారం తెలిసినట్లయితే వెంటనే నక్కపల్లి సీఐ (9440796105 ) నెంబర్ లేదా నక్కపల్లి పోలీస్ స్టేషన్ ను సంప్రదించి సమాచారం అందించవలసిందిగా సీఐ మురళి పిలుపునిచ్చారు. ఈ చోరీకి సంబంధించి ప్రజలందరూ సహకరిస్తే దొంగల్ని పట్టుకునేందుకు అవకాశం ఉంటుందని సీఐ కోరారు. చోరీకి సంబంధించి పై ఫోటో వీడియోలను అన్ని వాట్సాప్ గ్రూప్ లోను ఇతర సోషల్ మీడియాలో షేర్ చేసి పై వ్యక్తులను గుర్తుపట్టడానికి సహకరించవలసిందిగా చుట్టుపక్కల గ్రామాల్లో తిరుగుతూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. ఈ మేరకు పై ఫోటో వీడియోలను గ్రామస్థాయిలో అందరికీ చూపించి పై వ్యక్తులు లను గుర్తుపట్టడానికి తగు చర్యలు నక్కపల్లి సిఐ జె. మురళి తీసుకోవడం పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ దర్యాప్తు అన్ని కోణాల్లో చురుగ్గా జరుగుతుందని చోరీకి పాల్పడిన దుండగులు ఎక్కడికి తప్పించుకోలేరని చెప్పారు.

## ఎరువుల కోసం రైతులు

## ఏపీఏఐఎంఎస్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి : ఆశా దేవి

(నక్కపల్లి ,ప్రభాతవార్త) :



ఎరువుల కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఏపీ ఏఐఎంఎస్ లో రిజిస్ట్రేషన్ చేయించుకుంటే సరిపోతుందని వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ ఆశా దేవి తెలియజేశారు. వ్యవసాయ అధికారి ఉమా ప్రసాద్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన శిక్షణ కార్యక్రమంలో పలు సూచనలు చేశారు. పాయకరావుపేట సబ్ డివిజన్ పరిధి లో ఉన్నా ఐదు మండలాల ఆర్ ఎస్ కే సిబ్బంది కి , పిఎసిఎస్ పాక్స్ సీఈవో , రిటైల్ డీలర్స్ లకు ఎరువుల సరఫరా ఏపీ ఏఐ ఎంఎస్ 2.0 రిజిస్ట్రేషన్ ద్వారా నిర్వహణ పై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ సమాచార నిర్వహణ వ్యవస్థ ద్వారా ఈ పంట జాబితా నీ ఇంటిగ్రేట్ చేసి పంటల సరళి, కమతాల బట్టి ఎరువులు మోతాదు నిర్ధారించి సరఫరా చేయడం జరుగుతుందని తెలియజేశారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాల సిబ్బందికి పోర్టల్ ద్వారా యూరియా ,డి ఏ పి ఎరువుల పంపిణీ ప్రక్రియపై శనివారం జాయింట్ డైరెక్టర్ ఆశ దేవి శిక్షణ శిక్షణను ఇచ్చారు. శిక్షణలో ప్రధాన అంశాలు రైతు పరిశీలన ,ఖరీఫ్ 2025 పంటల జాబితా, భూమి వివరాలను సరిచూసి రైతుల జాబితాను సరి చేయడం తప్పనిసరి, రైతులకు మాత్రమే ఎరువుల విక్రయం. అలాగే కేటాయింపు నిబంధనలు యూరియా - 3 బస్తాల వరకు ఒకేసారి, 3 కంటే ఎక్కువ అయితే విడతల వారీగా. డి ఏ పి- ఎకరానికి 1 బస్తా, ఒక్కోసారి గరిష్టం 10 బస్తాలు ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు. రైతులకు అమ్మకం ప్రక్రియ రైతు ఆధార్ నంబర్ ఓటిపి ద్వారా తప్పనిసరి. ప్రతినిధి కొన్నా రైతు ఓటిపి అవసరం అని చెప్పారు. ఈబి పంట లో నమోదు కానీ కొత్త రైతు నమోదు ఏపీ ఏఐఎంఎస్ లో లేని రైతులకు నమోదు , ఫార్మ్ రిజిస్ట్రీ ద్వారా ఆధార్ ఆధారంగా కొత్త గా నమోదు చేసుకోవచ్చు అని తెలియజేశారు. ఈ కొత్త విధానంతో ఎరువుల పంపిణీలో పారదర్శకత పెరుగుతుంది, రైతులకు జాప్యం లేకుండా కేటాయింపు మేరకు ఎరువులు అందుతాయనీ, పర్యావరణ పరిరక్షణలో ,ఆరోగ్య పంట పరం గా ఎంతో తోడ్పాటు అవుతుందని జేడి వివరించారు. బి సి టి శాస్త్రవేత్త సిబ్బందికి విత్తన శు ద్ధి మరియు పచ్చి రొట్ట యొక్క ఉపయోగాలు వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు ఆది నారాయణ,ఉమా ప్రసాద్, సరోజినీ,అప్పారావు,సుగుణ , బి సి టి శాస్త్రవేత్త నాగేంద్ర ప్రసాద్ ,ఏ ఈ ఓ లు, ఆర్ ఎస్ కే సిబ్బంది, సీఈవోలు ,రిటైల్ దుకాణదారులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లకు అనకాపల్లి రూరల్ పోలీసులు కౌన్సెలింగ్



అనకాపల్లి, జూన్ 6 :(ప్రభాత వార్త) అనకాపల్లి జిల్లా ఎస్పీ తూహిన్ సిన్హా ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ నేరస్తులలో ప్రవర్తనా మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో ప్రతి శనివారం రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనకాపల్లి రూరల్ పోలీసులు తమ సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించారు. వారి ప్రస్తుత కార్యకలాపాలు, ప్రవర్తన, జీవన విధానంపై సమీక్ష నిర్వహించి భవిష్యత్తులో ఎటువంటి నేర కార్యకలాపాలకు పాల్పడకుండా చట్టాన్ని గౌరవిస్తూ సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా జీవించాలని రూరల్ సీఐ జి అశోక్ కుమార్ సూచించారు. పాత అలవాట్లను విడనాడి సత్ప్రవర్తనతో జీవించాలని, ప్రజలకు ఇబ్బందులు కలిగించే చర్యలు, గొడవలు, బెదిరింపులు, అక్రమ వసూళ్లు, భూ వివాదాలు ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరైనా మళ్లీ నేరాలకు పాల్పడినట్లయితే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు నిరంతర నిఘా కొనసాగుతుందని హెచ్చరించారు. కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు కొనసాగిస్తూ ఉపాధి అవకాశాలపై దృష్టి సారించి సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపాలని సూచించారు. నేరాల నివారణ, శాంతిభద్రతల పరిరక్షణ రౌడీ షీటర్లలో సానుకూల మార్పు తీసుకురావడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. పదే పదే నేరాలకి పాల్పడిన, గోడవలకి, దౌర్జన్యాలకి పాల్పడిన వారి పైన పీడీ యాక్ట్ పెట్టడమే కాకుండా వారిని జిల్లా బహిస్కరణ కు చర్యలు చేపడతామని హెచ్చరించారు.

## కొత్తూరులో సమస్యల పరిష్కారానికి చర్యలు

అనకాపల్లి,జూన్ 6;( ప్రభాత వార్త):



మండలం లోని కొత్తూరు గ్రామ పెద్దలతో కూటమి నాయకులతో ఆత్మీయ సమావేశంలో అనకాపల్లి జనసేన పార్టీ ఇంచార్జ్ భీమరశెట్టి రామ్కి పాల్గొని కూటమి నాయకులకు దిశ దశ నిర్దేశం చేశారు. గ్రామాల్లో పచ్చదనంతో నిండి ఉండాలని మొక్కలు నాటి కార్యక్రమం చేపట్టారు. గ్రామ కూటమి నాయకులతో సమావేశమై గ్రామాల్లో తలెత్తుతున్న సమస్యలు అడిగి తెలుసుకుని, ఆ సమస్యలను తెలియజేయగా వెంటనే స్పందించి సమస్యలను అక్కడే పరిష్కరించే విధంగా అధికారులకు ఆదేశాలు చేశారు . మిగిలిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్‌లి నేతృత్వంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ సహకారంతో పంచాయతీరాజ్ శాఖ ద్వారా గ్రామాల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. అనకాపల్లి నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు అనకాపల్లి శాసనసభ్యులు కొణతాల రామకృష్ణలి , పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్‌లి , ఆధ్వర్యంలో గ్రామాలు పట్టణంలో అభివృద్ధి చెందుతున్నాయని అన్నారు. కూటమి ప్రభుత్వం మరో 15 సంవత్సరాలు కలిసిమెలిసి ఉండాలని ముఖ్యమంత్రివర్యులు ఉపముఖ్యమంత్రి వర్యులు భావిస్తున్నారు కాబట్టి వారికి అనుగుణంగా కూటమి నాయకులు ఐక్యమత్యం తో కూడిన స్నేహభావం ఉండాలని, తద్వారా గ్రామ సమస్యలను ఎదుర్కొనే పరిస్థితి కలుగుతుందని అన్నారు. కొత్తూరు గ్రామ కూటమి నాయకులు మెరుగైన నాయకత్వ లక్షణాలు ఉన్నాయని కొనియాడారు. నాయకులు, అధికారులు ప్రజలకు అనుగుణంగా నడుచుకోవాలని, గ్రామ అవసరాల నిమిత్తం ప్రజల వద్ద ఉండాలని, గ్రామ మౌలిక సదుపాయాలక అభివృద్ధికి తోడ్పడాలని, , ప్రజలతో మమేకమై కలిగి ఉండాలని, ప్రతి నెలలో ఒకరోజు కుటుంబ సభ్యులందరూ సమావేశమై సమస్యలపై దృష్టి పెట్టాలని సూచన చేశారు. కార్యక్రమంలో కొత్తూరు గ్రామం, అనకాపల్లి మండల కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ






(నక్కపల్లి,ప్రభాతవార్త):

మండలంలో మొదటి విడతగా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నక్కపల్లి పరిధిలో ఉన్న కొంతమంది అంగన్వాడి కార్యకర్తలకు చిన్నారుల గుర్తింపు వారి సామర్థ్యానికి అనుగుణంగా వ్యవహరించే తీరు చిన్న వయసులో ఎటు వంటి ఆరోగ్యపరమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై శిక్షణ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. మండలం కేంద్రం బాలికోన్నత పాఠశాలలో ప్రాజెక్ట్ అధికారి శ్రీవిద్య ఆధ్వర్యంలో స్క్రీనింగ్ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సిడిపిఓ శ్రీవిద్య మాట్లాడుతూ ఇటువంటి శిక్షణ భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతుందని అంగన్వాడీ కేంద్రాలకు పంపించే చిన్నారుల తల్లిదండ్రులకు భరోసా కల్పించిన వాళ్ళం అవుతామని ఆ విధంగా ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకొని ముందడుగు వేయాలని పిలుపునిచ్చారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్క్రీన్ ద్వారా డాక్టర్ జయప్రకాష్ , నక్కపల్లి మండల సూపర్వైజర్ సత్యవతి ఈ శిక్షణ లో మెలకువలను తెలియజేశారు. అంగనవాడి వర్కర్లకు 0-6 సంవత్సరాల పిల్లలతో ఏ విధంగా సత్సంబంధం కలిగి ఉండాలి పుట్టినప్పటినుంచి ఆరు సంవత్సరాల వరకు బిడ్డ యొక్క ప్రతి మైల్ స్టోన్ ని ఏ విధంగా అభివృద్ధి చెందుతున్నాడో పరిశీలన ద్వారా ఎలా గుర్తించాలి అనేది తెలియజేశారు. ప్రతిరోజు పరిశీలన ద్వారా వారి యొక్క పూర్తి సామర్థ్యాన్ని తెలుసుకోవడం ఒక అవకాశం ఉంటుందని వివరించారు. అంగన్వాడి కార్యకర్త ప్రతి పిల్లవాడు ని కూడా తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు 0-6 సంవత్సరాల్లోపు ఏ విషయాన్ని చెప్పాలన్న ప్రేమ పూర్వకంగా చెప్పాలని సూచించారు. పిల్లలను ప్రేమతో చూడాలే తప్ప విసుక్కోవడం వారి మీద కోపం వంటివి చిన్నతనంలో చేయకూడదని వారిని ఏ విధంగా చూడాలనేది స్క్రీన్ ద్వారా పలు విషయాలను వివరించారు. ప్రేమగా దగ్గరికి తీసుకోవాలి తప్ప స్వీదరించుకోవడం చేయకూడదని తెలిపారు. ప్రకృతిలో ఉన్నది కుటుంబంలో ఉన్నది ,ప్రతిది కూడా ప్రతి ఒక్క ప్రతి దాని గురించి పిల్లవాడికి విపులంగా వివరించాలి. అంగన్వాడి వర్కర్స్ చేయబోయే ఈ యాప్ లపై వివరణ ఇచ్చారు. సూపర్వైజర్ సత్యవతి మాట్లాడుతూ ప్రతి అంగన్వాడి వర్కరు ఈ యాప్‌కు సంబంధించిన వర్క్ చేసేటప్పుడు ప్రతి బిడ్డని అబ్జర్వ్ చేయాలని ,తల్లి చెప్పే ప్రతి మాట వినాలని ,విన్నదే కాకుండా కొన్ని సూచనలు సలహాలు పాటిస్తూ ప్రతి ఒక్కటే ఫిజికల్ గా పరిశీలన చేయాలని సూచించారు.

## చిన్నారులకు బహుమతులు పంపిణీ

( నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త ):



నక్కపల్లి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి గోవిందరావు ఆధ్వర్యంలో వేసవి శిక్షణ కార్యక్రమం సందర్భంగా విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శనివారం గ్రంథాలయ ఆవరణలో బహుమతులను పంపిణీ చేశారు. పి. కుమారి చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. అంగన్వాడీ కార్యకర్త జయ,అల్లాడ శ్రీనివాసరావు, సిబ్బంది కనకరాజు ఉన్నారు.

## అంజయ్య కాలనీలో ‘లో-వోల్టేజ్’ సమస్యకు త్వరలోనే శాశ్వత పరిష్కారం



అనకాపల్లి , జూన్ 6 , (ప్రభాత వార్త):

స్థానిక జీవీఎంసీ 82 వ డివిజన్ పరిధిలో గల అంజయ్యకాలనీ ప్రాంతంలో సుదీర్ఘ కాలంగా స్థానికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్న లో-వోల్టేజీ సమస్యకు ఎట్టకేలకు మోక్షం లభించను నుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజల మౌలిక సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించిన నేపథ్యంలో, ఈ ప్రాంతంలో నాణ్యమైన విద్యుత్ అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. స్థానికుల అభ్యర్థన మేరకు, శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆదేశాలతో, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ రాంకీ సూచనలతో ఈ సమస్య పరిష్కారానికి కూటమి నాయకులు వేగంగా అడుగులు వేశారు. ఈ కాలనీలో వోల్టేజ్ సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ఇప్పటికే 100 కేవీఏ సామర్థ్యం గల నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను మంజూరు చేసి, సిద్ధంగా ఉంచింది. అయితే, ఇక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తే కూటమి ప్రభుత్వానికి ఎక్కడ మంచి పేరు వస్తుందోననే దురుద్దేశంతో ఒక వ్యక్తి దీనిపై జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే ‘స్పందన’ కార్యక్రమంలో ఫిర్యాదు చేశాడు. దీనివల్ల పనులు తాత్కాలికంగా నిలిచిపోయి, కాలనీ ప్రజలు ఇబ్బంది పడాల్సి వచ్చింది. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న 82వ వార్డు జనసేన పార్టీ కన్వీనర్ ఆళ్ల ఇంద్ర రామచంద్రరావు వెంటనే రంగంలోకి దిగారు. విద్యుత్ శాఖ లైన్ ఇన్స్పెక్టర్ రాంబాబు, ఏఈ బాలసుబ్రమణ్యం తో రామచంద్రరావు ఈ ప్రాంతాన్ని సందర్శించి, స్థానిక ప్రజలతో సమావేశమయ్యారు. అనంతరం, స్పందనలో ఫిర్యాదు చేసిన సదరు వ్యక్తితో కూడా నేరుగా మాట్లాడారు. అక్కడ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయడం వల్ల కాలనీలోని వందలాది కుటుంబాలకు జరిగే మేలును, నాణ్యమైన విద్యుత్ ఆవశ్యకతను ఆయనకు సానుకూల వాతావరణంలో వివరించారు. దీంతో ఆ వ్యక్తి తన అపోహలను వీడి, పనుల నిర్వహణకు సానుకూలంగా స్పందించడంతో వివాదం పూర్తిగా సమసిపోయింది.

**అతి త్వరలోనే పనులు ప్రారంభం**

కూటమి నాయకుల సమయస్ఫూర్తి, చొరవతో సమస్య సద్దుమణగడంతో విద్యుత్ శాఖ అధికారులు కూడా ఊపిరి పీల్చుకున్నారు. ప్రజల కోసం నాణ్యమైన విద్యుత్ అందించడమే లక్ష్యంగా, సిద్ధంగా ఉన్న 100 కేవీఏ ట్రాన్స్‌ఫార్మర్‌ను నిర్ణీత స్థలంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు సన్నాహాలు ముమ్మరం చేశారు. విద్యుత్ శాఖ సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ అతి త్వరలోనే పనులను ప్రారంభించేలా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. తమ సుదీర్ఘ కాలపు లో-వోల్టేజ్ సమస్యను పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్న ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ, నియోజకవర్గ ఇన్చార్జ్ రాంకీ మరియు క్షేత్రస్థాయిలో ఉండి సమస్యను చక్కబెట్టిన వార్డు కన్వీనర్ ఆళ్ల ఇంద్ర రామచంద్రరావు కు స్థానికులు మరియు కూటమి కార్యకర్తలు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా కమ్మెళ్ల పుట్టినరోజు వేడుకలు

( నక్కపల్లి రూరల్, ప్రభాతవార్త ):



మండల తెలుగుదేశం పార్టీ యువజన విభాగం అధ్యక్షులు శివరా మకృష్ణరాజు పుట్టిన రోజు వేడుకలను యువకులు పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేశారు. శివరామ కృష్ణం రాజుకు టిడిపి పాయ కరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్‌తో పాటు నాయకులు అయినంపూడి అప్పలరాజు, కల్లేపల్లి వెంకటపతి రాజు , రవిరాజు, శ్రీను రాజు,పల్లా రాంబాబు, బుజ్జి ,అయినంపూడి రామకృష్ణంరాజు, అనిల్ రాజు, విజయరాజుతో పాటు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.




# పుస్తక పఠనంతో మేధాశక్తి పెరుగుతుంది

## గాజువాక గ్రంథాలయంలో ముగిసిన వేసవి శిక్షణ శిబిరం



గాజువాక,జూన్ 6,ప్రభాతవార్త

గాజువాక శాఖ గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి శిక్షణ శిబిరం (సమ్మర్ క్యాంప్) ముగింపు సభ, బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వన్నెంరెడ్డి సతీష్ కుమార్, కార్యదర్శి బుర్రి కుమార్ రాజు, 67వ వార్డ్ మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు, గ్రంథాలయ అభివృద్ధి నాయకులు టి. శ్రీరామ్మూర్తి, ఏడీసీ చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని, పుస్తక పఠనం ద్వారా మేధాశక్తి పెంపొందుతుందని తెలిపారు. ప్రతిరోజూ కొంత సమయాన్ని పఠనానికి కేటాయించాలని సూచించారు. గ్రంథాలయ స్థల సేకరణకు కృషి చేసిన మాజీ కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావును అభినందించారు. కార్యదర్శి కుమార్ రాజు విద్యార్థులు శిబిరంలో నేర్చుకున్న అంశాలపై ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను అభినందించారు. అలాగే 'వీ లవ్ రీడింగ్' కార్యక్రమంలో ప్రతి విద్యార్థి పాల్గొనాలని కోరారు. బలిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గాజువాక గ్రంథాలయాన్ని విశాఖలో ఆదర్శ గ్రంథాలయంగా తీర్చిదిద్దాలని అధికారులను కోరారు. టి. శ్రీరామ్మూర్తి విద్యార్థుల ప్రతిభను ప్రశంసించారు. మల్కాపురం గ్రంథాలయ అధికారి అజయ్ కుమార్, పెద్దగంట్యాడ గ్రంథాలయ అధికారి పి.వి. రమణ పాల్గొన్నారు. గాజువాక, పెద్దగంట్యాడ గ్రంథాలయాల వేసవి శిక్షణ శిబిరాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. గాజువాక గ్రంథాలయ అధికారిణి బి. సూర్యకళ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు బిస్కెట్లు, చాక్లెట్లు, మజ్జిగ పంపిణీ చేశారు.











































































# "బడి పిలుస్తోంది"లో అడ్మిషన్లు ఇచ్చిన గంటా



**విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త**

కార్పొరేట్ స్కూల్స్ కు ధీటుగా విద్యా బోధన చేస్తున్న ప్రభుత్వ స్కూల్స్ లో పిల్లలను చేర్పించాలని తల్లిదండ్రులకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు సూచించారు. జీవీఎంసీ 5 వ వార్డు సాయిరాం కాలనీ ప్రభుత్వ స్కూల్ లో "బడి పిలుస్తోంది" కార్యక్రమంలో శనివారం పాల్గొని విద్యార్థులకు అడ్మిషన్లు ఇచ్చారు. భీమిలి నియోజకవర్గంలో ప్రభుత్వ స్కూల్స్ లో 100 శాతం అడ్మిషన్లు సాధించాలన్నారు. చంద్రంపాలెం హైస్కూల్లో టెన్త్ క్లాస్ లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా గంటా అభినందించారు. కార్యక్రమంలో డీఈఓ ప్రేమ్ కుమార్, ఆర్.జె.డి. భాస్కర్, ఎంఈఓ రవీంద్ర, చంద్రంపాలెం హెడ్ మాస్టర్ వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 'గ్రేటర్' సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు

**విశాఖపట్నం, జూన్ 6, ప్రభాతవార్త**



జీవీఎంసీ ఆధ్వర్యంలో గత నెల 24వ తేదీ నుంచి నిర్వహించిన సమ్మర్ క్యాంప్ ముగింపు వేడుకలు శనివారం రేసపువానిపాలెం లోని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి విశాఖ ఉత్తర నియోజకవర్గ ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్ లీడర్ విష్ణుకుమార్ రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా జీవీఎంసీ నిర్వహించిన సమ్మర్ క్యాంప్ విద్యార్థులకు ఎంతో ఉపయోగ పడిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. నగరంలోని వివిధ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యక్తిత్వ వికాస శిక్షణల్లో పాల్గొని తమ ప్రతిభను మెరుగుపరుచుకోవడం అభినందనీయమన్నారు. విద్యార్థుల అభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని పేర్కొంటూ ప్రతిరోజూ పిల్లల ను క్యాంప్‌కు తీసుకువచ్చి, వారికి అవసరమైన సహ కారం అందించిన తల్లిదండ్రు లను ప్రత్యేకంగా అభినందించారు. క్యాంప్‌లో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ రాము, ఏపీడి పుణ్యవతి, ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ సూర్య నారాయణ, ద్రోణాచార్య అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు, అంతర్జాతీయ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి ఉషాశ్రీ, ఏపీ కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ సనపల వరప్రసాద్, రాంబాబు, జామి శ్రీనివాస్,అరుణ్ బాబు పాల్గొన్నారు.

# శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో అమలు పరచాలి

## అక్షరాస్యత-సంఖ్యాభావన శిక్షణను పరిశీలించిన డిప్యూటీ డీఈఓ

**ఆనందపురం, జూన్ 6, ప్రభాతవార్త**

ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో సమర్థ వంతంగా అమలు చేసి విద్యార్థుల చదువు, సంఖ్యాజ్ఞాన నైపుణ్యాల అభివృద్ధికి కృషి చేయాలనిజిల్లా ఉప విద్యాశాఖాధికారి (డిప్యూటీ డీఈఓ) ఎ.సోమేశ్వరరావు సూచించారు. ఆనందపురంలో నిర్వహిస్తున్న "అక్షరా స్యత, సంఖ్యాభావన" అంశంపై మూడవ రోజు శిక్షణా కార్యక్రమాన్ని సోమే శ్వరరావు శనివారం పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ, ఒకటి, రెండు తరగతుల విద్యార్థులకు ఆటపాటలతో కూడిన బోధన అందించడంలో ఈ శిక్షణ ఉపయోగకరమని తెలిపారు. ఉపాధ్యాయులు శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థుల చదువు, సంఖ్యాజ్ఞాన నైపుణ్యాల అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. శిక్షణలో భాగంగా ఉపాధ్యాయులు నిర్వహిస్తున్న వివిధ కృత్యాలను పరిశీలించిన ఆయన, వారి చురుకుదనాన్ని అభినందిస్తూ మరింత ఉత్తేజంగా పనిచేయాలని ప్రోత్సహించారు. కోర్సు డైరెక్టర్, మండల విద్యాశాఖాధికారి కె.గంగరాజు, కేంద్ర పరిశీలన అధికారి, గంధవరం ప్రధానోపాధ్యాయులు మురళీ మోహన్ పట్నాయక్, ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.కామే శ్వరరావు, డైట్ అధ్యాపకులు, కేఆర్‌పీలు, డీఆర్‌పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ఆటల్లో భారత్ ముందంజ.. భారత క్రీడాకారులకు వెన్నా శ్రీరామమూర్తి అభినందనలు

**విశాఖపట్నం, ప్రభాతవార్త**

అంతర్జాతీయ క్రీడా వేదికలపై భారత క్రీడాకారులు వరుస విజయాలతో దేశ ప్రతిష్టను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తున్నారని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీజేపీ మీడియా కోఆర్డినేటర్ వెన్నా శ్రీరామమూర్తి పేర్కొన్నారు. వివిధ క్రీడా విభాగాల్లో భారత యువత కనబరుస్తున్న ప్రతిభ, క్రమశిక్షణ, అంకితభావం ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షిస్తోందని ఆయన అన్నారు. పురుషుల అండర్-18 ఆసియా కప్ హాకీ టోర్నమెంట్ సెమీఫైనల్లో భారత జట్టు 5-3 తేడాతో పాకిస్థాన్‌పై ఘన విజయం సాధించి ఫైనల్‌కు చేరుకోవడం దేశ క్రీడా చరిత్రలో మరో గర్వకారణమని తెలిపారు. చిరకాల ప్రత్యర్థి పాకిస్థాన్‌పై ఒత్తిడిని అధిగమించి భారత యువ హాకీ జట్టు ప్రదర్శించిన ఆటతీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదేవిధంగా నార్వే చెస్ టోర్నమెంట్‌లో భారత గ్రాండ్‌మాస్టర్ ఆర్ ప్రజ్ఞానంద్ ప్రపంచ ఛాంపియన్ గుకేష్‌ను ఓడించి టైటిల్ పోరులో నిలవడం భారత మేధో సామర్థ్యానికి నిదర్శనమని అన్నారు. ప్రపంచ చెస్ రంగంలో భారత యువ ఆటగాళ్లు ఆధిపత్యం చాటడం దేశ యువతకు స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. ప్రపంచ యోగాసన ఛాంపియన్‌షిప్-2026లో భారత క్రీడాకారులు 6 పతకాలు, అందులో 5 స్వర్ణ పతకాలు సాధించడం విశేష విజయమని కొనియాడారు. యోగా భారతదేశం ప్రపంచానికి అందించిన అమూల్య వారసత్వమని, ఆ రంగంలో భారత క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో విజయాలు సాధించడం ప్రతి భారతీయుడికి గర్వకారణమని తెలిపారు. క్రీడల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం, ముఖ్యంగా ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ నాయకత్వంలో చేపడుతున్న కార్యక్రమాలు యువ క్రీడాకారుల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయని వెన్నా శ్రీరామమూర్తి పేర్కొన్నారు.














































7-6Pg7exHMNWJQE.qxdO/P:7-6Pg7exHMNWJQE.qxd 1/1/02 8:12 AM Page 1



## మరో ఐదు సంఘాలకు ఓడి సౌకర్యం

### ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర సర్కార్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో మరో ఐదు సంఘాలకు అదర్ డ్యూటీ(ఓడీ) సౌకర్యం కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. జాయింట్ స్టాఫ్ కౌన్సిల్(జెఎస్‌సీ)లో రొటేషన్ బేసిస్‌లో సభ్యత్వం ఉన్న సంఘాల అధ్యక్షులకు 2026 సంవత్సరానికి అదర్ డ్యూటీ(ఓడీ) మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ (రాష్ట్ర స్థాయి) లో సభ్యుల అధ్యక్షులకు రొటేషన్ పద్ధతిలో 2026 క్యాలెండర్ సంవత్సరానికి అదర్ డ్యూటీ(ఓడీ) సౌకర్యం కల్పిస్తూ సాధారణ పరిపాలన (సేవలు, సంక్షేమం) శాఖ జి.ఒ.ఆర్.టి.నెం.799ను జారీ చేసింది. గుర్తింపు లభించే వరకు, తెలంగాణ సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ (రాష్ట్ర స్థాయి)లో 2026 క్యాలెండర్ సంవత్సరానికి 5 సంఘాల అధ్యక్షులకు రొటేషన్ పద్ధతిలో ఓడీ సౌకర్యాన్ని కల్పించారు. అందులో డిప్యూటీ కలెక్టర్ల సంఘం, తెలంగాణ తహశీల్దార్ల సంఘం (టిజిటిఏ), తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్), పాఠశాల ఉపాధ్యాయుల సమాఖ్య (ఎస్‌టిఎఫ్), ప్రభుత్వ జూనియర్ లెక్చరర్ల సంఘం(జిజేఎల్ఏ) సంఘాలకు ఓడీ సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## మంత్రుల ప్రాంగణ సముదాయం వద్ద పిడిఎస్‌యు ఆందోళన

### మంత్రి తుమ్మల కారును అడ్డగించిన విద్యార్థులు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), జూన్ 6, ప్రభాతవార్త:** పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల, విద్యార్థుల సమస్యల పరిష్కారం కోరుతూ బంజారాహిల్స్‌లోని మంత్రుల ప్రాంగణ సముదాయం వద్ద పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. ఈ నేపథ్యంలోనే అటుగా వచ్చిన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కారును అడ్డగించడం తో ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. వివరాల్లోకి వెళితే.. ఫీజుల వ్యవహారంలో పీడీఎస్‌యూ మంత్రుల ప్రాంగణ సముదాయ ముట్టడికి పిలుపునిచ్చింది. ఈ క్రమంలోనే బంజారాహిల్స్ పోలీసులు ముందస్తుగా ఇక్కడ పెద్దఎత్తున బందోబస్తు ఏర్పాటుచేశారు. పీడీఎస్‌యూ ప్రధాన కార్యదర్శి అనీల్ ఆధ్వర్యంలో దాదాపు 40 మందికి ఇక్కడికి చేరుకొని ముట్టడికి యత్నించారు. పెద్దఎత్తున ఆందోళన చేపట్టారు. వారిని పోలీసులు అడ్డుకున్నారు. ఇదే సమయంలో సముదాయం నుంచి బయటకు వస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కారును అడ్డుకొనేందుకు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే పీడీఎస్‌యూ విద్యార్థులకు, పోలీసులకు మధ్య తోపులాట జరిగింది. పోలీసులు అనీల్‌తోపాటు మరో 38 మందిని అరెస్ట్ చేసి ఫిల్మ్‌నగర్, ఎస్సార్‌నగర్ ఠాణాలకు తరలించారు.



బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్‌తో సమావేశమైన ఎంపి ఆర్.కృష్ణయ్య

## లోపభూయిష్టమైన రోస్టర్ విధానాన్ని సవరించాలి

### జాతీయ బి.సి. సంక్షేమ సంఘం

### బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్‌తో బి.సి. నాయకుల చర్చలు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నూతన ఉద్యోగ నియామకాల కోసం ప్రవేశపెట్టిన కొత్త రోస్టర్ విధానం లోపభూయిష్టంగా, అశాస్త్రీయంగా ఉందని, దీనివల్ల వెనుకబడిన తరగతుల (బి.సి) అభ్యర్థులకు తీవ్ర అన్యాయం జరుగుతోందని జాతీయ బి.సి. సంక్షేమ సంఘం ఆందోళన వ్యక్తం చేసింది. ఈ విషయమై శనివారం జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షుడు, ఎంపి ఆర్. కృష్ణయ్య నేతృత్వంలో బి.సి. నాయకుల ప్రతినిధి బృందం బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్‌ను కలిసి సుదీర్ఘంగా చర్చించింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ పోస్టులను భర్తీ చేసేటప్పుడు మొదటి 10 పోస్టుల వరకు కేటాయించే రోస్టర్ పాయింట్ల ఫిక్సేషన్ విధానం వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వివరించారు. నిబంధనల ప్రకారం బీసీలకు 29 శాతం, ఎస్సీలకు 15 శాతం, ఎస్టీలకు 6 శాతం, మహిళలకు 33 శాతం సమాంతర రిజర్వేషన్లు ఉన్నప్పటికీ.. గ్రూప్1, గ్రూప్2 పోస్టులలో డైరెక్టర్ రిక్రూట్‌మెంట్ కోటా జోనల్, జిల్లా కేటగిరీలలో విభజించినప్పుడు పోస్టుల సంఖ్య తగ్గిపోతోందని, తద్వారా ప్రస్తుత రోస్టర్ విధానం వల్ల బీసీలకు దక్కాల్సిన పోస్టులు దక్కడం లేదని పేర్కొన్నారు. రోస్టర్ 1 నుండి 10 వరకు ఫిక్స్ చేసిన విధానంలో 10 పోస్టులు ఉన్నప్పుడు బీసీలకు 3 పోస్టులు రావాల్సి ఉండగా, కేవలం 2 పోస్టులు మాత్రమే వస్తున్నాయని, చివరన 80 నుండి 100 రోస్టర్ పాయింట్లలో బీసీలకు 4 పోస్టులు ఇచ్చి బ్యాలెన్స్ చేస్తున్నారని ఆరోపించారు. ఈ విధానంలో ఎలాంటి శాస్త్రీయ బద్ధత లేదని, దీనివల్ల దాదాపు 20 పోస్టుల వరకు బీసీలు నష్టపోయారని, వాటిపై విచారణ జరిపి బ్యాక్‌లాగ్ పోస్టులుగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో బీసీ కమిషన్, ఎస్సీ/ఎస్టీ కమిషన్ చైర్మన్లతో తక్షణమే ఒక ఉన్నత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసి, లోపాలను సరిదిద్ది నూతన రోస్టర్‌ను తయారు చేయాలని విజ్ఞప్తి చేశారు. బి.సి. నాయకుల విజ్ఞప్తిపై బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ సానుకూలంగా స్పందించారు.

## ఆర్టీసీలో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

### యాజమాన్యం వెంటనే కార్మిక సంఘాలతో చర్చలు జరపాలి.. ఎండికి ఎస్‌డబ్ల్యుఎఫ్ విజ్ఞప్తి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్‌టీసీ)లో ఉన్న పెండింగ్ సమస్యలను వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని టిఎస్‌ఆర్‌టీసీ ఎస్‌డబ్ల్యూఎఫ్ డిమాండ్ చేసింది. సమస్య పరిష్కారం కోసం ఆర్‌టీసీ యాజమాన్యం వెంటనే కార్మిక సంఘాలతో చర్చలు జరపాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు వీరాంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్ రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్‌టీసీ ఎండీకి వారు శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆర్‌టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 22 నుండి 24 వరకు జరిగిన సమ్మె అనంతరం ప్రభుత్వం, యాజమాన్యం, కార్మిక సంఘాల మధ్య కుదిరిన అంగీకారాలను అమలు చేసే దిశగా చర్చలు జరపాలని వీరాంజనేయులు, వి.ఎస్.రావులు డిమాండ్ చేశారు. సమ్మె విరమణ సందర్భంగా కార్మిక సంఘాలు సమర్పించిన వినతిపత్రాలలోని అంశాలను పరిశీలించేందుకు ఆర్‌టీసీ యాజమాన్యం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీతో మే 21న జరిగిన సమావేశంలో కొన్ని అంశాలపై సానుకూల చర్చలు జరిగి, కొన్నింటిపై అంగీకారం కూడా కుదిరిందన్నారు. తదుపరి సమావేశాలు నిర్వహించకుండా ఆలస్యం జరుగుతున్నందున కార్మికుల్లో ఆందోళన నెలకొందన్నారు. సమ్మె విరమించి ఆరు వారాలు గడుస్తున్నప్పటికీ, అంగీకరించిన అంశాల అమలుపై స్పష్టమైన పురోగతి కనిపించకపోవడం విచారకరమన్నారు. ప్రభుత్వం, యాజమాన్యం ఇచ్చిన హామీలను గౌరవిస్తూ, కార్మికుల సమస్యలను పరిష్కరించే దిశగా వెంటనే చర్చలు ప్రారంభించి నిర్ణయాలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగీకరించిన అంశాల అమలులో జాప్యం కొనసాగితే కార్మికుల్లో అసంతృప్తి పెరిగే అవకాశం ఉందని, ఇది సంస్థకు కూడా మంచిది కాదని సూచించారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, సంస్థ అభివృద్ధికి అనుకూల వాతావరణం కల్పించేందుకు యాజమాన్యం తక్షణ చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

### త్వరలో సిఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా

# సనత్‌నగర్ టిమ్స్ ప్రారంభం



### ఏర్పాట్లను సమీక్షించిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సనత్‌నగర్ టిమ్స్‌ను ప్రారంభించనున్నారని వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ తెలిపారు. ఈ నేపథ్యంలో సనత్‌నగర్‌లో నిర్మించిన అత్యాధునిక టిమ్స్ హాస్పిటల్ ప్రారంభానికి సంబంధించిన ఏర్పాట్లను మంత్రి శనివారం పరిశీలించారు. త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా ఈ హాస్పిటల్‌ను ప్రజలకు అంకితం చేయనున్న నేపథ్యంలో హాస్పిటల్ సంసిద్ధతపై మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. హాస్పిటల్‌లోని ఏ, బి, సి బ్లాకులను మంత్రి పరిశీలించారు. ఓపీ రిజిస్ట్రేషన్, ఇన్‌పేషెంట్ వార్డులు, ఎమర్జెన్సీ విభాగం, ఐసీయూలు, ఆపరేషన్ థియేటర్లు, సీటీ స్కాన్, ఎంఆర్ఐ, డయాగ్నస్టిక్స్, ల్యాబొరేటరీలు, బ్లడ్ బ్యాంక్, మెకనైజ్డ్ ల్యాండ్రీ, సెంట్రలైజ్డ్ కిచెన్, ఫార్మసీ తదితర విభాగాలను పరిశీలించారు. హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన అత్యాధునిక వైద్య పరికరాలు, మౌలిక వసతులు, వైద్య సేవల నిర్వహణ వ్యవస్థలను స్వయంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. హాస్పిటల్ ప్రారంభానికి ముందు పెండింగ్‌లో ఉన్న అన్ని పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ అధికారులను మంత్రి ఆదేశించారు.

రోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నీటి సరఫరా, విద్యుత్, పారిశుధ్యం, సెక్యూరిటీ, ఫైర్ సేఫ్టీ వ్యవస్థలను అత్యున్నత ప్రమాణాలతో సిద్ధం చేయాలని సూచించారు. ఓపీ కౌంటర్లు, రిజిస్ట్రేషన్ కౌంటర్లు, హెల్ప్ డెస్క్‌లు, ఫార్మసీ సేవలు, వెయిటింగ్ ఏరియాలను మరింత పటిష్టంగా ఏర్పాటు చేయాలని మంత్రి సూచించారు. గుండె సంబంధిత వ్యాధుల చికిత్సలు, అవయవ మార్పిడి శస్త్రచికిత్సలకు ఈ హాస్పిటల్‌ను సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా తీర్చిదిద్దుతున్నామని పేర్కొన్నారు. పేదలకు కార్పొరేట్ స్థాయి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను అందించాలన్న ముఖ్యమంత్రి లక్ష్యానికి అనుగుణంగా సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్‌ను అభివృద్ధి చేస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు ప్రపంచస్థాయి వైద్య సేవలు అందించగల అత్యుత్తమ వైద్య సంస్థగా టిమ్స్ నిలవాలని అధికారులకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా హాస్పిటల్ నిర్వహణ, వైద్య సేవలు, మానవ వనరులు, నాన్ మెడికల్ సర్వీసులు, భద్రత, పారిశుధ్యం తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి అవసరమైన సూచనలు చేశారు. సమావేశంలో ఆరోగ్యశాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా జడ్ చొంగ్తు, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ నరేంద్ర కుమార్, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఆర్ అండ్ బీ, ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## కెసిఆర్ చేసిన అప్పుల వడ్డీలకు ప్రభుత్వ ఆదాయం చెల్లు

### నెలకు రూ.6500 కోట్లు వడ్డీ చెల్లిస్తున్నాం

### బిజెపితో బిఆర్ఎస్ కలవడాన్ని చంద్రబాబు ఒప్పుకోవడంలేదు: ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** కెసిఆర్ హయాంలో చేసిన అప్పులకు కూడా డిప్యూటీ సిఎం భట్టి బాధపడుతున్నారనీ నెలకు రూ 6,500 కోట్లను అప్పుల మీద వడ్డీలకు చెల్లిస్తున్నామనీ ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్ ఆవేదన చెందారు. సిఎల్‌పిలో ఆయన మాట్లాడుతూ చేసిన అప్పులు చెప్పుకోడానికి మోహం లేకనే కెసిఆర్ బయటకు రాకుండా ఫామ్‌హౌస్‌లో పడుకున్నాడనీ విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అవుతోందనీ, సొంత ఇంట్లో నుంచి కవిత బయటకు వెళ్లి పార్టీ పెట్టుకుందన్నారు. హరీశ్‌రావు బిజెపి వైపు చేస్తున్నాడనీ ముఖ్యమంత్రి కావాలని ఆయనకు కూడా ఉందని అన్నారు. తానే తరువాత ముఖ్యమంత్రిని అని ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ప్రచారం చేయించుకుంటున్నాడనీ, కెటిఆర్ కూడా ముఖ్యమంత్రి అని తన అనుచరులతో అరిపించుకుంటున్నాడనీ చెప్పారు. కెసిఆర్ పోవాలి, మళ్లీ కాంగ్రెస్ రావాలని జనం కోరుకుంటున్నారనీ ఆయన వివరించారు. కెసిఆర్‌ను గతంలో పవన్ కల్యాణ్ చాలాసార్లు పొగిడాడనీ అన్నారు.

మేం ఎన్టీఆర్ విగ్రహం పెడితే ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ విమర్శలు చేస్తున్నాడనీ కెటిఆర్ ఎన్టీఆర్ విగ్రహం పెట్టినప్పుడు ఎందుకు మాట్లాడలేదని అన్నారు. చంద్రబాబు ఒప్పుకుంటే బిఆర్ఎస్‌తో బిజెపి కలుస్తాం అంటున్నారనీ బిజెపితో కలవడానికి చంద్ర బాబు ఒప్పుకోకపోవడం వల్లనే చంద్రబాబును బిఆర్ఎస్ టార్గెట్ చేస్తోందనీ తెలిపారు.. తెలంగాణ సెంటిమెంట్ ఇప్పుడులేదు చంద్రబాబును రేవంత్ రెడ్డికి అంటగట్టాలని చూస్తే ఉపయోగం లేదనీ అన్నారు. దేశవ్యాప్తంగా రేవంత్‌రెడ్డికి మంచి పేరు వస్తోందని అన్నారు. కెసిఆర్ కుటుంబం కోసం 30 బుల్లెట్ ప్రూఫ్‌కార్లు తయారు చేయించారనీ రేవంత్‌రెడ్డి హెలికాప్టర్‌లో వెళ్లడంపైన ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ అక్కసు వెళ్లగక్కుతున్నాడనీ ఆవేదన చెందారు. పాలమూరు రంగారెడ్డి కోసం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే సర్వే నిర్వహించారనీ తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి తన భద్రతను కూడా పక్కన పెట్టారనీ, మూడు వెహికిల్స్ కాన్వాయ్ లో ప్రయాణం చేస్తున్నారనీ తెలిపారు. సింగరేణి బొగ్గు నిల్వలపై హరీశ్‌రావు తప్పుడు ప్రచారం మానుకోవాలనీ కోరారు. బిఆర్ఎస్ హయాంలో సింగరేణి కార్మికులను అణిచివేశారనీ పదవి పోగానే ఆర్టీసీ, సింగరేణి , కాళేశ్వరం గుర్తుకు వస్తున్నాయనీ ఎద్దేవా చేశారు.

## ఇసుక ఆదాయాన్ని పెంచాలి

### అక్రమ తవ్వకాలు, రవాణాపై పటిష్ట నిఘా ఉండాలి

### టిజిఎండిసి అధికారులతో మంత్రి వివేక్ వెంకటస్వామి సమీక్ష సమావేశం

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇసుక ద్వారా వచ్చే ఆదాయాన్ని పెంచడంతో పాటు అక్రమ ఇసుక తవ్వకాలు, రవాణాను పూర్తిగా అరికట్టేందుకు నిఘా వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని కార్మిక, ఉపాధి, గనులు భూగర్భ శాఖ మంత్రి డా. జి. వివేక్ వెంకటస్వామి అధికారులను ఆదేశించారు. శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలోని తన ఛాంబర్‌లో తెలంగాణ రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.



ఈ సందర్భంగా ఇసుక తవ్వకాల నిర్వహణ, రాష్ట్రవ్యాప్తంగా ఇసుక లభ్యత, ఆదాయం, ఆదాయ వృద్ధికి ఉన్న అవకాశాలు, నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లు, వ్యవస్థలో తీసుకురావాల్సిన మెరుగుదలలపై మంత్రి సమగ్రంగా సమీక్షించారు. అన్ని కార్యకలాపాల్లో పారదర్శకతకు ప్రాధాన్యత ఇవ్వాలని మంత్రి సూచించారు. ఇసుక రవాణాపై కట్టుదిట్టమైన పర్యవేక్షణ ఉండాలని అధికారులను ఆదేశించారు. లారీల కదలికలను నిరంతరం పర్యవేక్షించే బలమైన నిఘా వ్యవస్థ ద్వారా అక్రమ తవ్వకాలు, అక్రమ రవాణాను అరికట్టాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. టిజిఎండిసి డైరెక్టర్ అనుదీప్ దురిశెట్టి శాఖ చేపడుతున్న ఆదాయ వృద్ధి చర్యలు, పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం, అక్రమ మైనింగ్ నియంత్రణకు తీసుకుంటున్న చర్యల గురించి మంత్రికి వివరించారు. కొన్ని ప్రాంతాల్లో శాఖ ఎదుర్కొంటున్న సవాళ్లను కూడా ఆయన వివరించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో కీలక ఖనిజాలు, ఇతర ఖనిజాల అన్వేషణకు సంబంధించి కొనసాగుతున్న కార్యక్రమాలపై అధికారులు మంత్రికి నివేదిక సమర్పించారు. అన్వేషణ ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, ప్రాధాన్యత గల అంశాలపై సమగ్ర నివేదికలను అందజేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే సాండ్ బజార్ల పనితీరు, శాఖ నిఘా వ్యవస్థ, సిబ్బంది అవసరాలపై మంత్రి సమీక్ష నిర్వహించారు. రాష్ట్ర ఖనిజ వనరుల సమర్థ నిర్వహణ కోసం అమలు వ్యవస్థను మరింత పటిష్ఠం చేయడంతోపాటు పరిపాలనా సామర్థ్యాన్ని పెంచాలని అధికారులకు సూచించారు.

## రాకముందే తెరుచుకున్న లిఫ్టు డోరు!

### మహిళ మృతి, మనవడి పరిస్థితి విషమం

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), జూన్ 6, ప్రభాతవార్త:** ఖైరతాబాద్‌లోని ఆనంద్‌నగర్ కాలనీలో ఉన్న ఒక అపార్ట్‌మెంట్‌లో లిఫ్టు రాకముందే డోరు తెరుచుకోవడంతో గమనించిన ఒక మహిళ కాలు వేసి ప్రాణాలు కోల్పోగా ఆమె మనవడు తీవ్ర గాయాలపాలై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంఘటన ఇది. ఖైరతాబాద్ పోలీసుల కథనం ప్రకారం.. ఆనంద్‌నగర్ కాలనీలోని భవానీ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న విశాఖపట్నంకు చెందిన కె. రాధ(57) శుక్రవారం సాయంత్రం తన 15 నెలల మనవడు జాయ్‌ని ఎత్తుకొని కిందకు వెళ్లేందుకు లిఫ్టు వద్దకు వెళ్లారు. లిఫ్టు నాల్గో అంతస్థులోనే ఉందని భావించిన రాధ లిఫ్టు డోరు తీయగా అది రావడంతో లిఫ్టు ఉందని భావించిన ఆమె లోపలికి కాలు పెట్టింది. ఒక్కసారిగా మనవడితోపాటు నేరుగా గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న లిఫ్టుపై పడిపోయారు.

విషయం తెలుసుకున్న అగ్నిమాపక, డీఆర్ఎఫ్, ఖైరతాబాద్ పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని సహాయకచర్యలు చేపట్టారు. వారిని బయటకు తీసి రాధను నిమ్స్ ఆసుపత్రికి జాయ్‌ను కేర్ ఆసుపత్రికి తరలించారు. కాగా రాధ మృతిచెందినట్లు నిమ్స్ వైద్యులు ధృవీకరించారు. జాయ్‌కు తీవ్ర గాయలవ్వగా ఆసుపత్రిలో చికిత్సనందిస్తున్నారు. ఇదిలా ఉండగా లిఫ్టులో పడే సమయంలో మనవడి ప్రాణాలను కాపాడేందుకు ఆమె తన చేతులతో గట్టిగా పట్టుకొన్నట్లు గుర్తించామని వారిని లిఫ్టు గుంతలో నుంచి తీసిన అధికారులు తెలిపారు.



## యువత నైపుణ్యాభివృద్ధికి న్యాక్ సేవలు భేష్

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

### నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్‌కు జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మక గుర్తింపు

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** యువతలో నైపుణ్యాభివృద్ధికి న్యాక్ అధికారగణం చేస్తున్న కృషి సంతృప్తి ఫలితాలు ఇవ్వడమే కాకుండా వారికి అత్యధిక వేతనాలు లభించే విధంగా తోడ్పడుతున్నదని ఆర్అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. శనివారం రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మర్యా దపూర్వకంగా కలిసి ఆర్అండ్‌బి ఇంజినీర్లు విజయాలను పంచుకున్నారు. ఆర్ అండ్‌బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నేష నల్ అకాడమీ ఆఫ్ కన్స్ర క్షన్‌కు నిర్మాణ రంగంలో 'ఉత్తమ నైపుణ్యా భివృద్ధి కార్యక్రమం' విభాగంలో ప్రతిష్ఠాత్మక ప్లాటినం అవార్డు లభించిన సందర్భంగా అధికారులను ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ న్యాక్ డైరెక్టర్ జనరల్, సిఇ ఆర్అండ్‌బి క్యాసి ఎం. శ్రీనివాసరెడ్డికి ఐఎస్‌డిఎ ఇన్‌ఫ్రాకాన్ నేషనల్ అవార్డ్స్ లో ప్రభుత్వం సేవలో ఆర్ అండ్ బివిభాగంలో అత్యుత్తమ ప్రదర్శనకు గోల్డ్ అవార్డు రావడం గొప్పగా ఉందని అన్నారు..ఎన్ ఎసి బృం దాన్ని, ఎం. శ్రీనివాస రెడ్డిని అభినందిస్తూ, నిర్మాణ రంగంలో నైపు ణ్యాభివృద్ధి, యువతకు ఉపాధి కల్పన, నాణ్యమైన శిక్షణ కార్యక్రమాల అమలులో ఎన్ ఎం సి చేస్తున్న సేవలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణలు అందించి ఉపాధి అవకాశాలు కల్పించడంలో న్యాక్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. 2025-26 సంవత్సరంలో 21,016 మందికి వివిధ శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని దీనితో వారికి మంచి వేతనాలు వస్తోందని మంత్రి అన్నారు. భవిష్యత్తులో కూడా రాష్ట్ర యువతకు మరింత మెరుగైన శిక్షణ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా న్యాక్ ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. న్యూఢిల్లీలో జూన్ 5న ప్రదానం చేసిన ఈ అవార్డులు తెలంగాణ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి రంగానికి దక్కిన గౌరవంగా మంత్రి పేర్కొన్నారు.

## మర్పల్లిలో హోటల్ భవనం పైకప్పు కూలి నలుగురికి గాయాలు

### విచారం వ్యక్తం చేసిన మంత్రి రాజనర్సింహా

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** మర్పల్లిలో హోటల్ భవనం పైకప్పు కూలి నలుగురు గాయపడిన ఘటనపై వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విచారం వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లా మర్పల్లి మండల కేంద్రంలో ఉన్న హోటల్ భవనం పైకప్పు కూలి నలుగురు గాయపడిన ఘటనలో క్షతగాత్రులను సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికీ తరలించారు. గాయపడిన వారిలో ఇద్దరు స్థానిక ప్రవేట్ ఆసుపత్రికి వెళ్లగా, మిగిలిన ఇద్దరు సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వ ఆసుపత్రులో చికిత్స పొందుతున్న క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి సంగారెడ్డి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. ప్రవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మరో ఇద్దరి ఆరోగ్య పరిస్థితిపై డిఎంహెచ్‌వోను అడిగి మంత్రి వివరాలు తెలుసుకున్నారు. క్షతగాత్రులందరికీ మెరుగైన వైద్య సేవలను అందించేందుకు కృషి చేయాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యంతో నాశనమవుతోన్న విద్యావ్యవస్థ

### రూ.14వేల కోట్లు విడుదల కావాల్సి ఉంది

### ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరక్ష ్యంతో విద్యావ్యవస్థ నాశనమవుతుందని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణా రెడ్డి మండిపడ్డారు. శనివారం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ఇప్పటివరకు విడుదల చేయలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా, గత ప్రభుత్వానికి సంబంధించిన రెండు సంవత్సరాల బకాయిలు, ప్రస్తుత ప్రభుత్వానికి సంబంధించిన మూడు సంవత్సరాల బకాయిలు కలిపి 2022-23, 2023-24, 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలకు సంబంధించిన సుమారు రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇప్పటికీ విద్యార్థులకు విడుదల కాలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రెండున్నర సంవత్సరాలు పూర్తవుతున్నా, గత ప్రభుత్వానికి సంబంధించిన రెండు సంవత్సరాల బకాయిలు, ప్రస్తుత ప్రభుత్వానికి సంబంధించిన మూడు సంవత్సరాల బకాయిలు కలిపి 2022-23, 2023-24, 2024-25, 2025-26 విద్యా సంవత్సరాలకు సంబంధించి సుమారు రూ.14 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాల్సిన అవసరం ఉంది. కానీ గత మూడు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా విడుదల కాలేదన్నారు. పేద విద్యార్థులు చదువుకోవడం సమాజానికి, రాష్ట్రానికి, దేశానికి పెట్టుబడి. బియ్యం, గ్యాస్, ఇతర సంక్షేమ పథకాలు ఒకరోజు ప్రయోజనం ఇస్తాయి, కానీ విద్యపై పెట్టుబడి పెడితే ఆ విద్యార్థి భవిష్యత్తులో రాష్ట్రానికి, దేశానికి ఉపయోగపడే పౌరుడిగా ఎదుగుతాడు. అందుకే ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను ఖర్చుగా కాకుండా పెట్టుబడిగా చూడాలన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిలిచిపోవడంతో అనేక ఇంటర్మీడియట్, డిగ్రీ, ఉన్నత విద్యా కళాశాలలు సగానికి సగం మూతపడే పరిస్థితి వచ్చిందని, డ్రాప్‌అవుట్లు పెరుగుతున్నాయన్నారు. రాబోయే 10-15 రోజుల్లో ప్రభుత్వం ఫీ రీయింబర్స్‌మెంట్ విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి ఉద్యమం ఉధృతమయ్యే అవకాశం ఉంది. తెలంగాణ విద్యార్థుల భవిష్యత్తును కాపాడాలంటే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## మోడీ ప్రభుత్వ అసమర్థతతోనే నీట్-2026 పేపర్ లీక్

### కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్రప్రధాన్ రాజీనామా చేయాలి

### ఎఐఎస్ఎఫ్ జాతీయ ప్రధానకార్యదర్శి దినేష్ సి రంగరాజ్

**హైదరాబాద్, జూన్ 6, ప్రభాతవార్త:** కేంద్రంలో కొనసాగుతున్న నరేంద్రమోడీ ప్రభుత్వ అసమర్థతతోనే నీట్-2026 పేపర్ లీకేజీ అయిందని ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సి రంగరాజ్ విమర్శించారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. శనివారం నీట్, సిబిఎస్ఈ పేపర్ లీకేజీ ఘటనపై నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ అధ్వర్యంలో హైదరాబాద్‌లోని హిమాయత్ నగర్ వై జంక్షన్ వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి దినేష్ సి రంగరాజ్, జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ లు మాట్లాడుతూ.. మే 3న నిర్వహించిన నీట్-2026 పరీక్షలో దేశవ్యాప్తంగా సుమారు 22.79 లక్షల మంది విద్యార్థులు ఈ పరీక్ష రాశారని, నీట్ పేపర్ లీకేజీ, భారీ అక్రమాలు బయటపడటంతో కేంద్ర ప్రభుత్వం పరీక్షను రద్దు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇది కేవలం ఒక పరీక్ష వైఫల్యం కాదని, మోడీ ప్రభుత్వ పాలనా వైఫల్యానికి ప్రత్యక్ష నిదర్శనమన్నారు. పారదర్శకత, డిజిటల్, ఇండియా, అమృత కాలం అంటూ గొప్పలు చెప్పుకుంటున్న కేంద్ర ప్రభుత్వం, విద్యార్థులకు కనీస భద్రతతో పరీక్ష కూడా నిర్వహించలేకపోయిందని విమర్శించారు. పరీక్ష రద్దుతో లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యారని, పేద, మధ్యతరగతి కుటుంబాలు కోచింగ్, హాస్టల్, ప్రయాణ ఖర్చులతో ఆర్థికంగా కుదేలయ్యారన్నారు. 2024లో జరిగిన నీట్ పేపర్ లీక్ ఘటనపై దేశవ్యాప్తంగా ఆగ్రహం వ్యక్తమైనప్పటికీ, అప్పట్లో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోలేదన్నారు. అదే నిరక్ష ్యం ఇప్పుడు మరింత పెద్ద స్కాంగా మారిందని, ఇది యాదృచ్ఛికం కాదని, పరీక్షా వ్యవస్థను కోచింగ్ మాఫియా, అవినీతివలయం, కార్పొరేట్ ప్రయోజ నాలకు అప్పగించిన కేంద్ర ప్రభుత్వ విధానాల ఫలితమ న్నారు. దీనికి పూర్తి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, నీట్ పరీక్ష నిర్వహించిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్‌టిఏ)ను పూర్తిగా ప్రక్షాళన చేసి, అవినీతికి పాల్పడిన అధికారులను అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. నీట్-2026 పేపర్ లీకేజీపై సుప్రీంకోర్టు పర్యవేక్షణలో న్యాయ విచారణ జరపాలని, కోచింగ్ మాఫియా, అధికారుల, రాజకీయ సంబంధాలపై సమగ్ర దర్యాప్తు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో కేంద్ర ప్రభుత్వ విద్యార్థుల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు.




## టెన్త్ ఉత్తమ ఫలితాలు విద్యార్థులకు అభినందన సభ



పాడేరు,జూన్ 6, ప్రభాతవార్త:

విజయవాడ తుమ్మనపల్లి వారి క్షేత్రియ కళాక్షేత్రం లో గిరిజన సంక్షేమ శాఖ ఏర్పాటు చేసిన పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. ఈ అభినందన సభకు అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలో గల గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల దిగుమోధ పుట్టు సూపర్- 50 సెంటర్ విద్యార్థి ఉబ్బేటి దీపక్ తండ్రి వెంకటరావు పదో తరగతి ఫలితాలలో 583 మార్కులు సాధించి ఆశ్రమ పాఠశాలలలో రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకు, అల్లూరు జిల్లా స్థాయిలో మొదటి ర్యాంక్ సాధించినందుకు గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ట్టు సూపర్ 50 కోర్స్ డైరెక్టర్ ఆర్.ధర్మన్న అకాడమిక్ ఇన్ఫ్రక్చర్స్ టి. నాగేశ్వరరావు, జీవివి ప్రసాద్,,ఎస్ పూర్ణ చంద్ర, బాలరాజు, బోధన సిబ్బంది తల్లితండ్రులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థికి అకడమిక్ కో- ఆర్డినేటర్లు జీవివి ప్రసాద్,ఎస్.. పూర్ణచందర్,ఏం.. బాలరాజు అభినందించారు.

## పశువుల అక్రమ రవాణాపై పోలీసుల గట్టి నిఘా



దుంబ్రిగుడ, జూన్ 6, ప్రభాతవార్త:

మైదాన ప్రాంతంలో అక్రమంగా తరలిపోతున్న అక్రమ పశువుల రవాణాపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. ఈ విషయంపై స్థానిక ఎస్సై సురేష్ తెలిపిన వివరాలు ఒడిశా కేంద్రంగా అరుకు నుంచి దుంబ్రిగుడ మండల మీదుగా మైదాన ప్రాంతానికి తరలిస్తున్న అక్రమ పశువుల రవాణా నిలుపుదల చేయడం జరిగిందన్నారు. మండల కేంద్రానికి సమీపంలోని జాతీయ రహదారిలోని చాపరాయి కూడలిలో శుక్రవారం రాత్రి వాహనాల తనిఖీ చేపడుతుండగా కంటైనర్లో తరలిస్తున్న 23పశువుల అక్రమ రవాణాను గుర్తించడం జరిగిందన్నారు. సంబంధిత నిర్వాహకుల వద్ద ఎటువంటి ఆధారం లేక పోలీసు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. ఆధారాలు లేని అక్రమ పశువుల రవాణాదారులు ముగ్గురిపై చర్య తీసుకుని, స్థానిక పశుసంవర్ధశాఖ అధికారిణి రాజశ్రీ ద్వారా వైద్య పరీక్షలను నిర్వహించి సింహాచలం గోశాలకు తరలించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు అక్రమ పశువుల రవాణా జరిగితే సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.

## వేసవి శిబిరాలతో చిన్నారులకు విజ్ఞానం

దుంబ్రిగుడ, జూన్ 6, ప్రభాతవార్త:



వేసవి శిక్షణ శిబిరాలతో చిన్నారుల్లో విజ్ఞానం పెంపుకు దోహదపడిందని రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ సుబ్బారావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో ఆ శాఖ అధి కారిణి సునీత ఆధ్వర్యాన ముగింపు కార్యక్రమాన్ని నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన పీఠికకు వేదికగా నిలుస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటువంటి విజ్ఞాన శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు అనంతరం చిన్నారులకు జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు సింహాద్రి, ఆఫీసు సబ్ అసిస్టెంట్ సుబ్బారావు, చిన్నారులు పాల్గొన్నారు.

## సుంకరమెట్ట శాఖ తపాలా కార్యాలయాన్ని సందర్శించిన సిపిఎంజి

### చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్‌కు ఘన స్వాగతం పలికిన ఏపీఓ కిషోర్



అరకు రూరల్, జూన్ 6, ప్రభాతవార్త :


అరకులోయ మండలంలోని సుంకరమెట్ట పంచాయతీ కేంద్రంలో ఉన్న శాఖ తపాలా కార్యాలయం ను శనివారం ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ ( సి పి ఎం జి ) బి పి శ్రీదేవి, విశాఖపట్నం రీజినల్ పోస్ట్ మాస్టర్ జనరల్ వి ఎస్ జయశంకర్ తో కలసి సందర్శించారు. అల్లూరి జిల్లా పర్యటనలో భాగంగా అరకలోయకు విచ్చేసిన ఆమె ముందుగా సుంకరమెట్ట శాఖాతపాల కార్యాలయమును సందర్శించి , అక్కడ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు . అలాగే రికార్డులను పరిశీలించి వివరాలను సేకరించారు. అనంతరం సి పి ఎం జి అరకలోయకు చేరుకొని స్థానిక అక్షయ ఇన్ సమావేశ మందిరంలో పోస్టల్ పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జి బి శ్రీదేవి మాట్లాడుతూ ప్రజల ఆర్థిక శ్రేయస్సును కోరుతూ రిస్క్ లేని స్థిరమైన, ఆకర్షణీయమైన రాబిడి కోసం భారత ప్రభుత్వం ఇండియా పోస్ట్ ద్వారా అనేక చిన్న పొదుపు పథకాలను అందిస్తోందని తెలియజేశారు. వీటిలో 100 శాతం ప్రభుత్వ భద్రత ఉంటుందని చెప్పారు. సుకన్య సమృద్ధి యోజన , సీనియర్ సిటిజన్ సేవింగ్ స్కీం, పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్ , పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ , రికరింగ్ డిపాజిట్, ఎఫ్ డి , మహిళల కోసం ప్రత్యేకంగా అందిస్తున్న మహిళ సమ్మన్ సేవింగ్ సర్టిఫికెట్, పి ఎల్ ఐ తదితర పథకాల గురించి ఈ సందర్భంగా సిపిఎం జి వివరించారు . కాగా అరకులోయ పర్యటనలో భాగంగా సిపిఎంజి బి పి శ్రీదేవి కాసేపు దింస్సా కళాకారులు ప్రదర్శించిన దింస్సా నృత్యం లో పాల్గొన్నారు. అంతకుముందు సుంకరమెట్ట చేరుకున్న సి పి ఎం జి బిపి శ్రీదేవి, పోస్టుమాస్టర్ జనరల్ వి ఎస్ జయ శంకర్ లకు అనకాపల్లి ఎస్ పి ఓ చుక్క శ్రీనివాసరావు, అరకులోయ ఐపిఓ కిషోర్ తమ సిబ్బందితో కలిసి ఘన స్వాగతం పలికారు . ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## హైవే రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం విద్యుత్ లైన్ల మరమ్మతులు

పాడేరు,జూన్6, ప్రభాతవార్త:

ఈ నెల 7వ తేదీ ఆదివారం ఉదయం 05:30 గంటల నుండి 8వ తేదీ సోమవారం మధ్యాహ్నం 2:00 గంటల వరకు 516 ఈ హైవే రోడ్డు విస్తరణ పనుల నిమిత్తం పాడేరు డి విజన్ లోని 132 కేవీ అరకు - టి బి వర ఫీడర్ సర్క్యూట్ - లైన్ క్లియర్ తీసుకుంటారు, సర్క్యూట్ -II మాత్రమే సర్వీస్ లో ఉండును. సర్క్యూట్‌లో ఏదైనా సాంకేతిక కారణం వలన విద్యుత్ సరఫరాకు అంతరాయం వచ్చిన యెడల వినియోగదా రులు గమనించి సహకరించవలసిందిగా పాడేరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పీ. వేణుగోపాల్ పేర్కొన్నారు.

## గిరిజన గ్రామాల్లో మత బోధనలపై పాస్టర్స్ ఫెలోషిప్ కీలక నిర్ణయం!



గూడెం కొత్తవీధి, జూన్ 6, (ప్రభాతవార్త):

జీకే వీధి మండల పాస్టర్స్ ఫెలోషిప్ అనుమతి లేకుండా గిరిజన గ్రామాల్లోకి మత బోధకులు ఎవరూ రావద్దని పాస్టర్స్ సంఘం జాతీయ సలహాదారు తిమోతి, మండల అధ్యక్షుడు రాజు స్పష్టం చేశారు. శనివారం జీకే వీధి మండల కేంద్రంలో పాస్టర్ల అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇటీవల అభినయదర్శన్ అనే ఒక నకిలీ పాస్టర్ మండలంలో స్వయంగా తనపై తానే దాడి చేయించుకుని, స్థానిక మతబోధకులను తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని మండిపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇకపై గిరిజన గ్రామాల్లో మత బోధనలు చేయాలనుకునే వారు ఖచ్చితంగా మండల పాస్టర్ల ఫెలోషిప్ ముందస్తు అనుమతి తీసుకోవాలని, ఈ మేరకు కమిటీలో ఏకగ్రీవంగా తీర్మానించామని వారు వెల్లడించారు. ఈ సమావేశంలో మండలంలోని పలువురు పాస్టర్లు, క్రైస్తవ ప్రతినిధులు పాల్గొన్నారు.

## మీ భూమి - మీ హక్కు ద్వారా భూ హక్కులు, రికార్డులపై ప్రజలకు అవగాహన

గూడెం కొత్తవీధి,జూన్ 6 (ప్రభాతవార్త):

మండలంలోని రింతాడ గ్రామపంచాయతీ పరిధిలోని అరిటిచెట్లు వీధి, కొరపల్లి,కాకరపాడు గ్రామాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో "మీ భూమి - మీ హక్కు" కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. భూములకు సంబంధించిన హక్కులు, భూ రికార్డుల నిర్వహణ, భూ సమస్యల పరిష్కారం, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు గ్రామస్తులకు భూ హక్కుల పరిరక్షణ,రికార్డుల నవీకరణ,భూ వివాదాల పరిష్కార విధానాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రింతాడ పంచాయతీ ప్రధాన కార్యదర్శి గబులంగి గణేష్,జీ.కే వీధి మండల జనసేన అధ్యక్షుడు కొయ్యంబాలు,రెవెన్యూ శాఖ అధికారులు దుమ్యంతి సత్యనారాయణ,వీఆర్వో అశోక్,పాంగి శ్రీను,గ్రామ పెద్దలు గెమ్మెల యేసుబాబు,పీసా కార్యదర్శి జాన్ ప్రసాద్, లోత పెద్దబ్బాయి,నవీన్, వరుణ్,త్రినాథ్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ప్రజలు తమ భూములకు సంబంధించిన సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలను తెలుసుకోవడంతో కార్యక్రమం విజయవంతమైందని నిర్వాహకులు తెలిపారు.

## మినుములూరు జలపాతం అద్భుతం

### - ఎంజాయ్ చేస్తున్న పర్యాటకులు
### - పర్యాటకంగా అభివృద్ధి చేస్తే గిరిజన యువతకు ఉపాధి





పాడేరు,జూన్ 6, ప్రభాతవార్త:

అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలం మినుములూరు గ్రామానికి కిలోమీటరన్నర దూరంలో అద్భుతమైన జలపాతం కనువిందు చేస్తుంది. ఈ ఏడాది ఎండాకాలం తీవ్ర రూపం దాల్చడంతో మైదాన ప్రాంతాల నుంచి మినుములూరు జలపాతానికి పర్యాటకులు వస్తూ జలపాతం లో స్నానాలు చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారు. ఎండాకాలం అయినా కొండ ప్రాంతాల నుంచి నీరు ప్రవహిస్తూ రాళ్ల మధ్య నుంచి సవర్‌నుంచి వచ్చేలా నీళ్లు కిందకు జారుతూ పడటంతో ఈ జలపాతం పర్యాటకులను కట్టిపడేస్తుంది. దీంతో ఈ సీజన్లో మినుములు జలపాతానికి మైదాన ప్రాంతాల నుంచి అలాగే ఏజెన్సీ నలుమూలల నుంచి పర్యాటకులు వచ్చి ఎంజాయ్ చేస్తూ వెళ్తున్నారు. మినుములు జలపాతం ప్రాంతం ప్రమాద రహితంగా ఉండటంతో ఈ జలపాతం సందర్శించడానికి పర్యాటకులు ఇష్టపడుతున్నారు. అంతే కాకుండా జలపాతం లో స్నానాలు చేస్తూ సెల్ఫీలు దిగుతూ తన్మయం చెందుతున్నారు. గత రెండేళ్ల క్రితం. ఈ జలపాతాన్ని మినుములూరుగ్రామానికి చెందిన లంకెల విశ్వేశ్వరరావు నాయకత్వంలో మినుములూరు యువకులుఈ జలపాతాన్ని కనుగొన్నారు. దీంతో పర్యాటకులు జలపాతం వరకు వాహనాల్లో వెళ్లే విధంగా గిరిజన యువకులు శ్రమదానం చేసి రహదారులు నిర్మించి వాహనాలు జలపాతం ప్రదేశం వరకు వెళ్లేలా రోడ్డు నిర్మించారు. అంతేకాకుండా కాకుండా పర్యాటకులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా రోడ్డు నుంచి జలపాతం వరకు నడుచుకుంటూ వెళ్లేలా రహదారిని ఏర్పాటు చేశారు జలపాతం కి వెళ్లే ముందు కొండపై నుంచి ప్రకృతి అందాలు వీక్షించేందుకు ఎంతో అనువుగా ఉన్నా బండ రాళ్లు ఉండటంతో మరింత ఆకర్షణీయం. ఈ ప్రకృతి అందాలను సెల్ కెమెరాల్లో బంధించేందుకు ఎంతో అనువుగా ఉంది. దీంతో జలపాతాన్ని సందర్శించడానికి వస్తున్న పర్యాటకులతో ఈ ప్రాంతం సందడిగా మారింది. ప్రతీ రోజు సుమారు 300 కు పైగా పర్యాటకులు ఈ జలపాతాన్ని సందర్శిస్తూ ఎంజాయ్ చేస్తూ వెళ్తున్నారు . ఒకసారి మినుములు జలపాతాన్ని సందర్శించిన పర్యటన మళ్లీమళ్లీ ఈ జలపాతాన్ని సందర్శించదానికి ఆశక్తి చూపుతున్నారు. ఎన్నో ఏళ్లుగా జలపాతం ఉన్నా స్థానిక యువకుడు లంకెల విశ్వేశ్వరరావు, మరికొంత మంది యువకులుఅటువైపుగా వెళ్లి ఈ జలపాతాన్ని చూసి వెలుగులోకి తీసుకొచ్చారు. పర్యాటకులకు సౌకర్యంగా ఉండేలారోడ్డు నిర్మాణం.. రోడ్డు నుంచి జలపాతానికి వెళ్లే మార్గాన్ని సదులు చేసి వెళ్లడానికి వీలుగా పలు నిర్మాణ పనులను చేపట్టారు. జలపాతం మినుములు ప్రధాన రహదారి నుంచి కిలోమీటన్నర దూరంలో ఉండడంతో పర్యాటకులకు ఈజీ ప్రయాణంగా మారింది. ఇటీవ నుంచి పర్యాటకుల తాకిడి ఎక్కువ కావడంతో సందర్శకుల నుంచి నిర్వాహకులు పది రూపాయలు ఎంట్రీ ఫీజును వసూళ్లు చేస్తున్నారు. జలపాతం అద్భుతంగా ఆకర్షణీయంగా. ప్రమాద రహితంగా ఉండటమే కాకుండా చుట్టుపక్కల ప్రదేశాలు ఎంతో ఆహ్లాదకరంగా కనువిందు చేయడంతో పర్యాటకలు ఎంజాయ్ చేస్తూ వెళ్తున్నారు. మినుములూరు జలపాతం పూర్తిస్థాయిలో పర్యాటకులు సౌకర్యార్థం అభివృద్ధి చేస్తే రెట్టింపు పర్యాటకులు రావడంతో పాటు మినుములూరు ప్రాంత అభివృద్ధి తోపాటు స్థానిక గిరిజన యువకులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడనున్నాయి. మన్యంలో ఉన్న జలపాతాలకు ఏ మాత్రం తీసుకుపోకుండా అన్ని హంగులతో మినుములూరు జలపాతం ఉంది. అంతేకాకుండా జలపాతం పై ఉన్న కొండను ఎక్కి వ్యూపాయింట్ నుంచి చూస్తే ప్రకృతి ప్రసాదించిన అందాలు మధ్యమధ్యలో పంట పొలాలు ఎంతో ఆకర్షణీయంగా దర్శనం ఇస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం, పర్యాటక శాఖ,స్థానిక ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిఈ జలపాతాన్ని ఒక సారి సందర్శించి ఈ ప్రాంతాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేస్తే పర్యాటకులు తాకిడి ఎక్కువై మినుములూరు జలపాతానికి రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఖ్యాతి అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా పాడేరు నుంచి విశాఖకు వెళ్లె మార్గమధ్యలోనే మినుములూరు మినుములు జలపాతం ఉంది. గిరిజనులు ఆరాధ్య దైవం శ్రీ మోదకొండమ్మ అమ్మవారి పాదాలకు సమీపంలో ఉండటమే కాకుండా డల్లాపల్లి కి సైతం దగ్గరగా ఉన్న ఈ జలపాతం ప్రదేశాన్ని పర్యాటక శాఖ ఐటిడిఏ పర్యాటకంగా అభివృద్ధి చేస్తే ఈ ప్రాంత గిరిజన యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా పర్యాటకంగా అభివృద్ధి జరిగే అవకాశాలు మాత్రం మెండిగా ఉన్నాయి.

## దివ్యాంగ పిల్లలకు అండగా ప్రభుత్వం సహాయ పరికరాలు

### కలెక్టర్ టి.నిశాంతి



పాడేరు,జూన్6, ప్రభాతవార్త:

జిల్లా ప్రత్యేక అవసరాలు గల (దివ్యాంగ) పిల్లల సమగ్ర వికాసానికి ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ టి.నిశాంతి వెల్లడించారు. సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో, ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్ రిసోర్స్ పర్సన్స్ సమన్వయంతో దివ్యాంగ విద్యార్థులకు అవసరమైన సహాయ పరికరాలు 11 మండలాలకు సంబంధించి స్పెషల్ లీగల్లి రికగ్నైజడ్ డిసబిలిటీస్ కి, ఫిజికల్ డిసబిలిటీస్ వారికి 6మందికి, సెన్సరీ డిసబిలిటీస్ 4 మందికి, న్యూరో డెవలప్ మెంటల్ 3 మందికి, క్రోనిక్ న్యూరాజికల్ ఇద్దరు పిల్లలకు, బ్లైండ్ డిజార్డ్ ముగ్గురు పిల్లలకు, ఇతర కేటగిరీస్ వారికి ము 3, మొత్తం జిల్లాలో 185మందికి వివిధ రకాల ప్రత్యేక కిట్స్ అలాగే విద్యా కిట్ల పంపిణీ కార్యక్రమం జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ చేతులు మీదుగా పంపిణి నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సంవత్సరం మార్చి నెలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లల కోసం ప్రత్యేకంగా మెడికల్ అసెస్‌మెంట్ క్యాంపులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ క్యాంపులలో నిపుణులైన వైద్యుల ద్వారా ప్రతి బిడ్డను క్షుణ్ణంగా పరీక్షించి, వారికి ఎలాంటి పరికరాలు అవసరమనేది గుర్తిస్తామన్నారు. వైద్యుల సిఫార్సుల మేరకు 'అలింకో' సంస్థకు నివేదికలు పంపి, ప్రభుత్వం ద్వారా వీల్ చైర్స్, వాకింగ్ స్టిక్స్, జనరల్ ఎడ్యుకేషన్ కిట్లు,అంధ విద్యార్థుల కోసం బ్రెయిలీ కిట్లను ఉచితంగా సమకూర్చినట్లు పేర్కొన్నారు. ఈ రోజు లబ్ధిదారులైన పిల్లలందరికీ ఈ సహాయక సామగ్రిని అందజేశామని, దీనిని విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ, ట్రైబల్ వెల్ఫేర్ డిడి పిబికె పరిమళ, సమగ్ర శిక్షా అధికారి స్వామి నాయుడు, సిబ్బంది, రిసోర్స్ పర్సన్లు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రుణాలను సద్వినియోగం చేసుకోండి



దుంబ్రిగుడ, జూన్ 6 , ప్రభాతవార్త:

ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న రుణాలను పొంది తద్వారా వ్యవసాయ అభివృదిని పెంపొందించుకుని కోవాలని పీఏసీఎస్ బ్యాంక్ చైర్మన్ సుబ్బారావు ఆకాంక్షించారు. స్థానిక పీఏసీఎస్ శాఖ కార్యాలయంలో మండలంలోని 14మంది వ్యవసాయ రైతులకు రూ.67.90 లక్షలను రుణాలను శనివారం పంపిణీ చేశారు. రుణాలను తీసుకున్న లబ్దిదారులు వ్యవసాయ అభివృద్ధిని కాంక్షించి సకాలంలో రుణాలను చెల్లిస్తే భవిష్యత్తులో మరింత మందికి తోడ్పాటునిచ్చే వారమవుతామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆశాఖ కార్యదర్శి కేశ్వరరావు, గిరిజన రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం లబ్ధిదారులు సచివాలయాల్లో ధ్రువీకరణ ప్రక్రియ పూర్తి చేసుకోవాలి: ఎంపీడీవో

గూడెం కొత్తవీధి, జూన్ 6, (ప్రభాతవార్త):



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న "తల్లికి వందనం" పథకం కింద నిధులు త్వరలోనే లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్న నేపథ్యంలో అర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు వెంటనే నమోదు ప్రక్రియ పూర్తి చేసుకోవాలని ఎంపీడీవో బి.హెచ్.వీ రమణబాబు సూచించారు. ఒకటో తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు తమ సమీప గ్రామ సచివాలయాలను సందర్శించి వెల్ఫేర్ అసిస్టెంట్ల వద్ద అవసరమైన నమోదు, ధ్రువీకరణ ప్రక్రియలను పూర్తి చేసుకోవాలని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు. ఇంకా వెరిఫికేషన్ చేయించుకోని వారు ఆలస్యం చేయకుండా వెంటనే ధ్రువీకరణ చేయించుకోవాలని కోరారు. విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న ఈ ఆర్థిక సహాయాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని తమ పిల్లల ఉన్నత విద్యకు తోడ్పాటు అందించాలని ఎంపీడీవో రమణబాబు పేర్కొన్నారు. పథకానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం గ్రామ సచివాలయాలను సంప్రదించాలని సూచించారు.

## నేటి నుంచి పాడేరు ఘాట్‌లో అమ్మవారి పాదాలు జాతర




పాడేరు,జూన్6, ప్రభాతవార్త:

పాడేరు ఘాట్‌లో ఉన్న మోదకొండమ్మ వారి పాదాలు జాతర మహోత్స వాలు ఈ నెల 7 వ తేదీ ఆదివారం నుంచి 9వ తేదీ మంగళవారం వరకు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు పాదాలు నిర్వాహకులు పేర్కొన్నారు. జాతర మహోత్సవాల్లో అమ్మవారి భక్తులు అధిక సంఖ్యలో హాజరై జాతరను విజయవంతం చేయవలసిందిగా నిర్వాహకులు కోరారు.

## కలెక్టరేట్ అధికారులు, సిబ్బందికి 'హార్ట్‌ఫుల్‌నెస్' ధ్యానంపై అవగాహన సదస్సు

పాడేరు,జూన్ 6, ప్రభాతవార్త:



అల్లూరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం జిల్లా అధికారులకు కలెక్టరేట్ అధికారులకు, సిబ్బందికి "హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ" ఆధ్వర్యంలో ధ్యానం, మానసిక ఉల్లాసంపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతిరోజూ విధుల్లో ఒత్తిడిని ఎదుర్కొనే సిబ్బంది అందరి కోసం, మానసిక ప్రశాంతతను చేకూర్చే ఉద్దేశ్యంతో ఈ మెడిటేషన్ (ధ్యాన) కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇక్కడికి విచ్చేసి సిబ్బందికి ధ్యాన పద్ధతులపై అవగాహన కల్పిస్తున్న హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధులకు జిల్లా యంత్రాంగం తరపున ధన్యవాదాలు తెలియజేశారు. సదస్సుకు హాజరైన ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ఈ ధ్యాన ప్రక్రియలో పాల్గొని లబ్ధి పొందాలని ఆమె కోరారు. కలెక్టరేట్ సిబ్బందిలో మానసిక అలసటను దూరం చేసి, రిలాక్సేషన్ (విశ్రాంతి) మరియు మానసిక అవగాహనను పెంపొందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని స్పష్టం చేశారు. హార్ట్‌ఫుల్‌నెస్ కమిటీ సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని రూపొందించామని తెలుపుతూ, శిక్షణ ప్రారంభం కావడానికి ముందు సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడవలసిందిగా జిల్లా కలెక్టర్ నిషాంతి. టి వారిని జాయింట్ కలెక్టర్ తిరుమాని శ్రీపూజ వారు ఆహ్వానించారు. ఈ కార్యక్రమం సంబంధించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సదస్సులో హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ప్రతినిధులు హైదరాబాద్ నుండి ఏ.ఎస్.ఆర్ జిల్లాకు హాజరైన అధికారులకు, సిబ్బంది మానసికవు పని ఒత్తిడిని నుండి జయించేందుకు ఉపయోగపడే ధ్యాన ప్రక్రియలను, మెళకువలను వివరిస్తారని, కార్యక్రమంలో కలెక్టరేట్ సిబ్బంది, వివిధ విభాగాల అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొవాడవల్ల వారికి ఈ వారు తెలియజేసే ప్రక్రియను విని మీ మానసిక ఉల్లాసానికి ఈ ధ్యానం ఎంతో తోడ్పడుతుందని, ప్రతినిత్యం కార్యాలయంలో పని ఒత్తిడి ఉంటుందని, అందుకు ఈ ధ్యానం నుండి ప్రశాంతత, విముక్తి సమకూరుస్తుందని ప్రతి ఒక్కరూ ధ్యానంలో పాల్గొని మైండ్ ను ప్రశాంతంగా ఉండేవిధంగా చూసుకోవాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు కలెక్టరేట్ సిబ్బంది, వివిధ విభాగాల శాఖ అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పెన్షన్ ఆశావహులకు అధికారుల శుభవార్త..?

### అవసరమైన ధ్రువపత్రాలు సిద్ధం చేసుకోవాలని సూచన

కొయ్యూరు, జూన్ 6 , ప్రభాతవార్త :

కొత్త పెన్షన్ లకై దరఖాస్తు చేసుకునేందుకు ఎప్పుడా? ఎప్పుడా? అని ఎదురుచూస్తున్న అర్హులైన అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వంతో పాటు, స్థానిక మండల అధికారులు సూచాయగా శుభవార్త అందించారు. ఈనెల 12 నుంచి ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకునేందుకు సైట్ ఓపెన్ అవుతుందని అధికారులు అంటున్నారు. దీనితో మండలంలోని కొత్త పెన్షన్‌లకై ఎదురుచూస్తున్న అర్హులైన వితంతువులు, వృద్ధులు, వికలాంగులు అవసరమైన కుల, ఆదాయ తదితర ధ్రువపత్రాలను సిద్ధం చేసుకునేందుకు మీసేవ కేంద్రాల చుట్టూ తిరుగుతున్నారు. అయితే వికలాంగులు మండలంలో సదరమ్ క్యాంప్ నిర్వహణకు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని వికలాంగులు కోరుతున్నారు.

## కృత్రిమ మేధస్సు సాంకేతికతను వినియోగించుకోవాలి

### పిల్లల శారీరక, మానసిక ఎదుగుదల లోపాలను ప్రాథమిక దశలోనే గుర్తించాలి

కొయ్యూరు, జూన్ 6, ప్రభాతవార్త :




కృత్రిమ మేధస్సు సాంకేతికతను వినియోగించుకొని పిల్లల మానసిక, శారీరక ఎదుగుదలను అంగన్వాడి కార్యకర్తలు ముందుగానే గుర్తించాలని సిడిపిఓ దేవమణి, రాజేంద్రపాలెం వైద్యాధికారి జగదీష్ సూచించారు. కృత్రిమ మేధస్సు సాంకేతికతను ఉపయోగించి, 0 నుండి 6 సంవత్సరాల వయస్సు గల పిల్లల శారీరక, మానసిక, ఎదుగుదల లోపాలను ప్రారంభ దశలోనే గుర్తించే ఒక ఆధునిక పద్ధతి పై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణా తరగతులను కొయ్యూరు ఐసిడి యస్ సిడిపిఓ దేవమణి ఆధ్వర్యంలో రెండవ రోజు శనివారం ప్రాజెక్టు పరిధిలోని రాజేంద్రపాలెం, చింతలపూడి, కంఠారం, మర్రి పాలెం, నడింపాలెం సెక్టార్ అంగన్వాడీ కార్యకర్తలకు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఅంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లల ఆరోగ్యాన్ని, ఎదుగుదలను పర్యవేక్షించడంలో మనకు సహాయపడటానికి ఈ టెక్నాలజీని తీసుకురావడం జరిగిందన్నారు. అంగన్‌వాడీల్లో పిల్లల బరువు, ఎత్తు, మైల్‌స్టోన్స్ (నడక, మాటలు) మాన్యువల్‌గా రికార్డ్ చేస్తారు. కానీ కృత్రిమ మేధస్సు స్క్రీనింగ్ ద్వారా:మొబైల్ వాడకం, అంగన్వాడీ టీచర్లు ఒక ప్రత్యేకమైన నవచేతన యాప్‌ను ఉపయోగిస్తారన్నారు. ఫోటోలు, వీడియోల విశ్లేషణ, బాబు లేదా పాప నడుస్తున్నప్పుడు, మాట్లాడుతున్నప్పుడు తీసిన చిన్న వీడియో లేదా ఫోటోను ఈ యాప్‌లో అప్‌లోడ్ చేస్తారన్నారు. కృత్రిమ మేధస్సు సిస్టమ్ ఆటోమేటిక్‌గా ఆ పిల్లల వయస్సుకు తగ్గట్టుగా ఎదుగుదల ఉందా? లేదా? అని విశ్లేషిస్తుందన్నారు.

**దీని వల్ల ముఖ్యమైన ఉపయోగాలు**

ప్రారంభ దశలోనే గుర్తింపు పిల్లలలో వచ్చే గుడ్డితనం, వినికిడి లోపాలు, మాటలు రాకపోవడం, లేదా 'ఆటిజం' వంటి మానసిక ఎదుగుదల లోపాలను 6 సంవత్సరాల లోపే గుర్తిస్తే పూర్తిగా నయం చేసే, లేదా మెరుగుపరిచే అవకాశం ఎక్కువ ఉంటుందని సిడిపిఓ వివరించారు. 0 - 6 సంవత్సరాల పిల్లలు యొక్క శారీరక, మానసిక ఎదుగుదల కు, ఆరోగ్యం పై శ్రద్ధ తీసుకోవాలని సలహాలు, సూచనలు చేసారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు , బిపిసి సోమశేఖర్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ప్రాణభద్రత, సామాజిక శాంతి భద్రత.. పోలీస్ బాధ్యత..!

### కాకరపాడు జంక్షన్‌లో వాహనచోదకులు, గ్రామస్తులకు పోలీస్ అవగాహన



కొయ్యూరు, మే 6 ప్రభాతవార్త :

ప్రజల ప్రాణభద్రత, సామాజిక శాంతిభద్రత.. పోలీసుల బాధ్యతని కొయ్యూరు సీఐ బి. శ్రీనివాసరావు, ఎస్సై కిషోర్ వర్మ అన్నారు. ప్రజల ప్రాణ భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ లక్ష్యంగా శనివారం సాయంత్రం కొయ్యూరు సిఐ, ఎస్సై ఆధ్వర్యంలో వారి పోలీసు సిబ్బందితో కలిసి మండలంలోని కాకరపాడు జంక్షన్ లో ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ద్విచక్ర వాహనదారులు, నాలుగు చక్రాల వాహనదారులు, ఇతర వాహనాల పత్రాలను తనిఖీ చేసారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మోటారు వాహనాల చట్టం ప్రకారం జరిమానాలు విధిస్థామన్నారు. రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అనంతరం కాకరపాడు గ్రామ ప్రజలు, ప్రయాణికులు, యువతకు రోడ్డు భద్రత, మహిళలపై నేరాల నివారణ, ఎన్‌డీపీఎస్ చట్టం, సైబర్ నేరాలు వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వ్యక్తి, కుటుంబం సమాజంపై కలిగే దుష్పరిణామాలను వివరించి, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. గ్రామాల్లో ఎవరైనా గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలు లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాల గురించి ప్రజలకు అవగాహన కల్పించి, అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, నకిలీ లోన్ యాప్‌లు, క్యూఆర్ కోడ్ మోసాలు, ఓటీపీలు, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించరాదని సూచించారు. సైబర్ మోసాలకు గురైనట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్‌కు ఫిర్యాదు చేయాలని తెలియజేసారు. మహిళలపై జరిగే నేరాల నివారణలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, మహిళల భద్రతకు భంగం కలిగించే చర్యలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ముఖ్యంగా గూడ్స్ వాహనాలలో ప్రయాణికులు ప్రయాణించడం చట్టవిరుద్ధమని, అటువంటి ప్రయాణాలు ప్రమాదాలకు కారణమై ప్రాణనష్టానికి దారితీసే అవకాశం ఉందని ప్రజలకు ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. గూడ్స్ వాహన యజమానులు, డ్రైవర్లు ప్రయాణికులను ఎక్కించకూడదని హెచ్చరించారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ, చట్టబద్ధమైన మార్గాల్లో ప్రయాణించి, నేరాల నియంత్రణలో పోలీసులకు సహకరించాలని కోరారు.

## నేటి నుంచి నక్కల పుట్టు అమ్మవారి జాతర ప్రారంభం

పాడేరు,జూన్ 6, ప్రభాతవార్త:

పాడేరు మండలం నక్కలపుట్టు గ్రామ దేవత శ్రీ మోద కొండమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు ఈనెల7వ తేదీ ఆదివారం ఘనంగా ప్రారంభం కానున్నాయి. జాతర మహోత్సవాలు 7,8,9 తేదీల్లో నక్కల పుట్టు లో జరగనున్నాయి. నక్కలాపుట్టు జంక్షన్ లో శతకంపట్టు ప్రత్యేకంగా నిర్వాహకులు ఏర్పాటు చేసారు. మామిడి తోటలో ఉన్న అమ్మవారి ఆలయంలో ఉన్న ఉత్సవ విగ్రహాన్ని,ఘటాన్ని,పాదాలకు గ్రామ పెద్దలు,ఉత్సవ నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి డప్పువాయ్యాలతో ఊరేగింపుగా శతకం పట్టు వద్దకు వచ్చి అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని,ఘటాలను,పాదాలను ప్రతిష్ఠ చేస్తారు. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవాసి అనుపు ఉత్సవం మంగళవారం నిర్వహిస్తారు. అనుపు ఉత్సవానికి అధిక సంఖ్యలో అన్ని వర్గాల ప్రజలు హాజరై ఘనంగా ఊరేగింపు నిర్వహించి ఆలయంలో ఉత్సవవిగ్రహాన్ని,పాదాలను,ఘటాలను ఉంచడంతో జాతర ముగుస్తుంది.

7vzm15:7vzm15.qxd 06-06-2026 23:57 Page 1



# విజయనగరం రూపురేఖలు మారేలా అభివృద్ధి

## మౌలిక సదుపాయాలు కల్పనకు రూ.10 కోట్లు నిధులు

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి : ప్రణవ్ గోపాల్

విజయనగరం,జూన్ 6, ప్రభాతవార్త :



విజయనగరం రూపురేఖలు మారేలా మున్సిపాలిటీ పరిధిలో మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు కేటాయించడం జరిగిందని విఎంఆర్‌డిఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ అన్నారు. విజయనగరం రైతు బజార్ కూడలి వద్ద విఎంఆర్‌డిఏ మంజూరు చేసిన రూ.10 కోట్ల తో చేపడుతున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన గావించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు, మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, విజయనగరం మున్సిపాలిటీ కమిషనర్ బాల స్వామి, బీజేపీ నాయకులు రాజేష్ వర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ విజయ నగరం మున్సిపాలిటీ అభివృద్ధే ధ్యేయంగా విఎంఆర్‌డిఏ ద్వారా నిధులు కేటాయించడం జరుగుతుందని, ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు కృషితో విజయనగరం మున్సిపాలిటీ లో అన్ని వార్డుల్లో రహదారులు, కాలువలు, కల్వర్టు లు, విద్యుత్ దీప స్తంభాలు ఏర్పాటు వంటి తదితర 100 పనుల నిమిత్తం రూ.10 కోట్లు కేటాయించామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనల మేరకు మున్సిపల్ శాఖామాత్యులు పొంగూరు నారాయణ చొరవతో విఎంఆర్‌డిఏ పరిధిలో అన్ని నియోజకవర్గాల్లో కనీస అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. విజయనగరంలో స్థలం కేటాయిస్తే విశాఖలోని ఉడా పార్క్ తరహాలో ఇక్కడ పార్క్ ను అభివృద్ధి చేస్తామని, ప్రస్తుత అభివృద్ధి పనులు నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని సూచించారు. మెట్రోపాలిటన్ కమిషనర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ విజయనగరం కూడా విశాఖ తరహాలో అభివృద్ధి చెందుతున్న ప్రాంతమని, త్వరలో ప్రారంభమయ్యే భోగాపురం విమానాశ్రయానికి త్వరగా చేరుకునేలా రహదారుల నిర్మాణం పూర్తి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రస్తుతం విజయనగరంలో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, అలానే విజయనగరానికి కలిపే మరో రెండు ప్రధాన రహదారుల నిర్మాణం చేపడతామని పేర్కొన్నారు. విజయనగరం మున్సిపాలిటీ నీ నెట్ జీరో గా మార్చాలని సూచించారు. వి ఎం ఆర్ డి ఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ సూచనలతో ప్రతీ శుక్రవారం నో వెహికల్ డే కార్యక్రమాన్ని చేపట్టాలని నిర్ణయించామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ వి ఎం ఆర్‌డీఏ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ , మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్ గారు ఇద్దరూ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తున్నారని కొనియాడారు. విజయనగరం పరిధిలో అభివృద్ధి పనుల కోసం రూ.10 కోట్ల కేటాయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి లోకేష్ దేశ విదేశా ల్లో పర్యటించి, ఉత్తరాంధ్రలో యువతకి ఉపాధి కల్పనకి భారీ ఎత్తున పెట్టుబడులు తీసుకొనివస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో విజయనగరం మున్సిపాలిటీ కమిషనర్ బాల స్వామి , డి ఈ శ్రీనివాస్ , బీజేపీ నాయకులు రాజేష్ వర్మ , తదితరులు పాల్గొన్నారు. అనంతరం విజయనగరం గాంధీ పార్క్ ఆవరణలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆర్థిక లావాదేవాలపై మహిళల అప్రమత్తంగా ఉండాలి

చీపురుపల్లి, జూన్ 6, ప్రభాతవార్త :



సంఘాల పరిధిలో ఆర్థిక లావాదేవీల పై ప్రతి ఒక మహిళ అప్రమత్తంగా ఉండాలని వెలుగు అధికారులతో పాటు స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మహిళలకు సూచించారు. శనివారం నాడు చీపురుపల్లి మండలం గమంలో మన డబ్బులు మన లెక్కలు సూపర్ నారి యాప్‌లి వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో గ్రామ సంఘం అధ్యక్షులు గ్రామ పెద్దలు సంఘ సభ్యులు అందరి సమక్షంలో గ్రామంలో అవగాహన కార్యక్రమం ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిసి నారాయణమ్మ గ్రామ పెద్దలు ఈ కార్యక్రమంలో గొల్లలములగాం తెలుగుదేశం పార్టీ ప్రెసిడెంట గడే సన్యాసప్పలనాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు అలమండ నరసింహ మూర్తి, గడే సత్యనారాయణ గంట్యాడ శ్రీను, కలిశెట్టి రాము నాయుడు,గడే సీతం నాయుడు,మజ్జి చిన్నం నాయుడు,గడే సూరప్పలనాయుడు,సిరిపురపు సత్యనారాయణ, మండల కాశీ తదితరులు పాల్గొని మహిళలకు అవగాహన కల్పించి ర్యాలీని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు గ్రామంలో టీబీ నివారణ కార్యక్రమం పైన శిబిరాన్ని నిర్వహించి వైద్య ఉద్యోగులతో అవగాహన కల్పించారు. టీబీ వ్యాధి వ్యాప్తి చెందకుండా ముందస్తుగా తీసుకోవలసిన జాగ్రత్తల పైన గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వైద్య ఉద్యోగుల తో పాటు స్థానిక నాయకులు ఉపాధి హామీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

పలాస, జూన్ 6 ప్రభాతవార్త :

పెంటిభద్ర గ్రామ పరిసర ప్రాంతంలో శనివారం గుర్తు తెలియని వ్యక్తి మృతదే హం లభ్యమవడంతో స్థానికంగా కలకలం రేగింది. గ్రామ సమీప ప్రాంతంలో మృతదేహాన్ని గమనిం చిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కాశీబుగ్గ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. మృతుడు ఎవరు? ఏ ప్రాంతానికి చెందినవారు? అనే వివరాలు ఇంకా తెలియ రాలేదని పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని పోస్టుమార్టం నిమిత్తం పలాస ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. మృతుడి గుర్తింపుకు సంబంధించిన వివరాలు సేకరిస్తున్నారు.

# పేకాట శిబిరంపై పోలీసుల దాడి.. ఆరుగురిపై కేసు

పాచిపెంట,జూన్ 6,ప్రభాతవార్త:

కొత్తవలస గ్రామం పొలిమేరలో శనివారంపేకాట ఆడుతున్నట్లు ముందస్తుఅందిన సమాచారం మేరకు పాచిపెంట పోలీస్ స్టేషన్ ఎస్సై అర్జున్ సిబ్బంది పేకాట శిబిరంపై దాడి చేసి ఆరుగురు వ్యక్తులను పట్టుకొని 6100 రూపాయలు స్వాధీనపరచుకున్నట్లు ఎస్సై విలేకరులకు తెలిపారు. కేసు నమోదు చేసి నట్లుఆయన తెలిపారు. మండలంలో ఎవరైనా ఆన్లైన్ గేమ్స్ క్రికెట్ బెట్టింగులు వేసినట్లయితే వారిపై చట్టరీత్యా కేసులు నమోదు చేయడం తప్పని ఆయన హెచ్చరించారు.

# వార్డుల పునర్విభజనపై ప్రశ్నించిన జనసేన లీడర్ గుమ్మా నాగార్జున

సాలూరు, జూన్ 6 ప్రభాతవార్త :



సాలూరు మున్సిపాలిటీలో రాబోయే మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కమీషనర్ టి టి రత్నకుమార్ ఆదేశాల ప్రకారం టౌన్ ప్లానింగ్ అధికారులు పట్టణంలో ఉన్న 29 వార్డులను 32 వార్డులుగా 2011 ఏడాది జనాభా లెక్కల ప్రకారం పునర్విజన చేపట్టారు.ఇదిఇలా ఉంచితే దీనిపై అనేక వార్డుల ప్రజలు అభ్యంతరాలు తెలిపారు.ముఖ్యంగా 5 వార్డు మాజీ గుమ్మా నాగార్జున ఆధ్వర్యంలో అవార్డు పెద్దలు నిమ్మకాయల విజయ్ కుమార్, శ్రీనివాసరావు,వడ్డాది ప్రకాష్ రావు ఇంకా 4వార్డు మాజీ కౌన్సలర్ గొల్లపల్లి.వరప్రసాద్ తీవ్రంగా ఖండించి నిరసన చేపట్టి కమీషనర్ కు వినతిపత్రాన్ని అందించారుఅలాగే ఇంతవరకు ఈ విషయంపై ఎటువంటి సమాచారం మున్సిపల్ కమిషనర్ స్పష్టం చేయలేదు.అందువలన పునర్విభజనపై స్పష్టమైన సమాచారం తెలియజేయాలని హైకోర్టును ఆశ్రయిస్తున్నామని గుమ్మా.నాగార్జున శనివారం స్థానిక విలేకరులకు క్లారిటీ ఇచ్చారు.

# ఉపాధి కూలి కోసం వేతనదారుల అవస్థలు

దత్తిరాజేరు, జూన్ 6, ప్రభాతవార్త :



మండల పరిధిలో గల పెదకాద గ్రామంలో ఉపాధి కూలి కోసం వేతన దారులు అవస్థలు పడుతున్నారని వైఎస్ఆర్సిపి నాయకుడు సామిరెడ్డిలక్ష్మణరావు ఆగ్రహం వ్యక్తం చేశారు ఉపాధి పనులు ప్రారంభమైసుమారు ఐదు నెలలు దాటుతున్న ఇప్పటివరకు రెండు వారాలు పనులు మాత్రమే వేతన దారులు చేశారని మిగతా వారాల్లో ఉపాధి పనులు ఎందుకు చేయలేదని తాత్కాలిక క్షేత్ర సహాయకున్ని వేతన దారులు నిలదీశారు గ్రామంలో క్షేత్ర సహాయకుడు లేనందువల్ల ఉపాధి పనులలో జాప్యం జరిగిందని అధికారులు అంటున్నారు గ్రామానికి రెగ్యులర్ క్షేత్ర సహాయకుడునీ నియమించాలని వేతనదారులు మరియు వైయస్సార్ పార్టీ నాయకుడు లక్ష్మణ్ అధికారులను కోరారు కూలి పనికి వెళ్తే గాని ఇల్లు గడవనీ కుటుంబాలు చాలా ఉన్నాయని వేతన దారులునీ కడుపు మంటతో ఆల్లాడిపోతున్నారని. ఆవేదన వ్యక్తం చేశారు గ్రామంలో నాయకులు మధ్య మనస్పర్థలు ఉండడంతో పేదోలు కడుపు కొడుతున్నారని గ్రామస్తులంటున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి పెదకాదలో ఉపాధి పనులు జరిపించాలని వేతనదారులు కోరుచున్నారు.

# ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కొబ్బరి పండ్ల మొక్కలు

## ఉపాధి హామీ పథకం ఏపీవో విజయ లక్ష్మి

లక్కవరపు కోట, జూన్ 6 ప్రభాత వార్త :

మండలం లోని రైతులకు 2026-2027 ఉపాధి హామీ పథకం లో హార్టికల్చర్ విభాగం లో మెట్టు/పల్లం పొలాల్లో గట్టు చుట్టు కొబ్బరి ,వెదురు అలాగే .పండ్ల చెట్లుకి సంబంధించిన మామిడు,జీడీ ,సపోటా, జామ,సీతాఫలం,డ్రాగన్ ఫ్రూట్ ,మునగ, నిమ్మ,పనస మొదలగుతోటలు పెంపకం 100 ఎకరాల వరకు ప్రభుత్వం వేసుకోవడానికి పంపిణీ చేయడం జరుగుతుంది అని ఎల్. కోట మండల ఉపాధి హామీ పథకం ఏ పి ఒ విజయ లక్ష్మి శనివారం తెలిపారు మండలం లోని రైతులు ప్రతి గ్రామ పంచాయతీ నుండి అర్హత కలిగిన చిన్న సన్న కారు రైతులకు,1డీ కలిగిన రైతులకు ,జాబికార్డు ఉన్న వారు ఈ హార్టికల్చర్ పథకం కి అర్హులు అవుతారు అని ఏ పి ఒ తెలియ చేసారు. అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు.

# రాబోయే తరాల ఉజ్వల భవితకి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

## పశువైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ధనలక్ష్మి

గరివిడి, జూన్ 6, ప్రభాత వార్త:




రాబోయే తరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రతీ ఒక్కరూ మొక్కలు నాటాలని గరివిడి పశు వైద్య కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ నెక్కంటి ధనలక్ష్మి కోరారు. మొక్కలు పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని ఆమె స్పష్టం చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా స్థానిక పశువైద్య కళాశాలలో మొక్కలు నాటే కార్యక్రమానికి ఆమె శ్రీకారం చుట్టారు. విద్యార్థులు, ప్రొఫెసర్లు తో కలసి ఆమె మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆమె మొక్కలు పెంపకం వలన కలిగే ప్రయోజనాలు వివరించారు. కళాశాల విద్యార్థి వ్యవహారాల అధికారి డాక్టర్ ఏ.సుప్రియ, ఎన్ ఎస్ ఎస్ అధికారులు డాక్టర్ వెంకట రావు,డాక్టర్ మూలా రవి కుమార్, టెక్నికల్ అధికారి డాక్టర్ ఎం.మురళీధర్,డాక్టర్ గంగునాయుడు,పశువైద్య విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు అంకురార్పణ చేశారు.ఈ సందర్భంగా మొక్కలు పెంపకం వలన కలిగే ప్రయోజనాలు ప్రొఫెసర్లు వివరించారు.

# మౌలిక సదుపాయాలు కల్పనే లక్ష్యంగా పనిచేయండి

## ఏపీఐఐసీ డిఎంఏఎస్ దినేష్ కుమార్

బొబ్బిలి, జూన్ 6, ప్రభాతవార్త:



. బొబ్బిలి గ్రోత్ సెంటర్ మౌలిక వసతులు కల్పన తదితర అంశాలపై ఆయన పరిశీలన విచ్చేశారు. ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ తో బొబ్బిలి గ్రోత్ సెంటర్‌లో సమగ్ర పరిశీలన చేశారు. 1200 ఎకరాల్లో 400 ఎకరాలు ఖాళీగా ఉందని దీనిని ఎలా ఎందుకు విడిచిపెట్టారని వారిని అడిగారు. పరిశ్రమలు పెట్టకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్న కంపెనీ యజమానులకు సోకాజ్ నోటీసులు ఇచ్చి ఆ భూమిని తిరిగి తీసుకోవాలని ఆదేశించారు. జిల్లాలో బొబ్బిలి పారిశ్రామిక వాడే పెద్దదని దీనిని డెవలప్ చేయడానికి పరిశ్రమ సత్య బయో ఫ్యూయల్ 40. స్టీల్ ఎక్స్చేంజ్ 80 ఎకరాలు వీటిని రికవరీ చేసుకుంటామని అన్నారు. విద్యుత్తు డ్రైనేజీ వాటర్ కోసం పారిశ్రామికవేత్తలను అడిగి తెలుసుకున్నారు. ఎవరిని అడగాలో తెలియని పరిస్థితిలో ఉన్నామని వారు ఆయన ముందు గోడు వినిపించుకున్నారు. మౌలిక సదుపాయాలు కల్పించడంలో యాజమాన్యం పూర్తిస్థాయిలో విఫలమైందని వారు తెలియజేశారు 'దీనికైనా సమాధానంగా మీరంతా కలిపి ఒక గ్రూపుగా కమిటీ ఏర్పాటు చేసుకొని మౌలిక సదుపాయాలు కల్పనలో అధికారులకు తెలియజేయాలని అన్నారు మీరు కడుతున్న సుంకాలను మీరే ఉపయోగించుకున్నట్లు దానిలో ఉందన్నారు. ఈ నెలాఖరులో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిల్లాలో జెడమ్ స్థాయి అధికారి మూడు జిల్లాలకు ఒక్కడే అవ్వడం ఆయన పర్యవేక్షణ చేయలేకపోతున్నారని బొబ్బిలి గ్రోత్ సెంటర్కు మండల స్థాయి అధికారులు ఒకరిని కోఆర్డినేటర్గా నియమించాలని ఆర్డీవో అని ఆదేశించారు. దీని ద్వారా గ్రోత్ సెంటర్ డెవలప్మెంట్ వేగవంతం అవుతుందని అన్నారు. స్థానికులు లేబర్ లేకపోవడంతో బయట నుంచి తెచ్చుకుంటానని పారిశ్రామికవేత్తలు తెలియజేశారు. ఈ అధికారులు చొరవ తీసుకొని స్థానికులు తీసుకునే అవకాశాన్ని కల్పించాలని ఆయన అన్నారు. హీరా పవర్ పరిశ్రమ పరిశీలించారు యాజమాన్యం అదనపు పరిశ్రమకు దరఖాస్తు చేసుకొందని దీనిని పరిశీలించడానికి ఇచ్చేశామని అన్నారు. గ్రోత్ సెంటర్లో పంటలు విస్తారంగా వండుతున్నాయని దీన్ని నిరోధించాలని తెలియజేశారు ఆఫీసులో సిబ్బంది లేకపోవడంతో ఎవరికి ఈ విషయాన్ని తెలియజేయాలో తెలియలేదని పారిశ్రామికవేత్తలు యాకరువు పెట్టారు. జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వసతులు కల్పనలో కార్యాచరణ చేస్తామని ఆయన తెలియజేశారు.

# తెలుగుదేశం పార్టీ నాయకుడు బాబూరావు మృతి

నెల్లిమర్ల, జూన్ 6, ప్రభాతవార్త :



తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు మండలంలోని సారిపల్లి గ్రామానికి చెందిన సారిపల్లి బాబురావు (67) ఆకస్మికంగా మృతి చెందారు. సుమారు 15 రోజుల కిందట టూరిస్ట్ బస్సులో కాశీ యాత్రకు వెళ్లిన బాబురావు మార్గమధ్యంలో అనారోగ్యానికి గురయ్యారు. బీహార్ రాజధాని పాట్నాలో బాబురావును ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించినప్పటికీ పరిస్థితి మెరుగు పడకపోవడంతో ఆయనను ప్రత్యేక రైల్ అంబులెన్స్ లో విశాఖపట్నం తీసుకువస్తుండగా తీవ్ర అనారోగ్యంతో మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. 1983 నుంచి బాబురావు తెలుగుదేశం పార్టీలో పని చేస్తూ విశేష సేవలు అందించారు. ఆ పార్టీకి సారిపల్లి లో కీలక నాయకుడిగా ఎదిగారు. మండలంలోని రామతీర్థం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా పనిచేశారు. సారిపల్లి గ్రామంలో గత 15 ఏళ్లుగా నిర్మితమవుతున్న తారకరామ తీర్థ సాగర్ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలు పరిష్కారానికి విశేషంగా పోరాడారు. గతంలో సారిపల్లి గ్రామం విజయనగరం నియోజకవర్గ పరిధిలో ఉండడం వల్ల ఆ నియోజకవర్గానికి 7 సార్లు ప్రాతినిధ్యం వహించిన ప్రస్తుత గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజుకు అత్యంత సన్నిహితుడిగా మెలిగారు. బాబురావుకు భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు.

### గవర్నర్ అశోక్ గజపతి రాజు దిగ్భ్రాంతి

తెలుగుదేశం పార్టీ నాయకుడు బాబురావు మృతి పట్ల గోవా గవర్నర్ పూసపాటి అశోక్ గజపతిరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. గ్రామానికి చెందిన మరో నాయకుడు బోను మహంతి ఆదినారాయణ, టిడిపి సీనియర్ నేత సువ్వాడ రవిశేఖర్ లతో అశోక్ ఫోన్లో మాట్లాడి వివరాలను తెలుసుకున్నారు. బాబురావు మృతి పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేశారు.

### పార్టీ నేతల నివాళులు

టిడిపి సీనియర్ నాయకుడు సారిపల్లి బాబురావు మృతి పట్ల పార్టీ నాయకులు తీవ్ర ఆందోళన చెందారు. విషయం తెలిసిన వెంటనే ఏపీ మార్క్ఫెడ్ చైర్మన్, టిడిపి నెల్లిమర్ల నియోజకవర్గం ఇంచార్జ్ కర్రోతు బంగార్రాజు, పార్టీ సీనియర్ నాయకుడు విశాఖపట్నం ఉత్తర నియోజకవర్గం పరిశీలకుడు సువ్వాడ రవిశేఖర్ బాబురావు భౌతికకాయంపై తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి ఘనంగా నివాళులర్పించారు.

# సాయిబాబు కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి నాయకులు

గరివిడి, జూన్ 6, ప్రభాత వార్త:



మండలంలోని బొండపల్లి గ్రామానికి చెందిన విద్యుత్తు ఉద్యోగి లోచర్ల సాయి బాబు కుటుంబాన్ని గరివిడి మండల టిడిపి నాయకులు పరామర్శించారు. సాయి బాబు విధి నిర్వహణ లో ఉంటూ రెండు రోజుల క్రితం విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందారు. ఈ సందర్భంగా సీనియర్ టీడీపీ నాయకులు, మాజీ ఎంపిపి పైల బలరాం, మండల టిడిపి అధ్యక్షుడు ఎస్.సురేష్, మాజీ బొండపల్లి సర్పంచ్ శంబాన సూర్యనారాయణ లు సాయి బాబు స్వగృహానికి చేరుకొని కుటుంబాన్ని ఓదార్చారు. సాయి బాబు మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుని చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# నేటి నుంచి యోగాంధ్ర

విజయనగరం, జూన్ 6 : ప్రభాతవార్త:



అంతర్జాతీయ యోగా దినోత్సవం-2026 నిర్వహణను జిల్లాలో విజయవంతంగా చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగుతోంది. యోగాంధ్ర కార్యక్రమాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎస్. రాంసుందర్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ ఎస్. సేధు మాధవన్ సంబంధిత శాఖల అధికారులతో ఇప్పటికే సమీక్షలు నిర్వహించి, వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. జూన్ 7 నుండి జూన్ 20 వరకు ప్రతి రోజు ఉదయం 6.45 గంటల నుండి 7.30 గంటల వరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, గ్రామ మరియు వార్డు సచివాలయాల పరిధిలో యోగా సాధన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. యోగాను ప్రజల దైనందిన జీవితంలో భాగం చేయడమే లక్ష్యంగా ఈ శిక్షణా తరగతులు సాగనున్నాయి.ప్రత్యేక ప్రాంతాల్లో యోగా ప్రదర్శనలు (థిమేటిక్, టూరిజం, టెంపుల్ యోగా) జిల్లాలో పలు ప్రత్యేక యోగా ప్రదర్శన కార్యక్రమాలను రూపొందించారు. జూన్ 14న విజయనగరం సమీపంలో ఉపాధి పనులు జరుగుతున్న ప్రాం తంలో కనీసం 500 మంది ఎన్ఆర్ఈజీఎస్ వేతనదారులతో "థిమేటిక్ యోగా" కార్యక్రమం నిర్వహిస్తారు. అలాగే పర్యాటక ప్రదేశాల ప్రాధాన్యతను చాటుతూ జూన్ 18న రామనారాయణంలో 500 మందితో, జూన్ 20న చింతపల్లి బీచ్ వద్ద మరో 500 మందితో ప్రత్యేక "టూరిజం యోగా" నిర్వహించనున్నారు. వీటితో పాటు జిల్లాలోని ఆరు ప్రముఖ దేవాలయాల్లో "టెంపుల్ యోగా" కార్యక్రమాలను కూడా చేపట్టనున్నారు.జూన్ 21న రాజీవ్ స్టేడియంలో మెగా యోగా అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జూన్ 21న విజయనగరం రాజీవ్ స్టేడియంలో భారీ స్థాయిలో 3000 మంది విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలతో "మెగా యోగా" కార్యక్రమం నిర్వహించేందుకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ వేడుకల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని అధికారులు పిలుపునిచ్చారు. నాలుగు స్థాయిల్లో యోగా పోటీలు ?యువతలో యోగపై ఆసక్తి పెంపొందించేందుకు నాలుగు స్థాయిల్లో యోగా పోటీలను నిర్వహిస్తున్నారు. జూన్ 9న గ్రామ స్థాయి, జూన్ 10న మండల స్థాయి, జూన్ 14న జిల్లా స్థాయి పోటీలు జరగనున్నాయి. జిల్లా స్థాయిలో గెలుపొందిన విజేతలు జూన్ 18న జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే అవకాశం లభిస్తుంది. మానసిక, శారీరక ఆరోగ్యానికి యోగా దివ్య ఔషధమని జిల్లా కలెక్టర్ ఎస్ రాంసుందర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ యోగా సాధనను తమ దైనందిన జీవితంలో ఒక భాగం చేసుకోవాలని ఆయన కోరారు. యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలంతా ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

# యోగా ప్రతి ఒక్కరికీ దినచర్యలో భాగం కావాలి

## నగర పంచాయతీ కమిషనర్ అప్పలరాజు

నెల్లిమర్ల, జూన్ 6, ప్రభాతవార్త :



ప్రతి ఒక్కరూ యోగ అభ్యసనం చేయాలని నగర పంచాయతీ కమిషనర్ కిల్లన్న అప్పలరాజు సూచించారు. ఈనెల 21న నిర్వహించనున్న ప్రపంచ యోగా దినోత్సవ సన్నాహక కార్యక్రమంలో భాగంగా స్థానిక సరస్వతి శిశుమందిర్ పాఠశాలలో వార్డు సచివాలయ కార్యదర్శులకు శనివారం యోగ అభ్యసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ ఉద్యోగులను ఉద్దేశించి కమిషనర్ అప్పలరాజు మాట్లాడారు. ప్రతి ఒక్కరికి యోగ జనచర్యలో భాగం కావాలని ఆయన సూచించారు. యోగాతో ఆరోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. యోగ అభ్యసనం చేయడంతో పాటు మిగిలిన వారి అభ్యసనం చేసేలా వారిని ప్రోత్సహించాలని ఆయన సూచించారు.

# గంజాయి నిర్మూలన, నేరాల నియంత్రణే లక్ష్యంగా కార్డన్‌సెర్చ్

విజయనగరం , జూన్ 6 ప్రభాతవార్త:

జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ వారి ఉత్తర్వుల మేరకు జిల్లాలో జూన్ 6న 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్స్ చేపట్టారు. ఏకకాలంలో విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో ఎల్.కోట పోలీసు స్టేషన్ పరిధిలోని రంగాపురం గ్రామం, బొబ్బిలి సబ్ డివిజన్ పరిధిలో బొబ్బిలి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లంపేట గ్రామం, చీపురుపల్లి సబ్ డివిజన్ పరిధిలో వంగర పోలీస్ స్టేషన్ పరిదిలోని మగ్గూరు గ్రామాలలో సుమారు 120మంది పోలీసు అధికారులు, సిబ్బంది, ఈగల్ సిబ్బందితో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు, బొబ్బిలి పోలీస్ స్టేషన్ సిఐ కే.నారాయణరావు, మరియు వంగర ఎస్ఐ శంకర్ ఆధ్వర్యంలో సుమారు 450 ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు.డ్రోన్ సహాయంతో గ్రామంలో మరియు గ్రామ శివార్లలో తనిఖీలు నిర్వహించారు.రికార్డులు సక్రమంగాలేని మొత్తం 15 మోటారు సైకిళ్ళు సీజ్ చేసి, సంబంధిత పోలీసు స్టేషనుకు తరలించిన పోలీసులు.జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ వారి ఉత్తర్వుల మేరకు జిల్లాలో జూన్ 6న తెల్లవారుజామున 5 గంటల నుండి జిల్లాలో 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్స్ చేపట్టారు. "ఆపరేషన్ వజ్రప్రహార్" లో భాగంగా ప్రజల రక్షణ, భద్రత, నేరాలు నియంత్రణ, గంజాయి నిర్మూలన, అనుమానిత వ్యక్తులు, నాటుతుపాకులు, నాటుసారా, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడమే లక్ష్యంగా 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్స్ నిర్వహించామని తెలిపారు. జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్,ఐపిఎస్ ఉత్తర్వుల మేరకు ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు ఆధ్వర్యంలో విజయనగరం సబ్ డివిజన్ పరిధిలో రంగాపురం గ్రామంలో సుమారు 50 మంది పోలీసు అధికారులు, సిబ్బంది మరియు ఈగల్ టీం సభ్యలతో బృందాలుగా ఏర్పడి ఆకస్మిక తనిఖీలు చేపట్టినట్టు తెలిపారు. ప్రజల రక్షణ, భద్రత, నేరాలు నియంత్రణ, గంజాయి నిర్మూలన, అనుమానిత వ్యక్తులు, అసాంఘిక కార్యకలాపాలు అరికట్టడమే లక్ష్యంగా సుమారు 120 ఇండ్లలోను, బహిరంగ ప్రదేశాల్లో ఆకస్మికంగా సోదాలు నిర్వహించామన్నారు. గ్రామంలో అన్ని ఇండ్లలో ఆకస్మికంగా సోదాలు నిర్వహించి, అపరిచిత వ్యక్తుల వివరాలు సేకరించి, వారి వ్రేలి ముద్రలను ఎం.ఎస్.సి.డి. పరికరాలతో తనిఖీలు చేశామన్నారు. ఎస్.కోట రూరల్ సిఐ ఎల్.అప్పలనాయుడు, బొబ్బిలి పోలీస్ స్టేషన్ సిఐ కే.నారాయణరావు, పలువురు ఎస్ఐలు, ఈగల్ టీం సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ కమిటీ ఈసీ మెంబర్గా దుర్గాప్రసాద్

నెల్లిమర్ల, జూన్ 6, ప్రభాతవార్త



ఇండియన్ రెడ్‌క్రాస్ విజయనగరం బ్రాంచ్ కమిటీ కార్యవర్గ సభ్యుడిగా నెల్లిమర్ల నగర పంచాయతీ పరిధి జరజాపుపేట గ్రామానికి చెందిన అధ్యక్షుడు దుర్గాప్రసాద్ నియమితులయ్యారు. ఈ పదవికి నియమితులు కావడం ఈయన రెండోసారి. దుర్గాప్రసాద్ ఎప్పటి వరకు 69 సార్లు రక్తదానం చేశారు. కార్యవర్గ సభ్యుడిగా దుర్గాప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం పట్ల రెడ్‌క్రాస్ చైర్మన్ కంది వెంకటరమణ , బొడ్డేపల్లి రామకృష్ణారావు, ముడిదాపు రాము,పసుమర్తి వెంకట రమణ, బెల్లాన వెంకటరావు,, తుమ్ము అశోక్, మద్దిల కళ్యాణ్ చక్రవర్తి , శ్రీను, గ్రామ పెద్దలు పలువురు రక్తదాతలు అభినందించారు.

# పాఠశాలలకు సకాలంలో పాఠ్యపుస్తకాలు పంపిణీ

సీతంపేట, జూన్ 6 ప్రభాతవార్త :



మండలంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలలకు ఈ విద్యా సంవత్సరం సకాలంలో పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్ పంపిణీ చేయడం జరుగుతుందని ఐటిడిఎ ఉప విద్యాశాఖ అధికారి పాలక నారాయడు స్పష్టం చేశారు. శనివారం స్థానిక ఎంఆర్సీ కేంద్రాన్ని పరిశీలించారు. పాఠశాలలకు అవసరమైన పాఠ్య పుస్తకాలు నోట్ బుక్స్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు. పంపిణీలో ఎలాంటి జాప్యం లేకుండా ప్రధానోపాధ్యాయులతో సమన్వయం చేసుకుని కార్యాచరణ చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ఎం.ఆనందరావు పాల్గొన్నారు.

# లోఓల్టేజ్ సమస్యపై వినతి

కంచిలి, జూన్ 6 ప్రభాతవార్త



స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో సీజీఆరఎఫ్ చైర్మన్ సత్యన్నారాయణ మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో శనివారం కంచిలి మండలంలో వివిధ గ్రామాల్లో కరంట్ లోఓల్టేజ్ సమస్య మరియు ఎంఎస్‌పల్లి సబ్‌స్టేషన్‌లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ మార్పిడి కోసం వినతిపత్రం ఇవ్వడమైంది. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ కంచిలి మండల అధ్యక్షులు మాదిన రామారావు, ఐటీడీపి కంచిలి మండలం అధ్యక్షులు వాసాల రమేష్ రెడ్డి,సూర్యనారాయణ, రామారావు, మన్మధరావు, జనసేన కంచిలి మండలం అధ్యక్షులు డొక్కరి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కును వినియోగించుకునేలా పనిచేయాలి

పలాస, జూన్ 6 ప్రభాతవార్త :



ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేయడంపై పలాసలోని స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఎమ్మెల్యే గౌతు శిరీష ఆదేశాల మేరకు జరిగింది. సమావేశంలో నియోజకవర్గంలోని మండల నాయకులు, యూనిట్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, క్లస్టర్ కన్వీనర్లు, బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియను గ్రామ స్థాయి వరకు సమర్థవంతంగా అమలు చేయడం, అర్హులైన ప్రతి ఒక్కరి పేరును ఓటరు జాబితాలో నమోదు చేయించడం, జాబితాలోని పొరపాట్లను సరిదిద్దడం, ప్రజల్లో అవగాహన కల్పించడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. అలాగే రానున్న రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటరు జాబితా అత్యంత కీలకమని, ప్రతి అర్హుడైన పౌరుడు తన ఓటు హక్కును వినియోగించుకునేలా అందరూ బాధ్యతాయుతంగా పని చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

# నాటిన ప్రతి మొక్కను మనమే రక్షించుకోవాలి

కోటబొమ్మాళి, జూన్ 6 ప్రభాతవార్త :

గ్రామాల్లో నాటిన ప్రతి మొక్కను గ్రామస్తులే వాటిని సంరక్షించుకోవాల్సిన భాద్యత ఉందని టిడిపి మండల పొలిట్ బ్యూరో సభ్యులు సుంకరి గణపతిరావు అన్నారు. శనివారం మండలంలోని గంగరాం గ్రామంలో ఆయన టిడిపి నేత సుంకరి రవికుమార్ అధ్వర్యంలో చెరువు గుట్టుపై, రోడ్డుకు ఇరువైపుల మొక్కలు నాటి వాటికి కంచెను ఏర్పాటు చేశారు. మానవాళి మనుగడకు మొక్కలు ఎంతో అవసరమని, ప్రతీ గ్రామంలో రోడ్డుకు ఇరువైపుల, కాలువ గట్లు పై మొక్కలు నాటాలని ఆయన కోరారు. కార్యక్రమంలో గ్రామస్థులు చింతాడ లోకనాథం, సుంకరి అప్పన్న, రామారావు, వికాస్, మధులు ఉన్నారు.

07-06pg10.qxd:07-06pg10.qxd 1/1/02 6:33 AM Page 1



# తొలి రోజే టీమిండియా సెంచరీల షో

ఐపీఎల్‌లో విడివిడిగా ఎవరికి వారుగా సత్తా చాటిన ఆటగాళ్లు.. ఒక్కటిగా ఆడితే ఎలా రెచ్చిపోతారో ముల్లాన్ పూర్ వేదికగా సాక్షాత్కారమైంది. అందరూ కలిసికట్టుగా ఊచకోత కోస్తుంటే ఆఫ్ఘన్ బౌలర్లు చేష్టలుడిగిపోయారు. రాహుల్ క్లాస్, గిల్ మాస్ సెంచరీలకు సుదర్శన్, రిషబ్ పంత్ మెరుపు హాఫ్ సెంచరీలు తోడవడంతో తొలి రోజే భారత్ 350 ప్లస్‌రన్స్ చేసి క్రికెట్ కూనపై పూర్తి ఆధిక్యం ప్రదర్శించింది.




**న్యూచండీగఢ్, మే 6:** క్రికెట్ కూన ఆఫ్ఘనిస్తాన్‌తో జరుగుతున్న ఏకైక టెస్ట్ మ్యాచ్‌లో తొలి రోజే టీమిండియా బ్యాట్స్‌మెన్ దుమ్ములేపారు. న్యూ చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ స్టేడియంలో జరుగుతున్న ఈ టెస్ట్‌లో కేఎల్ రాహుల్(165 బంతుల్లో 100; 11 ఫోర్లు) క్లాస్, శుభ్‌మన్ గిల్ (143 బంతుల్లో 103నాటౌట్; 11 ఫోర్లు, ఒ సిక్స్) మాస్ సెంచరీలతో విరుచుకుపడ్డారు. ఈ శతకాలకు సాయి సుదర్శన్ (104 బంతుల్లో 81; 13 ఫోర్లు), రిషబ్ పంత్(70 బంతుల్లో 50నాటౌట్;2 ఫోర్లు, 3 సిక్స్‌లు) హాఫ్ సెంచరీలు తోడవడంతో తొలి రోజు ఆటముగిసేసరికి భారత్ తొలి ఇన్నింగ్స్‌లో ఆ వికెట్లు కోల్పోయి 368 పరుగుల భారీ స్కోర్ చేసింది.

**దూకుడుగా ఆరంభం**

టాస్ గెలిచి టీమిండియా మొదట బ్యాటింగ్ ఎంచుకుంది. భారత్ తొలి ఇన్నింగ్స్‌ను యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్ ధాటిగా ఆరంభించారు. ముఖ్యంగా ప్రారంభం నుంచే దూకుడుగా ఆడుతూ, బౌండరీలతో ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లపై ఒత్తిడి పెంచిన యశస్వీ జైస్వాల్ ఎక్కువ సేపు క్రీజులో నిలబడలేకపోయాడు. ఆయన 24రన్స్ మాత్రమే చేసి సలీం సఫీ బౌలింగ్‌లో అవుటయ్యాడు.ఫస్ట్ డౌన్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన సాయి సుదర్శన్‌తో కలిసి కేఎల్ రాహుల్.. అద్భుతంగా ఆడారు. లంచ్ సమయానికి భారత్ ఒక వికెట్ నష్టానికి 96 రన్స్ చేసింది.

**లంచ్ తర్వాత మరింత జోరు**

లంచ్,టీ మధ్యలో మరింతగా సుదర్శన్, రాహుల్ విరుచుకుపడ్డారు. రాహుల్ 86 బంతుల్లో, సాయి సుదర్శన్ 67 బంతుల్లో హాఫ్ సెంచరీలు పూర్తి చేశారు. స్కోరును 150 మార్కు దాటించారు. క్రీజ్ హాఫ్ సెంచరీ పూర్తి చేసుకుని శతకం వైపు దూసుకెళ్తున్న సాయి సుదర్శన్ జోరుకు మరోసారి సలీం సఫీ బ్రేక్ వేశాడు. 139 పరుగుల రెండో వికెట్ భాగస్వామ్యానికి తెరదించాడు. టీ విరామానికి భారత్ 2 వికెట్లు కోల్పోయి 209 రన్స్ చేసింది.

**రాహుల్, గిల్ సెంచరీల మోత**

చివరి సెషన్‌లో టీమిండియా ట్వంటీ ట్వంటీ స్టయిల్‌లో పరుగులు రాబట్టింది. నిలకడగా ఆడిన కేఎల్ రాహుల్... గ్రౌండ్‌లో క్లాస్ షాట్లతో అలరిస్తూ 164 బంతుల్లో సెంచరీ పూర్తి చేశాడు. రాహుల్‌కు ఇది టెస్ట్‌ల్లో 12వ శతకం. అయితే సెంచరీ మార్కు రీచ్ అయిన తర్వాత బంతికే రెహమాన్ బౌలింగ్‌లో అవుట్ అయ్యాడు. దీంతో 247 పరుగుల వద్ద టీమిండియా మూడో వికెట్ కోల్పోయింది. మరోవైపు కెప్టెన్ శుభ్‌మన్ గిల్ వచ్చి రావడంతోనే బౌండరీలతో ఆఫ్ఘనిస్తాన్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. 68 బంతుల్లోనే హాఫ్ సెంచరీ చేసిన గిల్... మరో 59 బంతుల్లో సెంచరీ మార్కు అందుకున్నాడు. కెప్టెన్‌గా గిల్‌కిది 6వది కాగా, వ్యక్తిగతంగా 11వ శతకం.

**రిషబ్ పంత్ విజృంభణ**

గిల్‌కు తోడుగా వచ్చిన వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ సైతం గ్రౌండ్ నలు మూలలా భారీ సిక్సర్లు కొడుతూ.. భారత జట్టు స్కోర్ బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే కేవలం 70 బంతులు ఆడి 50 పరుగులు పూర్తి చేశాడు. ఈ హాఫ్ సెంచరీతో పంత్ .. 19 టెస్ట్ అర్ధ శతకం నమోదుచేశాడు. వీరిద్దరి జోరుకు చివరి సెషన్‌లో భారత్ ఖాతాలో ఏకంగా 159 పరుగులు చేరాయి. తొలి రోజే 368 రన్స్ కొట్టి ఆఫ్ఘన్ బౌలర్లకు ముచ్చెమటలు పట్టించిన టీమిండియా.. 600 ప్లస్ స్కోర్‌పైనే కన్నేసింది.

**సంక్షిప్త స్కోర్లు**

**భారత్ తొలి ఇన్నింగ్స్: 368/3(85 ఓవర్లలో)** (జైస్వాల్ 24, కేఎల్ రాహుల్ 100, సాయి సుదర్శన్81, శుభ్‌మన్ గిల్ 103 నాటౌట్, రిషబ్ పంత్ 50 నాటౌట్, సలీం సూఫి 2/67, రహమాన్ 1/61)



## కెప్టెన్‌గా శ్రేయాస్
## తిలక్‌కు ప్రమోషన్
## సూర్యకు డబుల్ షాక్
## వైభవ్, ప్రిన్స్ ఇన్

# బేబీ బాస్ ఆగయా




ఐపీఎల్‌లో ఇరగదీసిన యూనివర్సల్ బేబీ బాస్.. మెన్ ఇన్ బ్లూలోకి ఎంట్రీ ఇచ్చాడు. వస్తూనే రికార్డు బద్దలు కొట్టాడు. అదీ క్రికెట్ దేవుడు సచిన్ తెండూల్కర్‌ది. అతిపిన్న వయస్సులో టీమిండియాకు ఎంపికై నయా హిస్టరీ క్రికెట్ చేశాడు. సచిన్ 16 ఏళ్ల 205 రోజుల వయసులో భారత్ తరపున ఆడితే.. అతని కంటే ఏడాదిన్నర ముందే ఈ ఫీట్ అందుకోబోతున్నాడు. వైభవ్ కేవలం 15 ఏళ్ల 70 రోజుల వయసులోనే టీమిండియాకు ఎంపికయ్యాడు. బుడ్డోడి విధ్వంసాన్ని బ్లూ జెర్సీలో చూడాలని ఉవ్విళ్లూరుతున్న ఫ్యాన్స్ కలలు కొద్ది రోజుల్లోనే సాకారం కానుంది.

**న్యూఢిల్లీ:** ఇంగ్లాండ్, ఐర్లాండ్ పర్యటనలకు.. ఆసియా క్రీడలకు భారత టీ20 జట్టును బీసీసీఐ ప్రకటించింది. మెన్ ఇన్ బ్లూకు కొత్త కెప్టెన్ వచ్చాడు. సూర్యకుమార్ యాదవ్ స్థానంలో స్టార్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ కెప్టెన్ గా ఎంపిక అయ్యాడు. తెలుగు తేజం తిలక్ వర్మకు వైస్ కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించారు. ప్రిన్స్ యాదవ్, వైభవ్ సూర్యవంశీలకు చోటు కల్పించారు. సూర్య కుమార్‌కు కెప్టెన్సీతో పాటు జట్టులో చోటు కూడా కోల్పోయాడు. ఆసియా క్రీడల కోసం బుమ్రా జట్టులోకి రాగా.. సిరాజ్, ప్రిన్స్ యాదవ్‌లకు విశ్రాంతి ఇచ్చారు.

**వైభవ్‌కు చోటు :** ఐపీఎల్ 2026లో పరుగుల వరద పారించిన యంగ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీకి జట్టులో చోటు దక్కింది. ఐపీఎల్2026లో బౌలర్లను ఊచకోత కోస్తూ 16 మ్యాచ్‌ల్లో 237.31 స్ట్రైక్ రేట్ తో 72 సిక్సర్లు, 63 ఫోర్లతో 776 పరుగులు సాధించి ఆరెంజ్ క్యాప్ విజేతగా నిలిచాడు. అలాగే ఒకే సీజన్ లో అత్యధిక సిక్సర్లు క్రిస్ గేల్ రికార్డును కూడా బద్దలుకొట్టాడు.దీంతో ఇదే సరైన సమయమని భావించిన సెలెక్టర్లు.. జాతీయ జట్టులో చోటు కల్పించారు. జూన్ ఆఖర్లో ఐర్లాండ్‌తో 2 టీ20లు, జులై ఆరంభంలో ఇంగ్లాండ్‌తో 5 టీ20లు ఆడనుంది. సెప్టెంబర్‌లో ఆసియా గేమ్స్ ఉన్నాయి.

**కఠిన నిర్ణయమైనా తప్పలేదు: అగార్కర్**

రాబోయే రెండేళ్ల వరల్డ్ కప్ సైకిల్‌ను దృష్టిలో పెట్టుకునే జట్టును ఎంపికచేసినట్లు బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ వెల్లడించారు. టీమ్ ప్రయోజనాల కోసమే సూర్యతో వ్యక్తిగతంగా మాట్లాడి ఈ కఠిన నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. జట్టులో చోటు కోసం తీవ్ర పోటీ నెలకొంది. మేం మంచి జట్లను ఎంపిక చేశామని భావిస్తున్నట్లు అగార్కర్ వివరించారు.

**ఇంగ్లాండ్, ఐర్లాండ్ సిరీస్‌లకు జట్టు:** శ్రేయస్ అయ్యర్ (కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, నితీశ్ కుమార్‌రెడ్డి, సంజు శాంసన్ (వికెట్ కీపర్), ఇషాన్ కిషన్, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే, వరుణ్ చక్రవర్తి, వైభవ్ సూర్యవంశీ, రవి బిష్ణోయ్, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, అర్ష్‌దీప్ సింగ్, ప్రిన్స్ యాదవ్

**ఆసియా క్రీడల కోసం జట్టు:** శ్రేయస్ అయ్యర్(కెప్టెన్), తిలక్ వర్మ (వైస్ కెప్టెన్), సంజూ శాంసన్, ఇషాన్ కిషన్, అభిషేక్ శర్మ, నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, శివమ్ దూబే, వైభవ్ సూర్యవంశీ, రవి బిష్ణోయ్, జస్ప్రీత్ బుమ్రా, హర్షిత్ రాణా, అర్ష్దీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి

# ఆండ్రీవాదే ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్



**పారిస్:** ఫ్రెంచ్ ఓపెన్‌లో మహిళల సింగిల్స్ విజేతగా రష్యా టీనేజ్ సంచలనం మిరా ఆండ్రీవా ఆవిర్భవించింది. 19 ఏళ్ల ఆండ్రీవా తొలిసారి గ్రాండ్ స్లామ్ టైటిల్ అందుకుంది. రోలాండ్ గారోస్‌లో జరిగిన మహిళల సింగిల్స్‌లో ఎనిమిదో సీడ్ మిరా ఆండ్రీవా... 6-3, 6-2తో వరుస సెట్లలో పోలెండ్ ప్లేయర్ చ్వాలిన్‌స్కాపై విజయం సాధించింది. ప్రత్యర్థికి ఏ మాత్రం అవకాశం ఇవ్వకుండా.. రెండు వరుస సెట్లలో ఆండ్రీవా ఆధిక్యం ప్రదర్శించింది. 2014లో మరియా షరపోవా తర్వాత.. ఫ్రెంచ్ ఓపెన్ నెగ్గిన రష్యా అమ్మాయిగా ఆండ్రీవా రికార్డ్ సృష్టించింది. అలాగే మోనికా సెలెస్ తర్వాత ఫ్రెంచ్ ఓపెన్ నెగ్గిన రెండో అతిపిన్న క్రీడాకారిణిగా నిలిచింది. 1992లో మోనికా సెలెస్ ఫ్రెంచ్ ఓపెన్ నెగ్గినపుడు ఆమె వయస్సు 18 ఏళ్లు.

తొలి సెట్ ఆరంభంలో ఇద్దరూ పోటీపోటీగా తలపడ్డారు. క్వాలిఫయర్‌గా ఫైనల్ వరకు వచ్చిన చ్వాలిన్‌స్కా తన సర్వీసులను నెలబెట్టుకోవడంతో తొలి సెట్ 3-3తో సమంగా కొనసాగింది. ఈ దశలో ఏస్‌లతో విజృంభించిన ఆండ్రీవా...చ్వాలిన్ స్కా సర్వీసును బ్రేక్ 6-3 తో కైవసం చేసుకుంది. రెండో సెట్‌లో ఆండ్రీవా తన ఆటలో మరింత స్పీడ్ పెంచింది. వరుస అద్భుతమైన విన్నర్లతో 5-0తో తిరుగులేని ఆధిక్యాన్ని సాధించింది. అయితే, పోలిష్ స్టార్ చివరి నిమిషాల్లో పుంజుకుని, ఆధిక్యాన్ని 5-2కు తగ్గించింది. తర్వాతి గేమ్‌లో ఆండ్రీవా ప్రత్యర్థికి అవకాశం ఇవ్వకుండా ఫైనల్ ముగించి తొలి గ్రాండ్ స్లామ్ విజేతగా నిలిచింది.

# యెస్‌బ్యాంకుపై రూ.63 కోట్లకుపైగా జిఎస్టీ డిమాండ్ నోటీసు




**ముంబయి, జూన్ 6:** ప్రైవేటురంగంలోని ఎస్‌బ్యాంకుకు మహారాష్ట్ర జిఎస్టీ విభాగం రూ.63 కోట్లకుపైగా చెల్లించాలని నోటీసులు జారీచేసింది. జిఎస్టీ అప్పీళ్ల విభాగం కమిషనర్‌నుంచి తమకు ఉత్తర్వులు వచ్చాయని యెస్‌బ్యాంకు వెల్లడించింది. జరిమానాతో సహా మొత్తం పన్ను డిమాండ్ రూ.63 కోట్ల 26,98,888లు చెల్లించాలని నోటీసులో తెలిపింది. అయితే తాము న్యాయపరంగా ముందుకు వెళతామని బ్యాంకు ప్రకటించింది. ఎలాంటి ఉల్లంఘనలు జరగలేదని చెప్పిన డిమాండ్ నోటీసులో జరిమానాతోపాటు వడ్డీని కూడా అధికంగా ఉందని ఎక్స్ఛేంజి ఫైలింగ్‌లోవివరించింది. ఈ ఉత్తర్వుల వల్ల బ్యాంకు ఇతర లావాదేవీలు, కార్యకలాపాలకు ఎలాంటి నష్టం జరగదని యెస్‌బ్యాంకు వెల్లడించింది. బ్యాంకు ఈ నోటీసుపై విధిగా న్యాయపరమైన చర్యలకు వెళుతుందని, అప్పీలుతో సహా అన్ని అవసరమైన చర్యలు తీసుకుంటుందని బ్యాంకు ప్రకటించింది. అయితే ఈనోటీసులో పన్ను ఎగవేతలా, లేక పన్ను చెల్లించకపోవడమా, పన్ను బకాయిలా అన్నది జిఎస్టీ కమిషనరేట్ స్పష్టంచేయలేదు.

# 26కోట్లకు పెరిగిన ఎన్‌ఎస్ఇ ఇన్వెస్టర్ ఖాతాలు




**న్యూఢిల్లీ, జూన్ 6:** నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజిలో ఇన్వెస్టర్ ఖాతాలు ఏటికేడాది పెరుగుతున్నాయి. తాజా సమాచారం ప్రకారం 26కోట్లమంది ఇన్వెస్టర్ ఖాతాలున్నట్లు సమాచారం. గడచిన 4 నెలల్లోనే కోటి ఖాతాలు తెరిచారు. గత ఏడాదికాలంగా చూస్తే 4.3 కోట్ల ఖాతాలు కొత్తగా తెరిచారు. ఈ ఏడాది మేనెలనాటికి ఎన్‌ఎస్ఇలో 13.1 కోట్ల ఇన్వెస్టర్‌ఖాతాలు రిజిస్టర్ అయి ఉన్నాయి. ఏప్రిల్‌లోనే 13 కోట్ల మార్కును బ్రేక్‌చేసింది. అయితే ఒక ఇన్వెస్టర్ ఎన్ని ఖాతాలయినా తెరుచుకునే సౌలభ్యంఉంది. మహారాష్ట్ర అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ నమోదుచేసింది.మొత్తం ఖాతాల్లో 17శాతం అంటే 4.4 కోట్లమంది ఖాతాలున్నాయి. ఆ తర్వాత యుపి మూడు కోట్లు, గుజరాత్‌నుంచి 2.2కోట్లు, పశ్చిమబెంగాల్; రాజస్థాన్ రాష్ట్రాలనుంచి 1.5 కోట్లచొప్పున ఇన్వెస్టర్ల ఖాతాలున్నాయి. టాప్ ఐదు రాష్ట్రాలే మొత్తం 49శాతం ఇన్వెస్టర్‌ఖాతాలతో ఉన్నాయి. ఈశాన్యరాష్ట్రాలపరంగా మిజోరమ్, సిక్కిమ్, మేఘాలయ రాష్ట్రాలు 32.3శాతం, 30శాతం, 29.2శాతంగా ఉన్నట్లు ఎన్‌ఎస్ఇ ప్రకటించింది.ఇక ఎన్‌ఎస్ఇ50,ఎన్‌ఎస్ఇ 500 సూచీలు 7.1శాతం, 9.8శాతం చొప్పున రిటర్నులతో ఉన్నాయి. ఎన్‌ఎస్ఇ జాబితా అయిన కంపెనీల విలువలు 12.6శాతంపెరిగింది. ఐదేళ్లలో 462.2 లక్షలకోట్లుగా ఉందని తేలింది. వ్యక్తిగత ఇన్వెస్టర్లు 18.7శాతం మంది ఉన్నారు. మూచువల్‌ఫండ్స్ ద్వారా మార్కెట్‌లోకి ప్రవేశిస్తున్నారు. సిప్‌లలో పెట్టుబడులు అధికంగా ఉన్నాయి. ఏడాదికాలంలోనే 7.2 కోట్ల సిప్ ఖాతాలు తెరిచారు. నెలవారీ సగటు సిప్ ఫ్లో ఎనిమిదిరెట్లుపెరిగింది. 3660 కోట్ల నుంచి 29,132 కోట్లకు పెరిగినట్లు ఎన్‌ఎస్ఇ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ అధికారి శ్రీరామ్‌కృష్ణన్ చెప్పారు. రెండు, మూడు, నాలుగో శ్రేణి నగరాలనుంచి కూడా ఇన్వెస్టర్లు ఎక్కువమంది ఈక్విటీలు, ఈటిఎఫ్‌లు, రీట్స్, ఇన్విట్స్, ప్రభుత్వ, కార్పొరేట్ బాండ్లలో పెట్టుబడులు పెడుతున్నారు. ఇటీవలిఎలక్ట్రానిక్ గోల్డ్ రిసీప్ట్స్ కూడా మరిన్ని పెరిగాయి. ఈక్విటీ మార్కెట్లపై అవగాహనను పెంచేందుకు ఎన్‌ఎస్ఇ తరచూ చైతన్య సదస్సులు నిర్వహించింది. ఇన్వెస్టర్ ఎడ్యుకేషన్‌పేరిట మొత్తం 9.4 లక్షలమందికి అవగాహన కల్పించింది. అలాగే ఇన్వెస్టర్ పరిరక్షణ నిధి కూడా 2890 కోట్లుగా ఉందని ఎన్‌ఎస్ఇ సిబిడివో తెలిపారు.

# ఐదు నెలల్లోనే లక్షకు పైగా టెక్కీలకు లేఆఫ్




**న్యూఢిల్లీ, జూన్ 6:**టెక్నాలజీరంగంలో లేఆఫ్‌లు భారీ ఎత్తున కొనసాగుతున్నాయి. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాకతో ఉద్యోగులపై కోతకే కంపెనీలు ప్రాధాన్యం ఇస్తున్నాయి. కేవలం ఐదునెలల్లోనే లక్షమందికిపైగా టెక్ ఉద్యోగులు ఇంటిబాట పట్టారు.అనేక పెద్ద కంపెనీలు, బహుళజాతి కంపెనీలు కూడా ఉద్యోగాలపై కోతను ప్రకటించాయి.గడచిన రెండునెలల్లోనే మరింతగా పెరిగాయి. వాటిలో ఉబెర్, మెటా, క్లౌడ్‌ఫ్లేర్, ఇన్ట్యూట్ వంటి కంపెనీలున్నాయి. మేనెలలో 28 వేల ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటించారు. నేఆఫ్ డాట్ ఎఫ్‌వైఐ పోర్టల్ అంచనాలను చూస్తే ఈ ట్రాకర్ గత ఏడాది మేనెలలో 10,577 ఉద్యోగాలపై కోత పడితే ఈ ఏడాది ఏకంగా 28,889 మందికి ఉద్వాసన ప్రకటించినట్లుతేలింది. లేఆఫ్ ట్రాకర్ పోర్టల్‌ను చూస్తే మొత్తం 1,16,739 మంది ఉద్యోగులు ఇళ్లకుపోయినట్లు తేలింది. మార్చి నెలలో అత్యధికంగా 46వేలకు పైగా ఉద్యోగాలపై కంపెనీలు కోత విధించాయి.వీటిలో పేపాల్, సిస్కో, మెటా, ఇన్‌ట్యూయట్ వేలాది మందిని ఇళ్లకు పంపించాయి. ఉబెర్ 23శాతం మందికి లేఆఫ్ ప్రకటించింది. కంపెనీకి మంత్తం 34 వేల మంది గ్లోబల్‌స్తాయిలో ఉద్యోగులుంటే వారిలో ఒకటిశాతం మందికి లేఆఫ్ తప్పలేదు. ఇక సిస్కో అయితే నాలుగేవలమందిని ఇళ్లకు పంపించింది. గతనెలలో పేపాల్‌కూడా 20శాతం వర్క్‌ఫోర్స్ ను తొలగించాలనినిర్ణయించింది.వచ్చే రెండుమూడేళ్లలో 4760 మందికిపైగా లేఆఫ్‌లు ప్రకటిస్తామని ముందే వెల్లడించింది. ఇక మెటా అయితే మొత్తం వర్క్‌ఫోర్స్‌లో ఏడువేలమందికి ప్రకటించింది. క్రెడిట్ కర్మ మాతృసంస్థ ఇన్‌ట్యూట్, టర్బోట్యాక్స్,క్విక్ బుక్స్ సంస్థలు తమ కార్యకలాపాలను క్రమబద్ధీకరించుకునేందుకు మూడు వేలమందికి లే ఆఫ్ ప్రకటించామని చెప్పాయి. క్వోరా, కాయిన్‌బేస్, క్లౌడ్‌ఫ్లేర్‌లు కూడా జాబ్‌కట్స్ ప్రకటించాయి. సుమారుగా 40 కంపెనీలు ఒకనెలలోనే లేఆఫ్‌లు ప్రకటించడంతో టెక్కీల్లో ఉద్యోగభద్రతపై ఆందోళన పెరిగింది.

# రూ.3వేల కోట్లకు ట్రూహోమ్ ఫైనాన్స్ ఐపిఒ

**ముంబయి,జూన్ 6:** వార్‌బర్గ్ పిన్‌కస్ అనుబంధ సంస్థల అయిన ట్రూహోమ్ ఫైనాన్స్ కంపెనీ సెబీవద్ద ఐపిఒకు దరఖాస్తుచేసింది. ఐపిఒ ద్వారా రూ.3వేల కోట్లు నిధులు సమీకరించే లక్ష్యంతో ఉంది. తాజాగా ఈక్విటీషేర్లు రూ.1500 కోట్ల మేర విడుదలచేస్తే ఆఫర్ ఫర్‌సేల్ కింద మరో రూ.1500 కోట్లు సమీకరించేందుకు నిర్ణయించింది. ఒఎఫ్‌ఎస్‌లో ప్రమోటర్ మ్యాంగో క్రెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ కూడా పాల్గొంటుంది. ప్రమోటర్ వాటాలపరంగాచూస్తే




మ్యాంగోక్రెస్ట్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ రూ.10 విలువకలిగిన రూ.1500 కోట్ల విలువైన వాటాలను విక్రయిస్తున్నది. పూర్వపు శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ అయిన ఈ సంస్థ అగ్రగామి హౌసింగ్ ఫైనాన్స్‌సంస్థగా కొనసాగుతోంది. గత మార్చి 9వ తేదీనే డిఆర్‌హెచ్‌పిని సెబీకి దాఖలుచేసింది. జెఎం ఫైనాన్షియల్ లిమిటెడ్, ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్ సర్వీసెస్, జెఫరీస్ ఇండియా ప్రైవేట్‌లిమిటెడ్, కోటక్ మహీంద్ర క్యాపిటల్ కంపెనీలు ఈ ఇష్యూకు బ్యాంకర్లుగా వ్యవహరిస్తున్నాయి. ఐపిఒద్వారా సమకూరిన నిధులు కంపెనీ మూలధన బేస్‌ను పెంచుకునేందుకు వినియోగిస్తుంది.

ప్రస్తుత రుణపరపతి, సాధారణ కార్పొరేట్ అవసరాలకు వీటిని పంపిస్తుంది. రిజర్వుబ్యాంకు నిర్దేశించిన క్యాపిటల్ అడక్వెసీ నిష్పత్తి ఆధారంగానే సంస్థ కొనసాగుతోంది. 2010లో స్థాపించిన ట్రూహోమ్ ఫైనాన్స్ అందుబాటుధరల్లో హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీగా కొనసాగుతోంది. అంతకుముందు శ్రీరామ్ హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీగా కొనసాగింది. ఈ కంపెనీని వార్‌బర్గ్ పిన్‌కస్ 2024 డిసెంబరులో కొనుగోలుచేసింది.

స్థిరాస్థి తనఖా రుణాలు, ఇతర రుణపరపతి స్కీంలు అమలుచేస్తుంది. సగటు టికెట్‌సైజు రూ.20.13 లక్షల రూపాయలుగా ఉంది. ఒక్కోశాఖకు రూ.107.230 కోట్ల రూపాయలుగా నిర్వహణ ఆస్తులున్నట్లు అంచనా. ఎస్‌బిఐ మాజీ ఛైర్మన్ దినేష్‌కుమార్ ఖారాను ఛైర్మన్‌గాను, సుబ్రమ్మాణియన్ జంబునాథన్‌ను ఎండిసిఇఒగాను నియమించుకుంది.

# ఆటోమొబైల్ సేల్స్‌లో మారుతి టాప్‌గేర్

**న్యూఢిల్లీ,జూన్ 6:** భారత ప్యాసింజర్ వాహనాల మార్కెట్ 2026 మే నెలలో అమ్మకాల పరంగా పటిష్టమైన వృద్ధి నమోదు చేసింది. గత సంవత్సరం మే నెలతో పోలిస్తే ఈసారి అమ్మకాలు 26.05 పెరిగి, మొత్తం 4,40,808 యూనిట్లుగా ఉన్నాయి. ఈసారి అమ్మకాల్లో దేశీయ ఆటో దిగ్గజం మహీంద్రాను వెనక్కి నెట్టి, టాటా మోటార్స్ రెండో స్థానాన్ని కైవసం చేసుకుంది.ఎప్పటిలాగే, మారుతీ సుజుకీ 1,90,337 యూనిట్ల అమ్మకాలతో అగ్రస్థానంలో తన ఆధిపత్యాన్ని నిలబెట్టుకుంది. గతేడాదితో పోలిస్తే కంపెనీ అమ్మకాల్లో ఏకంగా 39.99 వృద్ధి కనిపించింది. దీంతో మారుతీ మార్కెట్ వాటా 43.18 శాతానికి పెరిగింది. రెండో స్థానం కోసం జరిగిన తీవ్రమైన పోటీలో టాటా మోటార్స్ విజయం సాధించింది. టాటా 59,090 వాహనాలను విక్రయించగా, మూడో స్థానానికి పడిపోయిన మహీంద్రా 58,021 యూనిట్లను అమ్మింది. ఈ రెండు కంపెనీల మధ్య అమ్మకాల వ్యత్యాసం కేవలం 1,069 యూనిట్లు మాత్రమే. గతేడాది ఇదే సమయంతో పోల్చితే టాటా 42.19 వృద్ధి సాధించగా, మహీంద్రా వృద్ధి 10.66 వద్దే నిలిచింది. ఇక హ్యుందాయ్ 47,837 యూనిట్లతో నాలుగో స్థానంలో, టయోటా 30,574 యూనిట్లతో ఐదో స్థానంలో ఉన్నాయి. కియా 27,586 యూనిట్లతో ఆరో స్థానాన్ని దక్కించుకుంది. ఈ టాప్ 6 కంపెనీల వాటానే మొత్తం మార్కెట్లో దాదాపు 94 ఉండటం గమనార్హం. టాటా పంచ్, నెక్సాన్, మారుతీ బ్రెజా, మహీంద్రా స్కార్పియో వంటి ఎస్ యూవీ మోడళ్లు ఈ అమ్మకాల పెరుగుదలకు ప్రధాన కారణంగా నిలుస్తున్నాయి.



# నిర్దిష్టమైన ప్యాకేజి సైజుల్లోనే వంటనూనెల సరఫరా

**న్యూఢిల్లీ, జూన్ 6:** వంటనూనెలకు సంబంధించి నిర్దిష్టమైన ప్యాకేజి సైజులు ఉండాలని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల శాఖ సూచించింది. లీగల్‌మెట్రాలజీ పరిధిలో ఇకపై వంటనూనెల కంపెనీలన్నీ కూడా నిర్దిష్టమైన ప్యాకింగ్‌సైజుల్లోనే సరఫరాచేయాలని ఆదేశించింది. ప్రామాణిక నిర్వహణ విధానం ఎస్‌ఒపిని సవరించిన కేంద్రం తూనికలు కొలతల శాఖ సూచించిన విధానం అనుసరించాలనిసూచించింది. సైజులతోపాటు తమ నూనెల స్పష్టమైన వివరాలు ఇవ్వాలి. ఇందుకు మూడునెలల గడువు విధించింది. ఉత్పత్తిదారులు, ప్యాకర్లు, దిగుమతిదారులు ఈ గడువులోపు సూచించిన సైజుల్లో అమలుచేయాలని కోరింది. 200ఎంఎల్, 500 ఎంఎల్, లీటరు, 2 లీటర్లు, 3 లీటర్లు, నాలుగు, ఐదు 15 లీటర్లతోపాటు 20 లీటర్లు అత్యధిక సైజులో ఈ వంటనూనెలు ఉండాలి.

పామాయిల్, సోయాబీన్, పొద్దు తిరుగుడు, ఆముదం, వేరుసెనగ, నువ్వుల నూనె, రైస్‌బ్రాన్,పత్తిగింజలు, జొన్న గించలు వంటి వాటినుంచి తీసి బ్లెండింగ్‌చేసిన వంటనూనెలన్నింటికీ ఈ నిబంధనలు వర్తిస్తాయి. వంటనూనెల రంగానికి సంబంధించిన అందరు ప్రతినిధులతో విస్తృత స్థాయి



చర్చలుజరిపిన తర్వాత ఈ కొత్తనిబంధనలు అమలుచేస్తోంది. దేశీయంగా ఉత్పత్తిచేసే నూనెలు, దిగుమతి చేసుకుంటున్న వంటనూనెలకు కూడా ఈ ప్యాకింగ్ సైజులు వర్తిస్తాయి. 200ఎంఎల్, లేదా 200 గ్రాములకు లోబడిన వంటనూనెలను మాత్రం మినహాయించారు. భారత వంటనూనెల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు సుధాకర్‌దేశాయీ ఈ ప్రతిపాదనను స్వాగతించారు. అయితే ఇందుకు మూడు సంవత్సరాలు గడువు ఇస్తే వంటనూనెల రంగంలో ఉన్న అనుబంధరంగాలకు పూర్తి అవగాహన కలుగుతుందన్నారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.